
తెలుగు దినపత్రిక
ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం ప్రజల కోసం
స్టేట్ రౌండప్
STATE ROUNDUP
ప్రజాజ్యోతి తెలంగాణ | మంగళవారం 08 ఏప్రిల్ 2025 | పేజీలు-18

## ప్రజల సమస్యలను వెంటనే పరిష్కరించాలి





### నియోజకవర్గంలో పెండింగ్ అభివృద్ధి పనులు

# పూర్తి చేయాలి

180 కోట్లు మంజూరు చేయాలి.. ఎఫ్ డీసీ మాజీ చైర్మన్ ప్రతాప్ రెడ్డి

సీఎం రేవంత్ రెడ్డి గజ్వేల్ పై వివక్ష చూపుతుండు

నిధులన్ని కోడంగల్ కు తీసుకపోతుండు.. పథకాలు అమలు చేయడంలో ప్రభుత్వం విఫలం

దౌలాపూర్ లో అసంపూర్తి పనుల పరిశీలన



## సన్న బియ్యం పథకం నిరుపేద కుటుంబాలకు ఎంతో మేలు



## పిర్యాదులను పెండింగ్‌లో ఉంచకుండా పరిష్కరించాలి

ప్రజా ఫిర్యాదులను పెండింగ్ ఉంచకుండా త్వరితగతిన పరిష్కరించే విధంగా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ అధికారులకు ఆదేశించారు. సోమవారం కల్లెక్టరేట్ సమావేశము హాలు నందు ఏర్పాటు చేసిన ప్రజావాణి సందర్భంగా జిల్లాలో వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ప్రజలు 120 పిర్యాదులు సమర్పించారని, వాటిలో ధరణి కి సంబంధిం చిన భూ సమస్యలు, ఆసరా పెన్షన్లు



# నియోజకవర్గంలో పెండింగ్ అభివృద్ధి పనులు పూర్తి చేయాలి

**జగదేవపూర్:ఏప్రిల్ 07(ప్రజాజ్యోతి)**

జగదేపూర్ మండలంలోని దౌలాపూర్ గ్రామంలో గతంలోని కేసిఆర్ ప్రభుత్వం అభివృద్ధి పనుల కోసం దౌలాపూర్ గ్రామంలో 70 లక్షల రూపాయలను మంజూరు చేయడం జరిగింది. 15 లక్షలు ముదిరాజ్ సంఘం భవన నిర్మాణం కోసం, 40 లక్షలు పాఠశాల భవనం నిర్మాణం కోసం, 10 లక్షలు కుమ్మరి సంఘం భవన నిర్మాణం కోసం గతంలోని కేసీఆర్ ప్రభుత్వం నిధులు మంజూరు చేసింది. సోమవారం దౌలాపూర్ నాయకులతో కలిసి పనులను గజ్వేల్ నియోజకవర్గం బిఆర్ఎస్ పార్టీ ఇంచార్జ్ వంటేరు ప్రతాప్ రెడ్డి పరిశీలించారు. ఈ సందర్భంగా వంటేరు ప్రతాప్ రెడ్డి అభివృద్ధి పనులు గతం కేసీఆర్ ప్రభుత్వం లో జరిగాయని అన్నారు. కానీ ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం అధికారం చేపట్టినకా గతంలో కేసీఆర్ ప్రభుత్వం మంజూరు చేసిన నిధులను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కొడంగల్ నియోజకవర్గ తరలించడంతో పనులు అసంపూర్తిగా నిలిచిపోవడం వలన ప్రజలు విద్యార్థులు కుల సంఘాలు నాయకులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారని వంటేరు ప్రతాపరెడ్డి తెలిపారు. గజ్వేల్ నియోజకవర్గం లో దాదాపు పెండింగ్ పనుల కోసం గతంలోని కేసీఆర్ ప్రభుత్వం 180 కోట్ల రూపాయలను మంజూరు చేసిందన్నారు. అబద్ధపు హామీలు అసత్యపు మాటలతో గద్దెనెక్కిన రేవంత్ రెడ్డి సర్కార్ గజ్వేల్ నియోజకవర్గం లోని 180 కోట్ల నిధులను కొడంగల్ నియోజకవర్గానికి తరలించకపోవడం చాలా దారుణమని తెలిపారు. అంతేకాకుండా గజ్వేల్ నియోజకవర్గంలో కొండపోచమ్మ సాగర్ మల్లన్న సాగర్ లాంటి ప్రాజెక్టుల నిర్మాణం చేసి మండుటెండల్లో సైతం రైతులకు సాగునీరు అందించిన గత కేసిఆర్ ప్రభుత్వానిది అన్నారు. దానికోసం గజ్వేల్ లో ఇరిగేషన్ ఆఫీసులను ప్రారంభించారు. మరియు ఆర్ అండ్ బి ఈ ఆఫీసులను గజ్వేల్ లో ప్రారంభించడం జరిగిందన్నారు. కానీ నేడు కాంగ్రెస్ ప్రభుత్వం రావడంతో ఆఫీసులను కొడంగల్ నియోజకవర్గానికి తరలించకపోవడం చాలా దారుణం అన్నారు. దాదాపు గజ్వేల్ నియోజకవర్గం లో దాదాపు 80 ఫంక్షన్ హాల్ నిర్మాణం అసంపూర్తిగా మిగిలిపోయిందని అన్నారు. మనబడి మన కార్యక్రమంలో దాదాపు 15 పాఠశాలలో పనులు పెండింగ్‌లో ఉన్నాయన్నారు. గజ్వేల్ నియోజకవర్గంలో కుల సంఘాల భవనాల పనులు పెండింగ్‌లో ఉండడం జరిగినాయని అన్నారు. వెంటనే పెండింగ్ పనుల కోసం గతంలోని కేసీఆర్ ప్రభుత్వం మంజూరు చేసిన 180 కోట్ల రూపాయలను వెంటనే విడుదల చేయాలని వంటేరు ప్రతాప్ రెడ్డి కాంగ్రెస్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. వెంటనే కాంగ్రెస్ కాంగ్రెస్ ప్రభుత్వం అధికారుల ద్వారా గజ్వేల్ నియోజకవర్గంలో ఎక్కడెక్కడ పెండింగ్ పనులు ఉన్నాయో నివేదికలు తెప్పించుకొని వెంటనే పనులు పూర్తి చేయాలని డిమాండ్ చేశారు. గజ్వేల్ నియోజకవర్గంలో గత కేసిఆర్ ప్రభుత్వం మంచినీటి సమస్య ఎక్కడ కూడా లేదన్నారు. ప్రతి ఇంటికి స్వచ్ఛమైన త్రాగునీరును కేసీఆర్ ప్రభుత్వం సరిపోయేలా అందించేవారున్నారు. కానీ నేడు కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చాక మంచినీటి కొరత ఏర్పడిందని బిందెలు మోయాల్సిన పరిస్థితి కాంగ్రెస్ ప్రభుత్వం రేవంత్ రెడ్డి తీసుకువచ్చారని మండిపడ్డారు. ఇక్కడే మల్లన్న సాగర్ కొండపోచమ్మ సాగర్ లో ఉన్న గజ్వేల్ నియోజకవర్గం ప్రజలకు ఎందుకు మంచినీటిని వదలడం లేదని ప్రశ్నించారు. గజ్వేల్ ప్రజల మీద ఎందుకు మీకు అంత కక్షా అని మండిపడ్డారు. స్థానిక నాయకులు రేవంత్ రెడ్డికి కొమ్ముకాస్తున్నారని అవినీతి అక్రమాలకు పాల్పడుతున్నారని తెలిపారు. ఇప్పటికైనా ప్రభుత్వాలు ప్రజల పక్షాన అభివృద్ధి సంక్షేమాలు చేయాలి కానీ నాయకులపై కక్ష కట్టి అభివృద్ధి సంక్షేమ పనులను అడ్డుకోవడం నిధులు తరలించకపోవడం ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేయడమని మండిపడ్డారు. ఇప్పటికైనా కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన అమలు కానీ 420 హామీలను ఆరు గ్యారెంటీలను వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేశారు. రైతులకు పూర్తిస్థాయిలో రుణమాఫీ చేయాలని డిమాండ్ చేశారు. రైతులకు రైతు భరోసాను పూర్తిస్థాయిలో అమలు చేయాలని డిమాండ్ చేశారు. కౌలు రైతులకు 12,000 ఇవ్వాలని డిమాండ్ చేశారు, వృద్ధులకు, ఒంటరి మహిళలకు, చేనేత, గీత, బీడీ కార్మికులకు 4000 రూపాయలు పెన్షన్ ఇవ్వాలని డిమాండ్ చేశారు. వికలాంగులకు 6000 పెన్షన్ ఇవ్వాలని డిమాండ్ చేశారు, పెళ్లి చేసుకున్న ప్రతి ఆడబిడ్డకు లక్ష రూపాయలతో పాటు తులం బంగారం ఇవ్వాలని డిమాండ్ చేశారు. అంతేకాకుండా ప్రతి మహిళకు 2500 ఇవ్వాలని డిమాండ్ చేశారు చదువుకున్న ప్రతి విద్యార్థినికి స్కూటీ ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఇలా చెప్పుకుంటూ పోతే కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలకు చాలా హామీలు ఇచ్చిందని ఇప్పుడు కాంగ్రెస్ ప్రభుత్వం అధికారం చేపట్టాక ప్రజలను మోసం చేస్తుందని మండిపడ్డారు. కానీ ప్రజలు చాలా చైతన్యవంతులని కాంగ్రెస్ ప్రభుత్వానికి రేవంత్ రెడ్డికి తగిన సమయంలో తగిన గుణపాఠం చెప్తారని తెలిపారు. కార్యక్రమంలో బిఆర్ఎస్ మండల అధ్యక్షుడు శ్రీనివాస్ గౌడ్, ఏఎంసి మాజీ వైస్ చైర్మన్ ఉపేందర్ రెడ్డి, జగదేవపూర్ పట్టణ అధ్యక్షుడు బుద్ద నాగరాజు, యాదవరెడ్డి, నాయకులు కనకయ్య, శ్రీనివాస్ రెడ్డి, మహేష్, జయమ్మ, మధు, భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

## అదిలాబాద్ ఎయిర్ పోర్టు అడుగులు

**అదిలాబాద్ :** విమానాశ్రయం ఏర్పాటు కోసం దశాబ్దాలుగా ఎదురుచూస్తున్న ఆదిలాబాద్ వాసుల కలలు త్వరలోనే ఫలించబోతున్నాయి. ఆదిలాబాద్‌లోని రక్షణశాఖకు సంబంధించిన వైమానిక విమానాశ్రయంలో.. పౌరవిమానయాన సేవలు ప్రారంభించేందుకు సిద్ధంగా ఉన్నట్లు రక్షణ శాఖ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ తెలిపారు. ఆదిలాబాద్ విమానాశ్రయంలో వాయుసేన శిక్షణ సంస్థను ఏర్పాటు చేయబోతున్నామని, దీంతో పాటు.. పౌర విమాన సేవల కోసం ఉమ్మడి కార్యాచరణ చేపట్టేందుకు సానుకూలంగా ఉన్నట్లు ఆయన క్లారిటీ ఇచ్చారు. స్థానిక ప్రజలు, పలు పార్టీల నాయకుల నుంచి కొంతకాలంగా వస్తున్న విజ్ఞప్తుల నేపథ్యంలో కేంద్ర మంత్రి రాజ్‌నాథ్ సింగ్ 29 జనవరి, 2025 నాడు లేఖ రాశామని కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి చెప్పారు. వ్యక్తిగతంగా కలిసి ఆదిలాబాద్ విమానాశ్రయానికి సంబంధించిన భూములను ప్రజావసరాలకు సద్వినియోగం చేసేలా చొరవ తీసుకోవాలని కోరామని అన్నారు. దీనిపై వారు రక్షణ శాఖ అధికారులతో చర్చించిన తర్వాత సానుకూల నిర్ణయాన్ని తెలియజేస్తూ నిన్న లేఖ రాశారని చెప్పుకొచ్చారు. రాజ్‌నాథ్ సింగ్ సానుకూల స్పందనను హృదయపూర్వకంగా స్వాగతిస్తున్నామని ఆయన తెలిపారు. ఇందుకుగానూ ప్రధాని నరేంద్రమోదీ, రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్, పౌర విమానయాన శాఖ మంత్రి రామ్మోహన్ నాయుడుకి హృదయపూర్వక ధన్యవాదములు తెలియజేస్తున్నామని చెప్పారు. 'పత్తి వ్యాపారానికి, ఇతర వ్యవసాయ ఉత్పత్తులకు ఆదిలాబాద్ ప్రధానమైన కేంద్రంగా ఉంది. దీంతో ఆదిలాబాద్ తో పాటుగా చుట్టు పక్కల ప్రాంతాల ప్రజల నుంచి.. విమానాశ్రయాన్ని ఏర్పాటు చేసే విషయంలో చొరవ తీసుకోవాలని దశాబ్దాలుగా డిమాండ్ వినిపిస్తోంది. దీనిపై నేను 7 జూలై 2022, 15 ఫిబ్రవరి 2023నాడు నాటి ముఖ్యమంత్రికి లేఖలు రాశాం. ఐదేళ్లుగా ఈ విషయంపై పదే పదే నేను ప్రస్తావించాను. అయినా రాష్ట్ర ప్రభుత్వం సహకరించలేదు' అని కిషన్ రెడ్డి వ్యాఖ్యానించారు. 'అటు, ప్రజల డిమాండ్‌కు అనుగుణంగా రాష్ట్ర ప్రభుత్వం సహకరిస్తే విమానయాన సేవలను ప్రారంభించేందుకు అవసరమైన ప్రక్రియను ప్రారంభిస్తామని 2021 అక్టోబర్ లో నాటి పౌరవిమానయాన శాఖ మంత్రి జ్యోతిరాదిత్య సింధియా కూడా నాటి సీఎంకి లేఖ రాశారు. కానీ దీనికి రాష్ట్ర ప్రభుత్వం నుంచి స్పందన రాలేదు. కానీ ప్రజల డిమాండ్‌ను దృష్టిలో ఉంచుకుని.. వారి నుంచి వస్తున్న విజ్ఞప్తులను దృష్టిలో ఉంచుకుని.. నేను రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ తో, పౌర విమానయాన శాఖ మంత్రి శ్రీ రామ్మోహన్ నాయుడుకి లేఖలు రాయడంతో పాటుగా వ్యక్తిగతంగా కలిసి విజ్ఞప్తి చేశాను' అని చెప్పారు.

వరంగల్ విమానాశ్రయానికి అనుమతులు లభించడంతో.. విమానాశ్రయం ఏర్పాటుకు అవసరమైన భూసేకరణను రాష్ట్ర ప్రభుత్వం త్వరగా పూర్తి చేసి ఇస్తే.. ఇతర మౌలిక సదుపాయాల నిర్మాణ పనులు కూడా వేగవంతం చేసేందుకు వీలవుతుంది. తద్వారా వీలైనంత త్వరగానే.. వరంగల్ ప్రజల స్వప్నం సాకారం కానుంది. గత నెలలో.. వరంగల్ విమానాశ్రయం ఏర్పాటు, ఇందుకు సంబంధించిన పురోగతి తదితర విషయాలను నేను, రామ్మోహన్ నాయుడు సంయుక్త మీడియా సమావేశంలో వెల్లడించాం' అని కిషన్ రెడ్డి చెప్పుకొచ్చారు. రీజనల్ కనెక్టివిటీ స్కీమ్ ? ఉడే దేశ్ కా ఆమ్ నాగరిక్ పథకంలో భాగంగా.. దాదాపు 620 రూట్లలో ఇప్పటికే హైదరాబాద్‌కు 60 రూట్స్ (10%) ఆపరేషన్‌లో ఉన్నాయి. వరంగల్, ఆదిలాబాద్‌లో కూడా విమానాశ్రయాల సేవలు ప్రారంభిస్తే తెలంగాణకు ఉడాన్ కింద మరికొన్ని రూట్స్ అందుబాటులోకి రానున్నాయి. ఇది ప్రజల ప్రయాణంతో పాటుగా.. ఈ ప్రాంతంలో వాణిజ్యాభివృద్ధికి కూడా తోడ్పడనుంది' అని కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి తెలిపారు. ఆదిలాబాద్‌లో గతంలోనే విమానాశ్రయం ఉండేది. దీన్ని సైనిక అవసరాల కోసం మాత్రమే వినియోగించేవారు. కాలక్రమేణా.. వివిధ కారణాలతో రక్షణ శాఖ కార్యకలాపాలు కూడా ఆగిపోయాయి. ఇప్పుడు ఈ విమానాశ్రయాన్ని తిరిగి యాక్టివేట్ చేయడం రక్షణశాఖకు, పౌర సేవలకు ఎంతో ఉపయోగపడనుంది. తెలంగాణలో విమానాశ్రయాల అభివృద్ధి పట్ల నరేంద్రమోదీ ప్రభుత్వానికి ఉన్న నిబద్ధతకు ఇది నిదర్శనం. విమానాశ్రయాల ఏర్పాటు వల్ల మన వ్యవసాయ ఉత్పత్తులు.. దేశీయ, అంతర్జాతీయ మార్కెట్లను చేరుకునేందుకు మార్గం సుగమం కానుంది. రాష్ట్ర ప్రభుత్వం త్వరితగతిన ఆయా విమానాశ్రయాల ఏర్పాటుకు అవసరమైన భూమిని సేకరించడంతో పాటుగా సంపూర్ణ సహకారం అందిస్తే.. వరంగల్, ఆదిలాబాద్ విమానాశ్రయాలు వీలైనంత త్వరగా ప్రజలకు సేవలందిస్తాయి' అని కిషన్ రెడ్డి వ్యాఖ్యానించారు.

## హైదరాబాద్‌లో బీజేపీ వెర్సస్ ఎంఐఎం..

### కాంగ్రెస్, బీఆర్ఎస్ మద్దతు ఎవరికి..?

**హైదరాబాద్ :** హైదరాబాద్‌లో లోకల్‌బాడీ ఎమ్మెల్సీ ఎన్నికల వేడి రాజుకుంది. పువ్వు పార్టీ–పతంగి పార్టీ సై అంటే సై అంటున్నాయి. చివరి నిమిషంలో హైదరాబాద్ స్థానిక సంస్థల ఎమ్మెల్సీ ఎన్నికల్లో బరిలోకి దిగింది బీజేపీ.. గెలిచేందుకు తగినంత బలం లేకపోయినా ఈ ఎన్నికల్లో పోటీ చేస్తామని కొద్దిరోజుల క్రితమే ప్రకటించిన బీజేపీ నేతలు.. నామినేషన్ల చివరి రోజు అభ్యర్థిని ప్రకటించింది. పార్టీ నేత గౌతమ్‌రావును ఎమ్మెల్సీ అభ్యర్థిగా బరిలోకి దింపింది. పార్టీ కార్యకర్తగా ఉన్న తనకు ఎమ్మెల్సీగా పోటీ చేసే అవకాశం దక్కిందని.. ఈ ఎన్నికల్లో తాము ఎలా గెలుస్తామో ముందు ముందు తెలుస్తుందని గౌతమ్ రావు అన్నారు. పార్టీ నేతలతో కలిసి నామినేషన్ దాఖలు చేశారుమరోవైపు గౌతమ్‌రావు ఎంపికపై బీజేపీ ఎమ్మెల్యే రాజాసింగ్ అసంతృప్తి వ్యక్తం చేశారు. హైదరాబాద్ పార్లమెంట్ పరిధిలో అభ్యర్థులే లేరా అని ప్రశ్నించారు. అధిష్ఠానానికి సీనియర్లు, కార్యకర్తలు కనబడలేదా ? అని కామెంట్ చేశారు. అయితే గౌతమ్‌రావు అభ్యర్థిత్వంపై అభ్యంతరం వ్యక్తం చేసిన రాజాసింగ్‌తో మాట్లాడతామని ఆ పార్టీ నేతలు పేర్కొంటున్నారుమరోవైపు ఈ ఎమ్మెల్సీ ఎన్నికతో కాంగ్రెస్, బీఆర్ఎస్ ఫెవికాల్ బంధం బట్టబయలైందని ఆరోపించారు కేంద్రమంత్రి బండి సంజయ్. మొన్న డీలిమిటేషన్‌తో ఏకమైన ఈ రెండు పార్టీలు.. పార్లమెంట్‌లో వక్ఫ్ బోర్డు బిల్లుకు వ్యతిరేకంగా ఓటేశాయన్నారు. లేటెస్ట్‌గా మజ్లిస్‌ను గెలిపించేందుకు ఈ రెండు పార్టీలు ఎన్నికలకు దూరంగా ఉన్నాయని విమర్శించారు. కాంగ్రెస్, బీఆర్ఎస్ కుమ్మక్కు రాజకీయాలకు ఇదే నిదర్శనమన్నారు.

ఎంఐఎం అభ్యర్థిగా మిర్జా రియాజ్ ఉల్ హసన్

ఎంఐఎం తరపున ఎమ్మెల్సీ అభ్యర్థిగా మిర్జా రియాజ్ ఉల్ హసన్ నామినేషన్ దాఖలు చేశారు. గతంలో ఎమ్మెల్సీ, కార్పొరేటర్‌గా పనిచేసిన మిర్జా.. మరోసారి ఎమ్మెల్సీ అభ్యర్థిగా బరిలోకి దిగారు. ఇక ఈ ఎన్నికల్లో తమ గెలుపు లాంఛనమే అని ఎంఐఎం ధీమా వ్యక్తం చేసింది.

మొత్తం 112 మందికి ఓటు హక్కు

ఈ ఎమ్మెల్సీ ఎన్నికల బరి నుంచి కాంగ్రెస్, బీఆర్ఎస్ తప్పుకోవడంతో పోటీ ఎంఐఎం, బీజేపీ మధ్యే ఉండబోతోంది. ఈ ఎన్నికల్లో మొత్తం 112 మంది నేతలకు ఓటు హక్కు ఉంది. ఇందులో 81 మంది కార్పొరేటర్లు, 15 మంది ఎమ్మెల్యేలు, 9 మంది ఎంపీలు, ఏడుగురు ఎమ్మెల్సీలు ఉన్నారు. ఇక పార్టీలవారీగా బలాబలాలు చూస్తే కాంగ్రెస్‌కు 14, ఎంఐఎంకు 49, బీఆర్ఎస్‌కు 24, బీజేపీకి 25 సభ్యుల బలం ఉంది. ఈ ఎన్నికకు సంబంధించిన పోలింగ్ ఏప్రిల్ 23న జరగనుంది.

# పిర్యాదులను పెండింగ్‌లో ఉంచకుండా పరిష్కరించాలి

**– జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్**

వికారాబాద్ ప్రతినిధి,ఏప్రిల్ 07(ప్రజా జ్యోతి):

ప్రజా ఫిర్యాదులను పెండింగ్ ఉంచకుండా త్వరితగతిన పరిష్కరించే విధంగా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ అధికారులకు ఆదేశించారు. సోమవారం కల్లెక్టరేట్ సమావేశము హాలు నందు ఏర్పాటు చేసిన ప్రజావాణి సందర్భంగా జిల్లాలో వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ప్రజలు 120 పిర్యాదులు సమర్పించారని, వాటిలో ధరణి కి సంబంధించిన భూ సమస్యలు, ఆసరా పెన్షన్లు , ఇరిగేషన్, భూ సర్వే , గ్రామ పంచాయతీ, ఇతర శాఖలకు సంబంధించిన సమస్యల పై దరఖాస్తులు సమర్పించారని తెలిపారు. మండలాలకు సంబంధించిన పలు గ్రామాల ప్రజలు ఇచ్చిన భూ సమస్యల పై పిర్యాదులను పరిశీలించారు. ఆన్లైన్ రికార్డు చెక్ చేసి, ఫీల్డ్ వెరిఫికేషన్ పూర్తి చేసి రిపోర్ట్ పంపించాలని అధికారులను ఆదేశించారు. ప్రజావాణి ద్వారా వచ్చిన పిర్యాదులను పెండింగ్ ఉంచకుండా ఎప్పటికప్పుడు పూర్తి చేయాలనీ అధికారులకు



ఆదేశించారు. భూ సమస్యలకు సంబంధించిన పిర్యాదులను సంబంధిత అధికారులకు పంపి పరిష్కరించేలా చర్యలు తీసుకుంటామని పిర్యాదు దారులకు హామీ ఇచ్చారు. ఈ సమావేశంలో జిల్లా అదనపు కలెక్టర్లు లింగ్యా నాయక్, సుదీర్, జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ నాయకుల నిరసన

నర్సాపూర్ (ప్రజాజ్యోతి)

పార్లమెంట్ సాక్షిగా కేంద్ర హోం శాఖ మంత్రి అమిత్ షా అంబేద్కర్ ను అవమానపరిచే విధంగా చేసిన వ్యాఖ్యలకు నిరసనగా సోమవారం మండల పరిధిలోని సుజాత్పూర్, తిరుమలాపూర్ గ్రామాలలో కాంగ్రెస్ నాయకులు నిరసన చేపట్టారు. జిల్లా అధ్యక్షులు ఆంజనేయులు గౌడ్, నియోజక వర్గ ఇన్చార్జ్ రాజిరెడ్డి, గ్రంథాలయ సంస్థ చైర్మన్ సుహాసిని రెడ్డి ఆధ్వర్యంలో జై బాపు, జై భీమ్, జై సంవిధాన్ కార్యక్రమాన్ని నిర్వహించారు. గాంధీ, అంబేద్కర్ చిత్రపటాలను పట్టుకుని పాదయాత్ర చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ భారత రాజ్యాంగం ప్రపంచం లోనే ఆదర్శంగా నిలిచిందని, రాజ్యాంగాన్ని పరిరక్షించాల్సిన బాధ్యత ప్రతి పౌరుడుపై ఉందన్నారు. అధికారంలోకి వచ్చిన నాటి నుండి చేపడుతున్న అభివృద్ధి, సంక్షేమ పథకాలను ప్రజలకు తెలియజే యాలన్నారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో విజయాన్ని సాధించేందుకు రాజ్యాంగ పరిరక్షణ కార్యక్రమాన్ని సమర్థవంతంగా ఉపయోగించు కోవాలని గుర్తు చేశారు. కార్యక్రమంలో మాజీ జడ్పీటీసీ శ్రీనివాస్ గుప్త, నర్సాపూర్ మాజీ ఎంపీపీ లలిత నర్సింగ్, నర్సాపూర్ బ్లాక్ అధ్యక్షులు



రిజ్వాన్, నర్సాపూర్ మండల అధ్యక్షులు మల్లేష్, మాజీ ఎంపీటీసీ మేఘమాల, చైర్మెన్ రాజు యాదవ్, తుజల్ పూర్ గ్రామ అధ్యక్షులు కలాలి అనిల్ గౌడ్, లక్ష్మీనారాయణ, నర్సాపూర్ మండల ఓబీసీ సెల్ అధ్యక్షులు అశోక్ గౌడ్, నర్సాపూర్ మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు విజయ్ కుమార్,మోహన్ దాస్ గౌడ్, ఆంజనేయులు, సుధీర్ కుమార్ గౌడ్, ఆకుల నర్సింలు, క్రిష్ణ గౌడ్,సంజీవ, నగేష్, నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు..

# సన్న బియ్యం పథకం నిరుపేద కుటుంబాలకు ఎంతో మేలు

**– జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్**

కొల్చారం (ప్రజాజ్యోతి) 07 ఏప్రిల్

రాష్ట్ర ప్రభుత్వం రేషన్ కార్డు కలిగిన లబ్ధిదారులకు సన్న బియ్యం పంపిణీ పథకం ప్రవేశ పెట్టడం శుభపరిణామం జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ అన్నారు. కొల్చారం మండలం రాంపూర్‌లో సన్నబియ్యం లబ్ధిదారు దుర్గ రాజు గృహంలో కుటుంబం సభ్యులతో కలిసి భోజనం చేసిన జిల్లా కలెక్టర్ సోమవారం జిల్లా కలెక్టర్ సన్న బియ్యం ద్వారా లబ్ధి పొందిన కుటుంబాలకు ఈ పథకం ప్రయోజనాలు తెలుసుకోవడానికి క్షేత్రస్థాయి సందర్శనలో భాగంగా కొల్చారం మండలం రాంపూర్‌లో విస్తృతంగా పర్యటించి సన్న బియ్యం పథకం లబ్ధిదారులతో స్వయంగా కలెక్టర్ అడిగి తెలుసు కున్నారు. అనంతరం సన్నబియ్యం లబ్ధిదారు దుర్గ రాజు గృహంలో కుటుంబ సభ్యులతో కలిసి కలెక్టర్ భోజనం చేశారు. భోజన సమయంలో కుటుంబంతో ఆత్మీయంగా మమేకమై వారి కుటుంబ పరిస్థితులు, జీవన విధానాన్ని కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు.ఈ సందర్భంగా దుర్గరాజు కుటుంబ సభ్యులు సన్న బియ్యం పథకం మా కుటుంబానికి ఎంతో.మేలు చేస్తుందని తెలిపారు. సన్న బియ్యం అన్నంతో కడుపునిండా అన్నం తింటున్నామని, ఎంతో మంది నిరుపేదల కు ఈ పథకం ఉపయోగ పడుతుందని తెలిపారు. మానవతా దృక్పథం తో నడిపిస్తున్న గొప్ప పథకం" అని రాష్ట్ర ప్రభుత్వానికి వారు హృదయ పూర్వకంగా ధన్యవాదాలు తెలిపారు. జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ మాట్లాడుతూ మెదక్ జిల్లాలో 520 రేషన్ షాపులకు గాను 07 లక్షల మంది లబ్ధిదారులకు సన్న బియ్యం పంపిణీ జిల్లాలో సమర్థవంతంగా అమలవుతుందని తెలిపారు సన్న బియ్యం సరఫరా చేయడం వల్ల రుచికరమైన భోజనం చేస్తున్నామని రాష్ట్ర ప్రభుత్వం అందిస్తున్న నాణ్యత గల సన్న బియ్యం పంపిణీ పై ప్రజల నుండి విశేష స్పందన లభిస్తుందని కలెక్టర్ తెలిపారు.గతంలో దొడ్డు బియ్యం రేషన్



షాపుల ద్వారా తీసుకుని దొడ్డు బియ్యం క్వాలిటీ బాగోలేక రీసైకిలింగ్ చేయడం, వేరే వారికి అమ్మడం జరిగేదని తెలిపారు ఇప్పుడు ఆ పరిస్థితి లేదని రాష్ట్ర ప్రభుత్వం వీటన్నిటికీ చెక్ పెడుతూ సన్న బియ్యం కార్యక్రమాన్ని ముందుకు తీసుకువచ్చిందని తెలిపారు క్షేత్రస్థాయిలో సన్న బియ్యం పథకం ద్వారా లబ్ధిదారుల స్పందన తెలుసుకోవడానికి కుల్చారం మండలం రాంపూర్ గ్రామ సందర్శించడానికి రావడం జరిగిందని కలెక్టర్ వివరించారు. సన్న బియ్యం పథకం ద్వారా ప్రతి ఒక్కరూ రుచికరమైన భోజనం చేస్తున్నా మని అధిక డబ్బులు వెచ్చించి బియ్యాన్ని బయట కొనుగోలు చేయ కుండా ఆర్థిక వెసులుబాటు కలుగుతుందని లబ్ధిదారు స్వయంగా కలెక్టర్కు వివరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ సన్న బియ్యం పథకాన్ని సద్వినియోగం చేసుకొని లబ్ధి పొందాలని తెలిపారు.ఈ కార్య క్రమంలో జిల్లా పంచాయతీ అధికారి యాదయ్య, తహసీల్దార్ గఫార్ మియా, ఎంపీడీఓ రఫిక్ ఉన్నిసా, ఎంపీవో కృష్ణ వేణి,డీలర్ దిలీఫ్, నాయకులు నెల్లిరాజు సంబంధిత ఇతర శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రజావాణికి వచ్చిన ఫిర్యాదులను సత్వరమే పరిష్కరించాలి:జిల్లా కలెక్టర్ బి.ఎం.సంతోష్



గద్వాల ఏప్రిల్ 07 (ప్రజాజ్యోతి ప్రతినిధి):

ప్రజావాణి కార్యక్రమానికి ప్రాధాన్య తనిస్తూ వచ్చిన ఫిర్యాదులను సత్వరమే పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ బి.యం.సంతోష్ అధి కారులకు సూచించారు. కలెక్టర్ కార్యాలయంలోని సమావేశ మందిరంలో సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమానికి (37) ఫిర్యాదులు అందాయి. జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ఫిర్యాదుదారులు తమ సమస్యలను పరిష్కరించాలని విన్న విస్తూ అర్జీలను జిల్లా కలెక్టర్‌కు సమర్పించారు. వచ్చిన అర్జీలను పెండింగ్‌లో పెట్టకుండా ఎప్పటికప్పుడు పరిశీలన జరుపు తూ, సమస్యలను సత్వరమే పరిష్కరించాలని కలెక్టర్ అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్లు లక్ష్మీ నారాయణ, నర్సింగ రావు,వివిధ శాఖల అధికారులు,తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్సీకి శుభాకాంక్షలు తెలిపిన పిఆర్టియు మెదక్ జిల్లా శాఖ



మెదక్ (ప్రజాజ్యోతి)

ఉపాధ్యాయ ఎమ్మెల్సీగా ప్రమాణస్వీకారం చేసిన అనంతరం శాసన మండలి ఆవరణలో సోమవారంనాడు ఉపాధ్యాయ శాసన మండలి సభ్యులు పింగిలి శ్రీపాల్ రెడ్డి ని పి ఆర్ టి యు మెదక్ జిల్లా శాఖ అధ్యక్షులు సుంకరి కృష్ణ, ప్రధాన కార్యదర్శి సామ్య నాయక్, రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షులు యల్ .మల్లారెడ్డి , మాజీ అధ్యక్షులు సబ్బని శ్రీనివాస్ వివిధ మండలాల అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు షిరిగే చంద్రశేఖర్, ఇమ్మడి సంతోష్ కుమార్ ,నరేందర్ రెడ్డి,. జనార్దన్, శివ కుమార్, సత్యం, హరిబాబు ,తాళ్ల శ్రీనివాస్ బిమ్లా కలిసి శు భాకాంక్షలు తెలిపి అభినందనలు తెలియజేశారు.

## వెంకటేశ్వర స్వామి దేవాలయ ముఖద్వారం నిర్మాణానికి శంకుస్థాపన



నాగర్ కర్నూల్, ఏప్రిల్ 07 ప్రజా జ్యోతి

కీర్తిశేషులు నాగర్ కర్నూల్ మాజీ సర్పంచ్ వంగా శరత్ గౌడ్ (శరత్‌బాబు) జ్ఞాపకార్థం నాగర్ కర్నూల్ పట్టణంలోని హౌసింగ్ బోర్డ్‌లో గల శ్రీ వెంకటేశ్వర స్వామి దేవాలయం ముఖద్వారాన్ని వంగ శరత్ బాబు జ్ఞాపకార్థం నిర్మించేందుకు ఆయన సతీమణి వంగా రామలత, కుమార్తె సాహితి సోమవారం ఆలయ కమిటీ సభ్యులతో కలిసి శంకుస్థాపన చేసారు.

## ఇద్దరిని టెక్నికల్ అసిస్టెంట్లను సరెండర్

మల్దకల్/గద్వాల ఏప్రిల్ 07(ప్రజా జ్యోతి ప్రతినిధి):

జోగులాంబ గద్వాల జిల్లా మల్దకల్ మండలం జాతీయ గ్రామీణ ఉపాధి హామీ కార్యాలయంలో పనిచేస్తున్న టెక్నికల్ అసిస్టెంట్లు అనూష ఇబ్రహీంలను జిల్లా డిఆర్డిఓ ఆఫీస్‌కి సరెండర్ చేసినట్లు ఎంపీడీవో ఆంజనేయ రెడ్డి తెలిపారు. వీరు విధుల పట్ల నిర్లక్ష్యం, కూలీలకు పని కల్పించకపోవడం, ఫీల్డ్‌కు వెళ్లకపోవడం, సమావేశాలకు గైర్హాజరు కావడం పట్ల వారిని సరెండర్ చేసినట్లు ఆయన తెలిపారు.అదే విధంగా కేటిదొడ్డి మండలంలో పలువురు టెక్నికల్ ఆఫీసర్ లకు షోకాజ్ నోటీసులు అందినట్లు సమాచారం.

## క్రిస్టియన్ యువతకు వివిధ కోర్సులలో శిక్షణ ఇచ్చుటకు గుర్తింపు పొందిన శిక్షణ భాగస్వామ్య సంస్థల నుండి దరఖాస్తుల ఆహ్వానం

గద్వాల ఏప్రిల్ 07(ప్రజా జ్యోతి ప్రతినిధి):

గద్వాల జిల్లా నిరుద్యోగ క్రిస్టియన్ యువతకు వివిధ కోర్సులలో శిక్షణ ఇచ్చుటకు గుర్తింపు పొందిన శిక్షణ భాగస్వామ్య సంస్థల నుండి దరఖాస్తుల స్వీకరణ తేదీని ఈనెల 12వ తేదీ వరకు పొడిగించినట్లు జిల్లా మైనారిటీల సంక్షేమ శాఖ అధికారి యం.పి.రమేష్ బాబు ప్రకటనలో తెలిపారు. ట్రైనింగ్ ఎంప్లాయిమెట్ మరియు ప్లేస్మెంట్ ప్రోగ్రాం పథకంలో భాగంగా 10వ తరగతి మరియు ఆపై తరగతులు చదివిన క్రిస్టియన్ నిరుద్యోగ యువతకు శిక్షణ ఇచ్చుట కొరకు ఎన్ ఎస్ డి సి,టి ఏ ఎస్ కె,ఈ జి ఎం ఎం,ఎం ఈ పి ఎం ఏ,ఎన్ ఐ-ఎం ఎస్ ఎం ఈ ద్వారా గుర్తింపు పొందిన శిక్షణ భాగస్వామ్య సంస్థల నుండి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు తెలిపారు.దరఖాస్తులను మేనేజింగ్ డైరెక్టర్, తెలంగాణ క్రిస్టియన్ మైనారిటీస్ ఫైనాన్స్ కార్పొరేషన్, హైదరాబాద్ గారి కార్యాలయంలో సమర్పించాల్సిందిగా కోరారు. ఇతర వివరాలకు 7013032567 ను సంప్రదించాల్సిందిగా తెలిపారు.

## ప్రజావాణికి 25 ఫిర్యాదులు





నారాయణపేట జిల్లా ప్రతినిధి ప్రజాజ్యోతి ఏప్రిల్07:

నారాయణపేట జిల్లా ప్రజావాణి కార్యక్రమానికి ప్రాధాన్యతనిస్తూ ఫిర్యాదులను సత్వరమే పరిష్కరించాలని కలెక్టర్ సిక్తా పట్నాయక్ అధికారులకు సూచించారు. ప్రజావాణి సమావేశ మందిరంలో సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమానికి 25 ఫిర్యాదులు అందాయి. జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ఫిర్యాదుదారులు తమ సమస్యలను కలెక్టర్‌తో పాటు అదనపు కలెక్టర్కు విన్నవిస్తూ అర్జీలు సమర్పించారు. కాగా, అర్జీలను పెండింగ్ లో పెట్టకుండా ఎప్పటికప్పుడు పరిశీలన జరుపుతూ, సమస్యలను సత్వరమే పరిష్కరించాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ రెవిన్యూ బెంషాలం, ఆర్.డి.ఓ.రాంచందర్, వివిధ శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రజల సమస్యలను వెంటనే పరిష్కరించాలి అధికారులను ఆదేశించిన. జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్

- ప్రజావాణిలో 95 దరఖాస్తుల స్వీకరణ

మెదక్ (ప్రజాజ్యోతి )



సోమవారం గ్రీవెన్స్ డే సందర్భంగా కలెక్టర్ కార్యాలయంలో ప్రజావాణి కార్యక్రమం నిర్వహించి ప్రజల వద్ద పలు సమస్యల పై అందించిన దరఖాస్తులను కలెక్టర్ స్వీకరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రజల సంక్షేమమే ప్రభుత్వ ప్రాధాన్యత అనే దృష్టితో ప్రతీ దరఖాస్తుదారులకు న్యాయం చేయాలనే లక్ష్యంతో అధికారులు విధులు నిర్వహించాలని తెలిపారు.ప్రజావాణి కార్యక్రమంలో వచ్చిన దరఖాస్తులు పరిష్కారానికి సత్వర చర్యలు చేపట్టాలని ఆదేశించారు. ప్రజావాణి కార్యక్రమానికి జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ప్రజల నుండి సమస్యల దరఖాస్తులు స్వీకరించారు. ప్రజావాణి లో వచ్చిన ప్రతి ఒక్క దరఖాస్తును సమగ్రంగా పరిశీలించి, సంబంధిత శాఖల అధికారులు నిర్దిష్ట సమయంలో స్పందించాలని సూచించారు. ప్రజలు అధికారులను నేరుగా కలిసే వేదిక ప్రజావాణి అని పేర్కొంటూ, ప్రజా సమస్యలు తక్షణమే పరిష్కరించి ప్రజల మన్ననలు పొందాలని, అదే ప్రతి ఉద్యోగ జీవితానికి ఆశీర్వాదం అని కలెక్టర్ స్పష్టం చేశారు. ధరణి సమస్యలు - 09, భూ సమస్యలు-38, పింఛన్ కొరకు-05, ఇతర సమస్యలు- 43 మొత్తం-95 దరఖాస్తు స్వీకరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ నగేష్, జడ్పీ సీఈఓ ఎల్లయ్య, డిఆర్ఓ భుజంగరావు, ఏవో యూనస్ వివిధ శాఖల జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## చలో గిరిజన భవన్ ముట్టడికి పిలుపు, గిరిజన నాయకుల ముందస్తుగా అరెస్టులు

- గిరిజనులకు రాజ్యాంగ బద్ధంగా రావలసిన రెండు వందల పందొమ్మిది కోట్లు తక్షణమే విడుదల చెయ్యాలి
- పాత్లావత్ గట్యా నాయక్ బీఎంపీ పార్టీ జిల్లా అధ్యక్షులు ఎల్ హెచ్ పిఎస్ సలహాదారులు
- గోవింద్ నాయక్ ఎల్ హెచ్ పి ఎస్ రాష్ట్ర కార్యదర్శి భారత్ ముక్తి మోర్చా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తెలంగాణ

పరిగి, ఏప్రిల్ 07 (ప్రజా జ్యోతి)



రాష్ట్ర వ్యాప్తంగా గిరిజనులకు ట్రైకా రుణాలను వెంటన్నే ఇవ్వాలని పెండింగ్‌లో ఉన్న 2 వందల 19 కోట్ల రూపాయలు లబ్ధిదారులకు ఇవ్వాలని సోమవారం తెలంగాణ గిరిజన సంక్షేమ భవనం గిరిజన సంఘాల ఐక్యవేదిక లంబాడి హక్కుల పోరాట సమితి ఆధ్వర్యంలో ముట్టడి కార్యక్రమన్ని పిలుపునిచ్చారు. ఈ నేపథ్యంలో రాష్ట్రంలో ఎక్కడిక క్కడ గిరిజన నాయకులను రేవంత్ రెడ్డి కాంగ్రెస్ ప్రభుత్వం అక్రమ ముందస్తుగా అరెస్టులు చేయించిందని పాత్లావత్ గట్యా నాయక్ బీఎంపీ పార్టీ వికారాబాద్ జిల్లా అధ్యక్షులు ఎల్ హెచ్ పిఎస్ సలహాదారులు, గోవింద్ నాయక్ ఎల్ హెచ్ పి ఎస్ రాష్ట్ర కార్యదర్శి భారత్ ముక్తి మోర్చా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఒక సంయుక్త పత్రిక ప్రకటనలో పేర్కొన్నారు. తెలంగాణలో అరెస్టులతో గిరిజనుల ఉద్యమాని ఆపలేరని, గిరిజనులకు రాజ్యాంగ బద్ధంగా రావలసిన రెండు వందల పందొమ్మిది కోట్ల రూపాయలు తక్షణమే విడుదల చెయ్యాలని డిమాండ్ చేశారు. గిరిజన సంక్షేమ నిధులను రాజీవ్ యూవ వికాస్ వైపు మళ్లీస్తున్నదని ఆరోపించారు.ఈ ప్రభుత్వానికి వ్యతిరేకంగా రాష్ట్రం లోని అన్ని గిరిజన సంఘాలు కలిసి పోరాటానికి పిలుపునిస్తే అరెస్టులు చేసారని తెలిపారు.

## కాంగ్రెస్ నాయకుల ఫామ్ హౌస్ లకు ప్రజాధనంతో రోడ్లు

- గ్రామాల అభివృద్ధి కోసం నిధులు విడుదల
- సొంత లాభం కోసం 60 లక్షల నిధులు పక్క దారి
- సిపిఎం ప్రజాసంఘాల మండిపాటు

తాండూరు ఏప్రిల్ 7 ప్రజాజ్యోతి:-



సొంత లాభం కోసం ఫామ్ హౌస్ తోటలకు ప్రజాధనంతో రోడ్లు వేయడం ఏమిటని సిపిఎం, ప్రజా సంఘాల నాయకులు ప్రభుత్వాన్ని ప్రశ్నిస్తున్నారు. ఈ సందర్భంగా తాండూర్ పట్టణంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో సిపిఎం జిల్లా కార్యావర్గ సభ్యులు కే శ్రీనివాస్ మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజాపాలన, ఇందిరమ్మ రాజ్యం పేరుతోనే స్వేచ్ఛ ప్రజాస్వామ్యాన్ని కాపాడుతామని ఓవైపు ప్రకటనలు వేదికలపై హామీలు వినిపిస్తున్నారని చెప్పారు. ఇదిలా ఉంటే రూ 60 లక్షల రూపాయల ప్రజాధనంతో కాంగ్రెస్ నాయకుడి ఫామ్ హౌస్ కి రోడ్ వేయడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామని చెప్పారు. తాండూర్ నియోజక వర్గంలో ఇలాంటి అరాచకం కాంగ్రెస్ ప్రభుత్వం చోటామోటా నాయకుల మాయమాటలకుతలోగి గ్రామీణ ప్రాంతాల అభివృద్ధికి ఖర్చు చేయాల్సిన ప్రభుత్వ నిధులు పక్కదారి పట్టించడం ఏంటని ప్రశ్నించారు. ప్రజా పాలనలో ప్రజలకు ఉపయోగపడే రోడ్లు, డ్రైనేజీ, మంచినీటి సౌకర్యం, ఇందిరమ్మ ఇండ్ల కోసం దృష్టి సారించాలని సూచించారు. అంతే కాని నాయకుల మాటలు నమ్మి సొంత లాభల కోసం ఫామ్ హౌస్లకు రూ60 లక్షల రూపాయలతో సిసి రోడ్లు నిర్మించుకొని ప్రభుత్వ సొమ్మును దుర్వినియోగం చేస్తున్నారని విమర్శించారు. అధికార పార్టీ నాయకుల జేబులు నింపుకోవడానికి పనిచేస్తున్న అధికారుల పై చట్టరీత్య చర్యలు తీసు కోవాలని డిమాండ్ చేశారు. ప్రజా సమస్యల కోసం అవినీతి అక్రమాల పై ప్రశ్నించే నాయకుల మీద దౌర్జన్యం దాడులకు అధికారాన్ని అడ్డం పెట్టుకొని పాల్పడుతున్న ఇలాంటి అరాచకాలు చేసిన ఎన్నో ప్రభుత్వాలు ప్రజా వ్యతిరేక విధానాలకు పాల్పడితే అధికారం నుండి గద్దె దిగే పరిస్థితి వస్తుందని హెచ్చరించారు. ప్రజాధనం వృధా చేసి సొంత లాభం కోసం ఏ విధమైన అవినీతికి పాల్పడిన పెద్ద ఎత్తున ఆందోళన చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఎస్సీ, ఎస్టీ, బీసీ మైనార్టీ హక్కుల పోరాట సంఘం జిల్లా అధ్యక్షుడు కే చంద్రయ్య, కేవీపీఎస్ జిల్లా కార్యదర్శి జి రత్నం, మైనార్టీ హక్కుల పోరాట సంఘం నాయకుడు అబ్దుల్ వాహ్, సిపిఎం ప్రజాసంఘాల నాయకులు సతీష్, మల్లేష్, పరుశ రామ్ పాల్గొన్నారు

# ప్రజావాణి దరఖాస్తులను సత్వరమే పరిష్కరించాలి

**-జిల్లా కలెక్టర్ బాధవత్ సంతోష్**

నాగర్ కర్నూలు, ఏప్రిల్ 7 ప్రజా జ్యోతి

ప్రజావాణిలో ప్రజల నుండి వచ్చే ఫిర్యాదులను ఎట్టి పరిస్థితుల్లోనూ నిర్లక్ష్యం చేయకుండా, వాటిని ఎప్పటికప్పుడు పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్ అధికారులను ఆదేశించారు.సోమవారం కలెక్టరేట్‌లోని ప్రజావాణి సమావేశ భవనంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో అదనపు కలెక్టర్ (రెవెన్యూ) పి. అమరేందర్‌తో కలిసి జిల్లా కలెక్టర్ ప్రజల నుండి దరఖాస్తులను స్వీకరించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రజావాణిలో నమోదయ్యే ప్రజల ఫిర్యాదులను ఎప్పటికప్పుడు తక్షణమే పరిష్కరించాలని, ప్రజావాణి సమస్యల పై అధికారులు స్పందిస్తూ, ఫిర్యాదు దారులకు సరైన సమాచారం అందించాల్సిన బాధ్యత ఉందనిఅన్నారు.నేటి ప్రజావాణి కార్యక్రమంలో ప్రజలు తమ వివిధ సమస్యల పరిష్కారం కోరుతూ మొత్తం 46 దరఖాస్తులను సమర్పించారు. ఈ దరఖాస్తులను సంబంధిత శాఖల అధికారులు



పరిశీలించి, త్వరితగతిన పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ ఆదేశించారు. ఈ కార్యక్రమంలో కలెక్టరేట్ ఏవో చంద్రశేఖర్, వివిధ శాఖల సూపరింటెండెంట్లు మరియు వివిధ శాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు.

# వడదెబ్బ తగలకుండా చర్యలు తీసుకోవాలి

- చిన్నపిల్లలు,వృద్ధులు జాగ్రత్తలు పాటించాలి
- మధ్యాహ్నం 12 నుండి 3 గంటల వరకు బయట తిరగొద్దు
- వేడిని తట్టుకునేందుకు జాగ్రత్తలు తీసుకోవాలి
- జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్

నాగర్ కర్నూల్, ఏప్రిల్ 07 ప్రజా జ్యోతి

జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయం లోని సమావేశ భవనంలో వడదెబ్బకు గురి కాకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలపై జిల్లా ఆరోగ్య శాఖ వారు నిర్వహించిన సమావేశానికి జిల్లా అదనపు కలెక్టర్లు అమరేందర్,దేవసహాయంలతో కలిసి జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్, ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ వేసవికాలం ప్రారంభమై జిల్లాలో తీవ్ర ఉష్ణోగ్రతలు నమోదవుతున్న నేపథ్యంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని జిల్లా కలెక్టర్ సూచించారు. అధిక ఉష్ణోగ్రతల ప్రభావం నుంచి రక్షణ పొందేందుకు తగిన జాగ్రత్తలు తీసుకోవాలని, అవసరం ఉంటే తప్ప బయటకు వెళ్లకూడదని, వృద్ధులు, చిన్న పిల్లలు ఎండలోకి వెళ్లకుండా చూడాలని,తరచుగా నీరు,పండ్ల రసాలు ఎక్కువగా తీసుకోవాలని, వదులు మరియు కాటన్ దుస్తులు ధరించాలని సూచించారు. ఎండలో చెప్పులు వేసుకుని నడవాలని, తువాలు లేదా గొడుగులను ఉపయోగించాలన్నారు.మధ్యాహ్నం 12 గంటల నుండి 3 గంటల వరకు వేడి తీవ్రంగా ఎక్కువగా ఉంటుందని, ఆ సమయంలో ప్రయాణాలు నివారించాలన్నారు. ఆల్కహాల్, టీ, కాఫీ, శీతల పానీయాలను తక్కువగా తీసుకోవాలని, అధిక మాంసకృత్తులు కలిగిన ఆహార పదార్థాలను నివారించాలని,ఎండ కారణంగా అస్వస్థతకు



గురైనవారు వెంటనే సమీప ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి వెళ్లి వైద్య సహాయం పొందాలని సూచించారు.వడదెబ్బలకు తగిన ప్రథమ చికిత్స త్వరగా అందేలా చర్యలు తీసుకోవాలని,ప్రతి ఆరోగ్య కేంద్రంలో ప్రథమ చికిత్సా కిట్లు,ఓఆర్ఎస్ ప్యాకెట్లు,అవసరమైన మందులు అందుబాటులో ఉండేలా చూడాలని అధికారులను ఆదేశించారు. ఆరోగ్య కేంద్రాల్లో అంబులెన్సులు, వైద్య బృందాలు సిద్ధంగా ఉండేలా ఏర్పాట్లు చేయాలని, వడ-గాల్పుల నేపథ్యంలో ప్రజల్లో అవగాహన కల్పించే కార్యక్రమాలు నిర్వహించాలని వైద్యాధికారులను ఆదేశించారు.ప్రతి కార్యాలయంలో తప్పనిసరిగా తాగునీటి వసతి ఏర్పాటు చేయాలని,ఉపాధి హామీలో పని చేసే సిబ్బందికి, పనుల నిర్వహణ సమయంలో అవసరమైన నీరు, ఓఆర్ఎస్ ప్యాకెట్లు అందించాలని, రైతులు, వ్యవసాయ కూలీలు, ఇండ్ల నిర్మాణం చేసే చోట, పని చేసే ప్రదేశాలలో తప్పనిసరిగా నీడ వసతి ఏర్పాటు చేయాలన్నారు. ఈ సమావేశంలో జిల్లా వైద్యాధికారి స్వరాజ్యలక్ష్మి, కలెక్టరేట్ ఏవో చంద్రశేఖర్,జిల్లా అధికారులు పాల్గొన్నారు.

# సజావుగా టెన్త్ మూల్యాంకనం ప్రారంభం

**-తొలిరోజు 7018 జవాబు పత్రాల మూల్యాంకనం పూర్తి**
**డీఈఓ రమేష్ కుమార్**

నాగర్ కర్నూల్, ఏప్రిల్ 7 ప్రజా జ్యోతి

నాగర్ కర్నూల్ జిల్లా కేంద్రంలోని లిటిల్ ఫ్లవర్ ఉన్నత పాఠశాలలో పదో తరగతి పబ్లిక్ పరీక్షల పేపర్లు మూల్యాంకనం సోమవారం ప్రారంభమైందని నాగర్ కర్నూల్ జిల్లా విద్యాశాఖ అధికారి ఏ రమేష్ కుమార్ అన్నారు. లిటిల్ ఫ్లవర్ పాఠశాలలో ఉదయం 10 గంటల నుంచి ప్రారంభమైన జవాబు పత్రాల మూల్యాంకనమును 25 తరగతి గదుల్లో ఈ ప్రక్రియను సజావుగా నిర్వహిస్తున్నామని మొత్తం 384 మంది అసిస్టెంట్ ఎగ్జామినర్లు, 64 మంది చీఫ్ ఎగ్జామినర్లు,130 మంది, స్పెషల్ అసిటెంట్లు ,50 మందిని అదనంగా పరీక్ష పేపర్ల దిద్దుబాటు ప్రక్రియలో ఉన్నాయని నాగర్ కర్నూల్, వనపర్తి జిల్లాలు చెందిన సబ్జెక్టు ఉపాధ్యాయులను నియమించడం జరిగిందని వీరందరూ రాష్ట్రంలోని వివిధ జిల్లాల నుండి నాగర్ కర్నూల్ జిల్లాకు వచ్చిన సుమారు 1,3,4461 విద్యార్థుల పేపర్లు ఈనెల 15వ తేదీ నాటికి



దిద్దాల్సి వుంటుందన్నారు. స్పాట్ కేంద్రాన్ని పరిశీలించి మూల్యాంకనం జరుగుతున్న ప్రక్రియ ను పరిశీలించి అధికారులకు సూచనలు చేసారు. సోమవారం తొలిరోజు రెగ్యులర్ విద్యార్థులు పరీక్ష పేపర్లు తెలుగు 913, హిందీ 1044, ఇంగ్లీష్ 634, లెక్కలు 1043, ఫిజికల్ సైన్స్ 1464, బయోసైన్స్ 843, సోషల్ 1077 పేపర్లు మూల్యాంకనం చేసినట్లు డిఇఒ డిఇఓ రమేష్ కుమార్ తెలిపారు. ప్రతి ఉపాధ్యాయుడికి రోజుకు 40 పేపర్లను మాత్రమే దిద్దేందుకు వీలు ఉంటుందన అత్యంత పకడ్బందీగా మూల్యాంకన కార్యక్రమాన్ని జిల్లాలో సజావుగా పూర్తి చేయాల ని ఉపాధ్యాయులను డిఇఓ ఆదేశించారు.

## ఏఐతో విద్యాబోధన సులభం

**- మాస్టర్ మైండ్ పాఠశాల కరస్పాండెంట్ రఘువేందర్ రెడ్డి**



జగదేవపూర్: ఏప్రిల్ 07(ప్రజాజ్యోతి)

ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ (ఏఐ) తో విద్యార్థులకు బోధన చేయడం ద్వారా పాఠ్యాంశాలు సులభతరంగా అర్థమవుతాయని మాస్టర్ మైండ్ పాఠశాల కరస్పాండెంట్ పట్లోళ్ల రాఘవేందర్ రెడ్డి అన్నారు. సోమవారం మండల కేంద్రంలోని మాస్టర్ మైండ్ ప్రైవేట్ పాఠశాలలో ఎడోస్ సాఫ్ట్‌వేర్ నిపుణునితో విద్యార్థులకు, ఉపాధ్యాయులకు బోధన శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా రాఘవేందర్ రెడ్డి మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతంలోని పేద విద్యార్థులకు ఏఐ ద్వారా వచ్చే విద్యా సంవత్సరం నుంచి తరగతులను నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈ ప్రాంతంలో మొట్టమొదటగా ఐఐటి, నీట్, జేఈఈ తరగతులను ప్రారంభిస్తున్నట్లు చెప్పారు.ఏఐ ద్వారా తరగతి గదిలో వెనుకబడిన విద్యార్థులను గుర్తించడానికి వీలుంటుందని పేర్కొన్నారు. విద్యావ్యవస్థలో వస్తున్నటు వంటి మార్పులను గ్రామీణ ప్రాంత విద్యార్థులకు ఎప్పటికప్పుడు అందించి నాణ్యమైన విద్యాబోధనను అందించనున్నట్లు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ కవిత శ్రీనివాస్ రెడ్డి, మాజీ సర్పంచ్ యాదవ రెడ్డి, నాచారం దేవస్థానం మాజీ డైరెక్టర్ బుద్ధ నాగరాజు, పాఠశాల ప్రిన్సిపల్ ప్రవీణ్ తదితరులు ఉన్నారు.

## ఆలయ పునర్నిర్మాణానికి రూ.10వేల విరాళం అందజేత



జగదేవపూర్: ఏప్రిల్ 07 (ప్రజాజ్యోతి)

మండలంలోని మునిగడపలో దుర్గమ్మ ఆలయ పునర్నిర్మాణానికి సోమవారం బీఆర్ఎస్ బీసీ సెల్ మండల అధ్యక్షుడు మామిండ్ల శ్రీశైలం యాదవ్ రూ.10వేల విరాళం అందజేశారు. ఈ సందర్భంగా శ్రీశైలం యాదవ్ మాట్లాడుతూ.. గ్రామంలో దుర్గమ్మ దేవాలయం శిథిలావస్థకు చేరడంతో ఆలయ పునర్నిర్మాణానికి తనవంతు సహకారం అందించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు ప్రసాద్, నర్ర స్వామి, అయిలయ్య గౌడ్, నర్ర శ్రీను, పసుల కిషన్, సత్తయ్య తదితరులు ఉన్నారు.

## ఎమ్మెల్సీ శంభీపూర్ రాజు కలిసిన ప్రజలు.

కుత్బుల్లాపూర్ ఏప్రిల్ 7(ప్రజా జ్యోతి)

కుత్బుల్లాపూర్ నియోజకవర్గం దుండిగల్ మున్సిపాలిటీ శంభీపూర్ లోని కార్యాలయంలో కుత్బుల్లాపూర్ నియోజకవర్గానికి చెందిన పలువురు ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు, మేడ్చల్ జిల్లా బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు,ఎమ్మెల్సీ శంభీపూర్ రాజు కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిసారు ఈ సందర్భంగా పలు సమస్యలు పరిష్కరించాలని విన్నవించారు. వారు సానుకూలంగా స్పందించి ప్రజా సమస్యల పరిష్కారమే లక్ష్యంగా ముందుకు వెళ్తున్నామని తెలిపారు. సంబంధిత అధికారులతో ఫోన్లో మాట్లాడి సమస్యలను పరిష్కరిస్తామన్నారు

# యువత స్వయం ఉపాధి రంగాలలో ఆర్థికంగా ఎదగాలి

### వెంకటేశ్వర వాషింగ్ సెంటర్ ప్రారంభించిన మాజీ ఎమ్మెల్యే అంజయ్య యాదవ్



నందిగామ, ఏప్రిల్ 07(ప్రజాజ్యోతి):

షాద్ నగర్ పట్టణం మహబూబ్నగర్ రోడ్డు నందు బీఆర్ఎస్ నాయకులు వెంకట్ నాయక్ నూతనంగా ఏర్పాటు చేసిన వెంకటేశ్వర వాషింగ్ సెంటర్ ని మాజీ ఎమ్మెల్యే అంజయ్య యాదవ్ గారు ప్రారంభించారు. అనంతరం వారు మాట్లాడుతూ నేటి ఆధునికయుగంలో యువత అందుబాటులో ఉన్న స్వయం ఉపాధి రంగాల వైపు ఆసక్తి కనబర్చడం హర్షణీయమన్నారు. పట్టుదల, కృషితో ఆలోచనలను ఆచరణలో పెట్టెవారు సాధించలేనిది ఏది లేదన్నారు. వాషింగ్ సెంటర్ నిర్వాహకులు వెంకట్ నాయక్ కి శు భాశీస్సులు అందజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ చైర్మన్ నరేందర్, మాజీ వైస్ చైర్మన్ నటరాజ్, మాజీ కౌన్సిలర్ ఈశ్వర్ రాజు, నాయకులు జూపల్లి శంకర్, చీపిరి రవి యాదవ్, భువనేశ్వర్ రెడ్డి, రాఘవేందర్, గుండు అశోక్, రఘు, నవీన్ దుమ్మని, వెంకటేష్ గుప్తా, రాజేష్ నాయక్, సాయితేజ, శివ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

# రాజ్యాంగ పరిరక్షణకు కాంగ్రెస్ పోరాటం నిరంతరం కొనసాగుతుంది:

### – గాంధీభవన్‌లో ప్రెస్ మీట్‌లో కూన శ్రీశైలం గౌడ్




కుత్బుల్లాపూర్ ఏప్రిల్ 7(ప్రజా జ్యోతి)

గాంధీభవన్‌లో ఏర్పాటు చేసిన ప్రెస్ మీట్‌లో టీపీసీసీ అధ్యక్షులు బొమ్మ మహేష్ కుమార్ గౌడ్, ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి కలిసి కుత్బుల్లాపూర్ మాజీ ఎమ్మెల్యే,కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకు లు కూన శ్రీశైలం గౌడ్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మీడియాతో మాట్లాడుతూ, కాంగ్రెస్ పార్టీ దేశంలో రాజ్యాంగ పరిరక్షణ కోసం సమరసత్వం, సామాజిక న్యాయం, అభివృద్ధి లక్ష్యాల కోసం నిరంతరం పోరాడుతోందని తెలిపారు. కేంద్రంలో భాజపా ప్రభుత్వం తీసుకుంటున్న దిష్టిబాటలపై తీవ్రంగా స్పందించి న నేతలు, దేశ రాజ్యాంగ విలువలను రక్షించుకోవాల్సిన అవసరం ఉన్నదని పేర్కొన్నారు.

# హత్య కేసులో నేరస్తునికి యావజ్జీవ కారాగార శిక్ష:ఎస్పీ శ్రీ యోగేష్ గౌతమ్ ఐపీఎస్

నారాయణపేట జిల్లా ప్రతినిది ప్రజాజ్యోతి ఏప్రిల్07:



సోమవారం రోజు నారాయణపేట జిల్లా ప్రధాన న్యాయమూర్తి మహమ్మద్ అబ్దుల్ రఫీ నేరస్తుడైన జోగు వెంకయ్య ఏ వెంకట్ రాములు తండ్రి హన్మన్న వయస్సు 42 సం.లు పై హత్య నేరము నిరూపణ అయినందున నేరస్తునికి యావజ్జీవ కారగార శిక్షతోపాటు, 5000/– రూపాయల జరిమానా విధించడం జరిగింది అని జిల్లా ఎస్పీ శ్రీ యోగేష్ గౌతమ్ ఐపీఎస్ తెలిపారు.

కేసు వివరాలు:

మద్దూరు పోలీస్ స్టేషన్ పరిధిలోని తిమ్మారెడ్డిపల్లి గ్రామానికి చెందిన మనికొండ వెంకటమ్మ భర్త గోవింద్,నా భర్త గోవిందు మొదటి భార్యకు ఇద్దరు ఆడపిల్లలు పుట్టక ఆమె చనిపోయినందున నన్ను రెండో వివాహం చేసుకున్నాడు. పెద్ద పాప వివాహం అయిపోయింది, చిన్న కూతురు మని గొల్ల కృష్ణవేణి డి/ఓ గోవింద్, వయస్సు 24 సం.లు చూపు సరిగ్గా లేదు, కాలు అంగవైకల్యం ఉన్నందున ఆమె వివాహం చేయలేదు గత 12 ఏళ్లుగా నేను నా భర్త హైదరాబాదులో కూలి పని చేసుకుంటూ జీవిస్తున్నాము.నా కొడుకుతో ఉంటున్న నా కూతురు 13.02.2022 నాడు మేము పనికి వెళ్లాక అక్కడే పని చేస్తున్న జోగు వెంకట్రాములు నా కూతురుకి మాయ మాటలు చెప్పి తీసుకువెళ్లాడని తెలిసి, వెంటనే రాజేంద్రనగర్ పోలీస్ స్టేషన్లో 15.02.2022 నాడు ఫిర్యాదు ఇవ్వగా, 18.02.2025 నాడు సాయంత్రం దాదాపు 4 గంటల సమయంలో మా బంధువు గొల్ల రాజు ఫోన్ చేసి మీ కూతురు కాలిన గాయాలతో మద్దూరు ప్రభుత్వ ఆసుపత్రిలతో ఉన్నదని చెప్పాగా మేము వెంటనే హైదరాబాద్ నుండి బయలుదేరామని మా కూతుర్ని మెరుగైన చికిత్స కోసం అక్కడినుండి నారాయణపేట ప్రభుత్వ హాస్పటల్ కి మరియు అక్కడినుండి మహబూబ్నగర్ ప్రభుత్వ ఆసుపత్రికి చికిత్స నిమిత్తం పంపగా మేము హాస్పిటల్‌కి వచ్చి మా కూతుర్ని ఏమైంది అని అడగగా ఆమె నన్ను వింజమూర్ కు చెందిన జోగు వెంకట్ రాములు అనే వ్యక్తి మద్దూర్ గురుకుల హాస్టల్ శివారులోని చెట్ల పొదల్లో తీసుకెళ్లి బలవంతం చేయడానికి ప్రయత్నించగా నేను నిరాకరించడంతో నా పై పెట్రోల్ పోసి నిప్పు పెట్టాడని తెలపగా 19.02.2022 నాడు చనిపోయిందని మా కూతురు చనిపోవడానికి కారణమైన వెంకటరాములపై చట్ట ప్రకారం చర్యలు తీసుకోవాలని మద్దూరు పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు ఇవ్వగా అప్పటి మద్దూర్ ఎస్సై ఎం నరేష్ కేసు నమోదు చేయగా,అప్పటి కోస్గి సీఐ జనార్ధన్ కేసు ఇన్వెస్టిగేషన్ చేసి కోర్టులో ఛార్జ్ సీటు నమోదు చేశారు. డీఎస్పీ లింగయ్య సూచనల మేరకు ప్రస్తుత కోస్గి సీఐ సైదులు,ఎస్సై విజయ్ కుమార్ ల ఆదేశాల మేరకు కోర్టు లైజనింగ్ ఆఫీసర్ ఏ ఎస్సై కృష్ణయ్య గౌడ్, సి డి ఓలు విజయ్ కుమార్, నరసింహులు కోర్టులో సాక్షులను క్రమ పద్ధతిలో ప్రవేశపెట్టగా పబ్లిక్ ప్రాసిక్యూటర్ శ్రీ ఆకుల బాలప్ప కోర్టులో వాదనలు వినిపించగా నేరస్తునిపై నేరం రుజువైనందున ఈరోజు తేదీ:07.04.2025నాడు జిల్లా ప్రధాన న్యాయమూర్తి ఎం.డి.రఫీ నేరస్తునికి యావజ్జీవ కారాగార శిక్షతో పాటు 5000/–రూ.జరిమానా విధించడం జరిగిందని ఎస్పీ తెలిపారు.ఈ కేసులో నేరస్తునికి శిక్ష పడడంలో కృషి చేసిన పబ్లిక్ ప్రాసిక్యూటర్, పోలీస్ అధికారులు, సిబ్బందిని ఎస్పీ అభినందించి త్వరలో రివార్డ్ ఇవ్వడం జరుగుతుందని తెలిపారు.

# వైద్య కళాశాలలో ఘనంగా ప్రపంచ ఆరోగ్య దినోత్సవ వేడుకలు







నారాయణపేట జిల్లా ప్రతినిది ప్రజాజ్యోతి ఏప్రిల్07:

ప్రతి గ్రామంలో వైద్య సేవలు అందాలని జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్ అన్నారు. సోమవారం మండలంలోని అప్పక్ పల్లి వద్ద గల ప్రభుత్వ వైద్య కళాశాలలో ప్రపంచ ఆరోగ్య దినోత్సవం కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. వైద్య కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ రామ్ కిషన్ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమానికి కలెక్టర్‌తో పాటు కాళోజీ యూనివర్సిటీ వైస్ ఛాన్స్‌లర్ డాక్టర్ నందకుమార్ రెడ్డి, ఎమ్మెల్యే చిట్టెం పర్ణికా రెడ్డి,ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ వైద్య కళాశాల విద్యార్థులకు అవసరమైన అన్ని సౌకర్యాలు కల్పిస్తామని తెలిపారు. ఎమ్మెల్యే చిట్టెం పర్ణికా రెడ్డి మాట్లాడుతూ మెడికల్ కాలేజీలో ఏవైనా సమస్యలు ఉంటే తమ దృష్టికి తీసుకురావాలన్నారు.సమస్యలు పరిష్కరించేందుకు కృషి చేస్తామన్నారు. ఒకే సంవత్సరంలో ఎంబీబీఎస్, నర్సింగ్, పారా మెడికల్ కాలేజీని ప్రారంభించామని చెప్పారు. త్వరలో మదర్ అండ్ చైల్డ్ హెల్త్ సెంటర్ ను కూడా ఏర్పాటు చేస్తామన్నారు. వైస్ ఛాన్స్ లర్ డాక్టర్ నందకుమార్ మాట్లాడుతూ నారాయణపేట మెడికల్ కాలేజ్ పురోగతి లో ఉందని, కళాశాలకు అవసరమైన నిధులను మంజూరు చేస్తామని, లైబ్రరీకి అవసరమైన 4 వేల పుస్తకాలను పంపిస్తా మని ప్రకటించారు. ఈ కార్యక్రమంలో పర్యావరణవేత్త కే పురుషోత్తం రెడ్డి పద్మశ్రీ అవార్డు గ్రహీత డాక్టర్ దాసరి ప్రసాద్ రావు, డాక్టర్ విజయ్ సీనియర్ జర్నలిస్టు పంతంగి రాంబాబు, సామాజిక వేత్త కుంభం శివకుమార్ రెడ్డి,మార్కెట్ చైర్మన్ శివారెడ్డి,రెడ్ క్రాస్ చైర్మన్ సుదర్శన్ రెడ్డి, వైద్య నిపుణులు ఆదిత్య,చంద్ర మోహన్, తదితరులు పాల్గొన్నారు.

# ధాన్యం కొనుగోలు కేంద్రాలు ప్రారంభం



జగదేవపూర్:ఏప్రిల్ 07(ప్రజాజ్యోతి)

ఐకెపి ఆధ్వర్యంలో జగదేవపూర్ మండలం చాట్లపల్లి, మునిగడప గ్రామాలలో సోమవారంఏ యం సి చైర్మన్ నరేందర్ రెడ్డి, ఏపియం కిరణ్ కుమార్, ఏవో వసంత రావు ఆధ్వర్యంలో వడ్ల కొనుగోలు కేంద్రాలను ప్రారంభించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వ వడ్ల కొనుగోలు కేంద్రాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఏ గ్రేడ్ వడ్లకు 2320 రూపాయలు, కామన్ గ్రేడ్ వడ్లకు 2300 రూపాయలు ప్రభుత్వం అందిస్తున్నదని తెలిపారు. మరియు ప్రతి వడ్ల కొనుగోలు కేంద్రంలో సన్న కారు వడ్ల కొనుగోలు కూడా ఉన్నదని, సన్న వడ్లకు అదనంగా బోనస్ రూ. 500 రూపాయలను ప్రభుత్వం అందిస్తున్నదని తెలిపారు. కార్యక్రమంలో పార్టీ మండల అధ్యక్షుడు రవీందర్ రెడ్డి, చాట్లపల్లి మాజీ సర్పంచ్ నరేష్, మునిగడప మాజీ సర్పంచ్ బాలక్ష్మి ఐలయ్య, గ్రామ స్థాయి నాయకులు, ఏఈఓలు కృష్ణమూర్తి, పంచాయతీ సెక్రటరీ సాయిబాబా, రైతులు, హమాలీ లు, సీసీలు దేవరాజ్, బాబు, రవి, రమేష్ రెడ్డి, అనురాధ, అంజమ్మ, చంద్రకళ, గ్రామ సమాఖ్యల అధ్యక్షురాలు కార్యదర్శి రేణుక, కళ్యాణి, నర్సమ్మ, వివోఏ సుదర్శన్, వసంత పాల్గొన్నారు.

# రాజ్యాంగ పరిరక్షణ అందరి బాధ్యత ఏఎంసి చైర్మన్ నరేందర్ రెడ్డి

జగదేవపూర్: ఏప్రిల్ 07(ప్రజాజ్యోతి)

రాజ్యాంగ పరిరక్షణకు కాంగ్రెస్ కట్టుబడి ఉందని, పేదల సంక్షేమ కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యమని ఏఎంసి చైర్మన్ నరేందర్ రెడ్డి అన్నారు. జై బాపు.. జై భీమ్.. జై సంవిధాన్ కార్యక్రమంలో భాగంగా సోమవారం తిగుల్ నర్సాపూర్, అంతాయిగూడ, జంగంరెడ్డిపల్లి గ్రామాలలో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం అంటే పేద ప్రజల సంక్షేమమని సీఎం రేవంత్ రెడ్డి పేదల సంక్షేమానికి కట్టుబడి పని చేస్తున్నారని తెలిపారు. రాజ్యాంగా పరిరక్షణ కోసం కాంగ్రెస్ ప్రభుత్వం పోరాటం చేస్తుందన్నారు. కేంద్ర ప్రభుత్వం రిజర్వేషన్లు ఎత్తివేయాలని కుట్ర చేస్తుందని ఆరోపించారు. ఏడాదన్నర కాంగ్రెస్ ప్రభుత్వం పాలనలో సీఎం రేవంత్ రెడ్డి ఎన్నో సంక్షేమ పథకాలను ప్రవేశ పెట్టినట్లు తెలిపారు. పేద ప్రజలు కడుపునిండా తినాలన్న ఉద్దేశంతో సన్న బియ్యం పంపిణీ కార్యక్రమానికి శ్రీకారం చుట్టినట్లు తెలిపారు. కాంగ్రెస్ చేస్తున్న అభివృద్ధిని చూసి ఓర్వలేక ప్రజల్లో వస్తున్న ఆదరణ తట్టుకోలేక ప్రతిపక్షాలు అబద్ధాలను ప్రచారం చేస్తూ ప్రజలను తప్పుదోవ పట్టిస్తున్నారని ఆరోపించారు. ప్రతి పేదవాడికి ఇందిరమ్మ ఇల్లు అందించడం కాంగ్రెస్ లక్ష్యం అన్నారు. మండలానికి ఒక గ్రామాన్ని పైలెట్ కింద ఎంపిక చేసి ఆ గ్రామంలో అర్హులైన ప్రతి పేదవారికి ఇందిర ఇళ్లు మంజూరు చేసిన ఘనత కాంగ్రెస్ ప్రభుత్వనికే దక్కిందన్నారు. అలాగే



ప్రతి గ్రామంలో అందిస్తామని తెలిపారు. నిరుపేదలకు ఆత్మీయ భరోసా, నిరుద్యోగ యువతకు రాజీవ్ యువ వికాసం ద్వారా స్వయం ఉపాధి రుణాలు అందించడం జరుగుతుందన్నారు. మహనీయుల చరిత్రను గొప్పతనానికి ప్రజల్లోకి తీసుకువెళ్లడానికి జై బాపు జై భీమ్ జై సంవిధాన్ కార్యక్రమాన్ని చేపడుతున్నట్లు తెలిపారు.గ్రామాల్లో కార్యక్రమానికి ప్రజల నుంచి మంచి స్పందన లభిస్తుందని చెప్పారు. కార్యక్రమంలో పార్టీ మండల అధ్యక్షుడు రవీందర్ రెడ్డి, మాజీ ప్రజాప్రతినిధులు మహేందర్ రెడ్డి, కరుణాకర్, రజిత, మహేందర్ రెడ్డి, మహేష్ యాదవ్, రాజు, కొండయ్య, రమేష్, భాస్కర్ రెడ్డి, యువజన కాంగ్రెస్ మండల అధ్యక్షుడు క్రాంతి తదితరులు పాల్గొన్నారు.

# ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు ప్రోత్సాహం

– షెడ్యూల్ కులాల ఎడ్యుకేషన్ సొసైటీ అధ్యక్షుడు మహంకాళి

సిద్దిపేట (ప్రజా జ్యోతి )

షెడ్యూల్డ్ కులాలలోని విద్యార్థిని విద్యార్థులను ఉన్నత చదువులు చదివేలా ప్రోత్సహించడమే ప్రధాన లక్ష్యంగా షెడ్యూల్ క్యాస్ట్ ఎడ్యుకేషనల్ సొసైటీ పనిచేస్తుందని సొసైటీ అధ్యక్షుడు మహంకాళి అన్నారు. సిద్దిపేట ప్రెస్ క్లబ్‌లో నిర్వహించిన మీడియా సమావేశంలో సొసైటీ సభ్యులు పొన్నమల్ల రాములు తో కలిసి మాట్లాడారు. షెడ్యూల్ క్యాస్ట్ విద్యార్థిని విద్యార్థులైన పదవ తరగతి ఇంటర్ డిగ్రీ పీజీ ఆపై తరగతులు చదువుతున్న విద్యార్థులు ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు సొసైటీ ఆధ్వర్యంలో ప్రోత్సాహం అందిస్తున్నామన్నారు.అందులో భాగంగా డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జయంతి రోజున ఈ పురస్కారాలు అందిస్తామని, ప్రతి విద్యార్థికి నగదు, ప్రశంసా పత్రం విద్యార్థులకు ఇవ్వనున్నట్లు తెలిపారు. సిద్దిపేట జిల్లా వ్యాప్తంగా ప్రభుత్వ పాఠశాలల్లో చదివిన అన్ని వర్గాల షెడ్యూల్ క్యాస్ట్ విద్యార్థులు ఏప్రిల్ 10వ తేదీలోపు సొసైటీ సభ్యులను




సంప్రదించాలని లేదా 9440494886, 9866362177, 9553681116. నంబర్లకు వాట్సాప్ ద్వారా సర్టిఫికెట్లు పంపాలని సూచించారు. మంత్రి హరీష్ రావు సహకారంతో సొసైటీ ఏర్పాటు చేయడం జరిగిందని అప్పుడు చేకూర్చిన నగదును ఫిక్స్ డిపాజిట్ చేసి దానిపై వచ్చిన వడ్డీతో ఈ కార్యక్రమం నిర్వహిస్తున్నామని గుర్తు చేశారు. ఈ మీడియా సమావేశంలో సొసైటీ సభ్యులు గ్యాదరి రామస్వామి, సత్యకృష్ణ, పిట్టల సత్యనారాయణ, చంద్రంపాల్గొన్నారు

# సుజలనిధి, కళావేదికలను ప్రారంభించిన ఎమ్మెల్యే హరీశ్ రావు

నంగునూరు (ప్రజా జ్యోతి )

సిద్దిపేట జిల్లా నంగునూరు మండలం నర్మెట చింతల శ్రీ సీతా రామచంద్ర స్వామి దేవాలయంలో నూతనంగా నిర్మించిన సుజలనిధి, కళావేదికలను మాజీ మంత్రి ఎమ్మెల్యే తన్నీరు హరీశ్ రావు ఆదివారం రాత్రి ప్రారంభించారు. ఏకశిలా ఫ్యాబ్రికేటర్స్ రాళ్ళబండి వెంకట రమణ చారి స్వంత ఖర్చులతో వీటిని నిర్మించారు.ఈ సందర్భం గా సీతా రాముల స్వామి దేవాలయంలో హరీశ్ రావు ప్రత్యేక పూజలు చేశారు. ఆలయ కమిటీ చైర్మన్ వెంకట రమణ చారి ఎమ్మెల్యే హరీష్ రావును శాలువాతో సత్కరించి జ్ఞాపికను అందజేశారు. అంతకు ముందు రాళ్ళ బండి వెంకట రమణ చారి ఆధ్వర్యంలో సీతారాముల కళ్యాణం అంగ రంగ వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భం గా గ్రామ ప్రజలు పెద్ద ఎత్తున తరలి వచ్చి శ్రీ సీతారాముల కళ్యాణాన్ని కన్నులారా తిలకించారు. కళ్యాణం అనంతరం ఆలయ సన్నిధిలో అన్న సంతర్పణ కార్యక్రమాన్ని చేపట్టారు. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని తీర్థ ప్రసాదా లను



స్వీకరించారు. అనంతరం నర్మెట గ్రామ పంచాయతీ కార్యాలయం వద్ద ఏర్పాటు చేసిన చలివేంద్రాన్ని ఎమ్మెల్యే హరీశ్ రావు ప్రారంభిం చారు. కార్యక్రమంలో మాజీ ఎంపిపి జాప శ్రీకాంత్ రెడ్డి, కూతురు రాజిరెడ్డి, నాయకులు శనిగరం బాబు నాయిని రవీందర్ రెడ్డి నార్లపురం శ్రీనివాస్ నారాయణ, పాల్గొన్నారు.

# ఘనంగా బర్త్ డే సెలబ్రేషన్

కుత్బుల్లాపూర్,ఏప్రిల్ 7 ( ప్రజా జ్యోతి):



భౌరంపేట్ గల శ్రీ చైతన్య కాలేజ్ చరకా భవన్ క్యాంపస్‌లో సోమవారం రోజున ఏ. జి.యం అయిన పి.రాంబాబు బర్త్ దే ఘనంగా జరుపు కున్నారు. ఈ కార్యక్రమానికి డీన్ యన్.బాలకృష్ణ హాజరై కేక్ కట్ చేసి ,శాలువాతో సత్కరించారు.డీన్ బాలకృష్ణ మాట్లాడుతూ ఇటువంటి బర్త్ దే లు ముస్ముందు ఎన్నో జరుపుకోవాలని హ్యాపీ బర్త్ దే అని విషెస్ చెప్పారు. ఈ కార్యక్రమంలో అకాడమిక్ ప్రిన్సిపాల్ యం.వీరబాబు,అడ్మిన్ ప్రిన్సిపాల్ యం. చంద్రశేఖర్ రెడ్డి, కె. రాజశేఖర్ రెడ్డి, ఏ. ఓ.కిరణ్ కుమార్,వైస్ ప్రిన్సిపాల్ పోకూరి వెంకటేశ్వర్లు,కాలేజ్ ఇన్చార్జి రవి,టీచింగ్ మరియు నాన్ టీచింగ్ స్టాఫ్ తదితరులు పాల్గొన్నారు.

# వ్యాయాయంతో ఆరోగ్యాన్ని కాపాడుకోవచ్చు

టీడీపీ సీనియర్ నాయకురాలు, సోషల్ యాక్టివిస్ట్ తయిబా తస్మీన్



హైదరాబాద్, ఏప్రిల్ 07 (ప్రజా జ్యోతి) :

ప్రస్తుత కాలంలో ప్రతి ఒక్కరూ వ్యాయాయం, నడక చేయడం వల్ల తమ ఆరోగ్యాలను కాపాడుకోవచ్చని టీడీపీ సీనియర్ నాయకురాలు, సోషల్ యాక్టివిస్ట్ తయిబా తస్మీన్ అన్నారు. పాతబస్తీ అలియాబాద్‌లోని పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో తెలంగాణ సిటిజన్ కౌన్సిల్(టీసీసీ) రాష్ట్ర శాఖ ఆధ్వర్యంలో ప్రపంచ ఆరోగ్య దినోత్సవం సందర్భంగా వివిధ వ్యాధులపై ఏర్పాటు చేసిన అవగాహన శిబిరంలో ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు. టీసీసీ రాష్ట్ర శాఖ అధ్యక్షులు డా.రాజ్ నారాయణ ముదిరాజ్ మాట్లాడుతూ గత 40 ఏళ్లుగా ఆరోగ్య వ్యాధులపై నిర్విరామంగా నిర్వహిస్తున్న కార్యక్రమాలను వివరించారు. ల్యాబ్ టెక్నీషియన్‌గా పని చేస్తూ వైద్య సేవలందిస్తున్న కటికం రోజాను సేవా పురస్కారంతో ఘనంగా సన్మానించారు. కాంగ్రెస్ సీనియర్ నాయకుడు కాశమని శ్యామ్ రావు ముదిరాజ్, ఫూల్ బాగ్ చమన్ ప్లేగ్రౌండ్ సీనియర్ సిటిజెన్లు కే.హనుమంత్ రెడ్డి నరేందర్ రెడ్డి, టీడీపీ సీనియర్ నాయకుడు బివై.శ్రీకాంత్, జి.నవీన్ కుమార్, కిరణ్ చారి, ఆంజనేయులు చారి, ఆసుపత్రికి సిబ్బంది సత్య, రాణి, ఎం.నిర్మల రాణి, డి.వనిత, ఎ.గాయత్రి, సుమలత వంశీకృష్ణ, కే.నర్సింగరావు శాలువా పూల మాలతో రోజాను ఘనంగా సన్మానించి అభినందనలు తెలిపారు.

# అధికారంలో కొచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం తెలంగాణ రాష్ట్రాన్ని విచ్ఛిన్నం చేసింది

కేసీఆర్ తోనే తెలంగాణ రాష్ట్రం సస్యశ్యామలం

ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు



కూకట్ పల్లి, ఏప్రిల్ 07 (ప్రజా జ్యోతి) :

అధికారంలో కొచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం తెలంగాణ రాష్ట్రాన్ని విచ్ఛిన్నం చేసిందని, కేసీఆర్ తోనే తెలంగాణ రాష్ట్రం సస్యశ్యామలం అవుతుందని కూకట్ పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు అన్నారు. సోమవారం ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు క్యాంపు కార్యాలయం లో బాలానగర్ డివిజన్ ఇందిరానగర్ కాలనీకి సంబంధించి కాంగ్రెస్ నాయకులు పుట్టపాగ మధు, బాలరాజు, కురుమయ్య సహా 50 మంది ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు సమక్షంలో బి ఆర్ఎస్ నాయకుడు గిరి ఆధ్వర్యంలో బిఆర్ఎస్ పార్టీలో గులాబీ తీర్థం పుచ్చుకున్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు పార్టీ కండువా కప్పి వారిని ఆహ్వానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కూకట్ పల్లి నియోజకవర్గాన్ని గత పది సంవత్సరాల్లో ఎంతో ఆదర్శంగా తీర్చిదిద్దారని ఇందిరానగర్ కాలనీ ఒకప్పుడు ఎలా ఉండిందో ఇప్పుడు ఎలా ఉందో కళ్ళ ముందు కనిపిస్తుందని, దీనంతటికి కారణం ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు కృషి ఉందన్నారు. రోడ్లు, డ్రైనేజ్, విద్యుత్, మంచినీరు వంటి మౌలిక సదుపాయాలకు నేడు ఎక్కడ ఇబ్బంది లేకుండా ఆయన ఆధ్వర్యం లోనే కాలనీ ని అభివృద్ధి చేశారని, అంతేకాకుండా అనేక సంక్షేమ కార్యక్రమాలతో ఆదుకున్నారని, నేడు జరుగుతున్న కాంగ్రెస్ పరిపాలన తీరు చూసి ప్రజలు విసుగెత్తిపోయారని అందుకే అభివృద్ధికి పట్టం కొట్టాలనే ఉద్దేశంతో ఎమ్మెల్యే మాధవరం కృష్ణా రావు సమక్షంలో మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ నాయకత్వాన్ని బలప రచాలని నిర్ణయించు కున్నామని తెలిపారు.

## శ్రీ దాసాంజనేయ స్వామి ఆలయ ప్రాంగణం రాష్ట్ర కార్యవర్గ సభ్యులు వడ్డేపల్లి రాజేశ్వర రావు



కూకట్ పల్లి, ఏప్రిల్ 07 (ప్రజా జ్యోతి) :

కూకట్ పల్లి శ్రీ దాసాంజనేయ స్వామి ఆలయ ప్రాంగణం నందు నూతనంగా ఏర్పాటు చేసిన బతుకమ్మ వేదిక (షెడ్డు) ప్రారంభోత్స వంలో పాల్గొన్న బీజేపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు వడ్డేపల్లి రాజేశ్వర రావు, శ్రీ దాసాంజనేయ స్వామివారికి నిర్వహించిన ప్రత్యేక పూజ కార్యక్రమాల్లో పాల్గొన్న రాజేశ్వరరావుని ఆలయ అర్చకులు వేద ఆశీర్వచనలతో ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో కూకట్ పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు, ఎమ్మెల్సీ కురుమయ్య నవీన్ రావు, కురుమయ్య కొండలరావు, గొట్టుముక్కల వెంగళరావు, కురుమయ్య, నర్సింగ్ రావు, రామాలయం చైర్మన్ తులసి రావు, కార్పొరేటర్ జూపల్లి సత్యనారాయణ రావు తదితరులు పాల్గొన్నారు.

## అట్టహాసంగా శ్రీసీతారామ చంద్ర పట్టాభిషేకం ఘనంగా వేడుకలు



కూకట్ పల్లి, ఏప్రిల్ 07 (ప్రజా జ్యోతి) :

శ్రీరామ నవమి పర్వదినాన్ని పురస్కరించుకుని కూకట్ పల్లి గ్రామం లోని రామాలయంలో సీతారామచంద్రులను దర్శించుకుని ప్రత్యేక పూజలు చేసి శ్రీ సీతారామ పట్టాభిషేక మహోత్సవానికి హాజరైన కూకట్ పల్లి కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి బండి రమేష్ తో పాటు కూకట్ ప ల్లి కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు గొట్టిముక్కల వెంకటేశ్వర రావు పాల్గొన్నారు. ఈ మేరకు ప్రజలందరికి శ్రీరాముడి పట్టాభిషేక మహోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో గూడెపు నాగరాజు, మేకల రమేష్, మాధవరం శ్రీనివాసరావు, మల్లేష్ యాదవ్, రాజు యాదవ్, శివాచౌదరి, సంజీవ రావు, కృష్ణవేణి, జ్యోతి పాల్గొన్నారు.

## అందరి భవిష్యత్తు కోసం జై బాపు, జై భీమ్, జై సంవిదాన్

కూకట్ పల్లి, ఏప్రిల్ 07 (ప్రజా జ్యోతి) :

ఏఐసీసీ, తెలంగాణ కాంగ్రెస్ ఆదేశాల మేరకు జై బాపు, జై భీమ్, జై సంవిధాన్ " అభియాన్ కార్యక్రమాని నియోజవర్గ ఇంచార్జ్ బండి రమేష్ ఆధ్వర్యంలో బాలానగర్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో జరిగిన సన్నాహక సమావేశానికి కోఆర్డినేటర్ ఉజ్మా షాకీర్, టీపీసీసీ అధికార ప్రతినిధి డా. సత్యం శ్రీరంగం హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో పీసీసీ కార్యదర్శి దండుగుల యాదగిరి, మాజీ అధ్యక్షులు శేరి సతీష్ రెడ్డి, ఏ బ్లాక్ అధ్యక్షులు నాగిరెడ్డి, బి బ్లాక్ అధ్యక్షులు తూము వేణు, డివిజన్ అధ్యక్షులు, మహిళా బ్లాక్ అధ్యక్షురాళ్లు, డివిజన్ అధ్యక్షురాళ్లు, యూత్ కాంగ్రెస్, ఎన్ఎస్ యూఐ, మహిళ కాంగ్రెస్, అనుబంధ సంఘల ప్రతినిధులు, ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ నేతలు, మరియు కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# ప్రపంచ ఆరోగ్య దినోత్సవం సందర్భంగా ఉచిత దంత వైద్య శిబిరం

– తాడి బోయిన రామస్వామి

శేరిలింగంపల్లి, ఏప్రిల్ 07 (ప్రజాజ్యోతి):



శేరిలింగంపల్లి నియోజకవర్గంలోని తారానగర్ వీకర్ సెక్షన్ లోని ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలనందు విద్యార్థులకు చందానగర్ లో గల స్మిత దంత వైద్యశాల సౌజన్యంతో ఫ్రెండ్స్ వెల్ఫేర్ అసోసియేషన్ ప్రపంచ ఆరోగ్య దినోత్సవాన్ని పురస్కరించుకుని ఉచిత దంతవైద్య శిబిరాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా స్మిత దంత వైద్యశాల వైద్యుడు డాక్టర్ శ్రీధర్ రెడ్డి పిల్లలకు దంత పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులు, టూత్ పేస్టులు, బ్రష్లు అందజేసిన అనంతరం మాట్లాడుతూ...పిల్లలు ఎక్కువగా దంతక్షయం, దంతాల కోత, చిగుళ్ళ ఇన్ ఫెక్షన్,సూక్ష్మ క్రిములు లేదా బాక్టీరియా వలన దంతవ్యాధుల బారిన పడుతుంటారు. దీనికి కారణాలు చక్కెర అధికంగా ఉన్న ఆహారము తీసుకోవడం వలన, అధిక వేడి లేదా చల్లని పానీయాలు తీసుకోవడం వలన, దంతాలను సరిగా శుభ్రపరచక పోవడం మొదలైనవి. ప్రతి ఒక్కరూ ఉదయము, సాయంత్రము తప్పనిసరిగా రెండు పూటలా బ్రష్ చేసుకోవాలి. ఆహారం తిన్న వెంటనే నీటితో నోటిని పుక్కిలించి దంతాలను సంరక్షించుకోవాలి అని తెలిపారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన ఫ్రెండ్స్ వెల్ఫేర్ అసోసియేషన్ కన్వీనర్ తాడిబోయిన రామస్వామి యాదవ్ మాట్లాడుతూ ప్రపంచ ఆరోగ్య సంస్థవారు 1949 ఏప్రిల్ 7వ తారీఖు నుండి ప్రపంచ వ్యాప్తంగా ప్రపంచ ఆరోగ్య దినోత్సవాన్ని నిర్వహిస్తు న్నారు. దీని ప్రధాన ఉద్దేశ్యం ప్రపంచం ఎదుర్కొంటున్న ఆరోగ్య సమస్యలపై దృష్టి పెట్టడం, చేపట్టవలసిన నివారణా చర్యలపై ప్రజలలో అవగాహన పెంచడంతో పాటు ఒక ప్రత్యేక నినాదంతో ఈ ఆరోగ్య దినోత్సవాన్ని నిర్వహిస్తు న్నారు. ఈ సంవత్సరపు నినాదం ఆరోగ్యకరమైన ప్రారంభం – ఆశాజనక భవిష్యత్తు ఈ థీమ్ యొక్క ప్రధాన ఉద్దేశ్యం తల్లులు నవజాత శిశువుల ఆరోగ్యం,మనుగడలను మెరుగు పరచడం పై దృష్టి పెట్టడం. మాతా, శిశువుల సంరక్షణ, సంక్షేమముయొక్క ప్రాముఖ్య తను నొక్కి చెప్పడమే అని అన్నారు.ప్రపంచ ఆరోగ్య సంస్థ మానసిక ఆరోగ్యంపై దృష్టి పెట్టడం,విధాన నిబద్ధత, ఆరోగ్య కార్యకలాపాలపై పౌర సమాజాన్ని భాగస్వామ్యం చేయడం, ఆరోగ్య కార్యకర్తల సాధికారత, యూనివర్సల్ హెల్త్ కవరేజ్ ద్వారా అందరికి ఆర్థిక, ఆరోగ్య సేవలు పొందే అవకాశం కల్పించే వ్యూహంగా లక్ష్యాలు ఏర్పరచుకొని పనిచేస్తుంది అని అన్నారు. పర్యావరణంలో వస్తున్న పెను మార్పుల వలన మారిన జీవనశైలితో మానవులు అనేక వ్యాధుల బారిన పడి ఆర్థిక మరియు ప్రాణ నష్టములు కూడా జరుగుతూ ఉన్నాయి. ఆరోగ్యమే మహా భాగ్యము కావున మానవుడు సంపూర్ణ ఆరోగ్యవంతుని గా ఉన్నప్పుడే జీవితంలో ఏదైనా సాధించగలిగే అవకాశం ఉంటుంది కాబట్టి సంపూర్ణ ఆరోగ్యవంతులుగా ఉండాలంటే నిత్య వ్యాయామం, ధ్యానం చేయడంతో పాటు తాజా ఆకుకూరలు, తృణ ధాన్యాలు, డ్రై ఫ్రూట్స్ లాంటి బలవర్ధకమైన మరియు అధికంగా పీచు పదార్థాలు కలిగిన ఆహారాన్ని తీసుకోవడంతో పాటు ధూమపానం, మద్యపానము, మాదకద్రవ్యాల వాడకానికి దూరంగా ఉండటంతో పాటు ఎక్కువగా నూనె వాడకాన్ని తగ్గించి, జంక్ ఫుడ్లను తినడం మానివేసి ఆరోగ్యాన్ని సంరక్షించుకోవాలి అని కోరారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానో పాధ్యాయులు రాజశేఖర్, అధ్యాపకులు, విద్యార్థులు ఫ్రెండ్స్ వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులు జనార్ధన్ తదితరులు పాల్గొన్నారు.

# పెరుగుతున్న బీపీ, షుగర్ బాధితులు..

హైదరాబాద్:




హెల్త్ ఆఫ్ ది నేషన్ 2025 పేరిట అపోలో హాస్పిటల్స్ ఐదవ ఎడిషన్ని విడుదల చేసింది. ఇందులో దేశ ప్రజల ఆరోగ్యానికి సంబంధించి కొన్ని కీలకమైన అంశాలు వెల్లడయ్యాయి. "లక్షణాల కోసం ఎదురుచూడకండి – నివారణ ఆరోగ్యాన్ని మీ ప్రాధాన్యతగా చేసుకోండి" అనే మెసేజ్తో ఈ నివేదికను విడుదల చేశారు. దేశవ్యాప్తంగా 25 లక్షల మంది ఆరోగ్యాన్ని పరీక్షించి దీన్ని రూపొందించారు. ఈ నివేదిక ఒక నిశ్శబ్ద మహమ్మారి గురించి తెలియజేసింది. లక్షణాలు కనిపించకపోయినప్పటికీ లక్షల మంది గుర్తించని దీర్ఘకాలిక వ్యాధులతో జీవిస్తున్నారు. గమనించదగ్గ విషయం ఏమిటంటే, 26% మంది రక్తపోటు సమస్యతో, 23% మంది మధు మేహంతో బాధపడుతున్నట్లు తేలింది. అయినప్పటికీ వారికి ఎలాంటి లక్షణాలు కనిపించట్లేదు. 2019లో 10 లక్షల మంది ఆరోగ్య పరీక్షలు చేసుకోగా 2024లో 25 లక్షల మంది హెల్త్ టెస్టులు జరుపు కున్నారు. అంటే వీరి సంఖ్య ఐదేళ్లలో దాదాపు 150% వృద్ధి చెందిదన్న మాట. ఇది ప్రజల్లో నివారణ ఆరోగ్యం పట్ల అవగాహన, ఆసక్తి పెంచు తోందని తెలియజేస్తోంది. ఈ నివేదిక మూడు అత్యవసర ఆరోగ్య సవాళ్ల పై దృష్టి సారించింది. కొవ్వు కాలేయ వ్యాధి, ఋతుస్రావం ఆగిన తర్వాత ఆరోగ్య క్షీణత, చిన్నారుల స్థూలకాయం రిపోర్ట్ అనే అంశాలు ఇందులో ఉన్నాయి. ఈ సందర్భంగా అపోలో చైర్మన్ ప్రతాప రెడ్డి మాట్లాడుతూ.. "ఆరోగ్యవంతమైన, సంతోషకరమైన కుటుంబాలను సృష్టించేందుకు భారత్ ముందుకు రావాలి. ప్రతి ఇల్లు ఆరోగ్య కేంద్రంగా మారాలి. నివారణ ఆరోగ్య సంరక్షణ ఇకపై భవిష్యత్ ఆకాంక్ష కాదు. ఈ నివేదిక మన బాధ్యతను తెలియజేస్తోంది. ఆరోగ్య ప్రాధాన్యతను తెలియజేసే అంశాలను విద్యార్థులకు బోధించాలి. ఆరోగ్యాన్ని కూడా కుటుంబ దినచర్యల్లో భాగం చేయాలి. అప్పుడే వ్యాధుల చికిత్స నుండి ఆరోగ్య సంరక్షణకు మారగలం, రాబోయే తరాలకు దృఢమైన, ఆరోగ్యవంతమైన భారతదేశాన్ని అందించగలం" అన్నారు. కాలేయ సమస్యలు..ఎండీ సునీతా రెడ్డి మాట్లాడుతూ ఆరోగ్య పరీక్షలు జరిపిన వారిలో 66% మందికి కొవ్వు కాలేయం సమస్యలు ఉండగా.. వారిలో 85% మంది మద్యానికి దూరంగా ఉన్నారు" అని తెలిపారు.

## వీర హనుమాన్ శోభయాత్రను జయప్రదం చేయండి బీజేవైఎం జిల్లా నాయకుడు కరుణాకర్ రెడ్డి

చేవెళ్ల ఏప్రిల్ 07(ప్రజా జ్యోతి):

చేవెళ్ళ పట్టణంలో ఈనెల 12 న నిర్వహించే వీర హనుమాన్ శోభాయాత్ర కు హిందువులు పెద్ద ఎత్తున తరలి వచ్చి జయప్రదం చేయాలని బీజేవైఎం జిల్లా నాయకులు కరుణాకర్ రెడ్డి కోరారు. సోమవారం చేవెళ్ల మండల పరిధి గుండాల గ్రామంలో హనుమాన్ జయంతి సందర్భంగా విశ్వహిందూ పరిషత్ బజరంగ్దళ్ నాయకులు శోభాయాత్ర పోస్టర్లను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమానికి హాజరైన బీజేవైఎం జిల్లా నాయకులు కరుణాకర్ రెడ్డి మాట్లాడుతూ... ప్రతి కార్యకర్త నిష్టతో ధర్మం కోసం పనిచేయాలని, హిందూ సంఘటితం కోసం నిర్వహించే వీర హనుమాన్ శోభాయాత్ర లో హిందువులు పెద్ద సంఖ్యలో పాల్గొని హిందూ శక్తిని చాటాలన్నారు. పేద, ధనిక, నిమ్న ,అగ్ర వర్ణాల భేదం లేకుండా హిందువులంతా సంఘటితమై నిలబడాలని కోరారు. ఈ కార్యక్రమంలో హిందూ సంఘాల నాయకులు శ్రీనివాస్, శ్రీశైలం, తిరుపతిరెడ్డి, బల్వంత్ రెడ్డి, కుమార్, లింగం తదితరులు పాల్గొన్నారు.

# ప్రజాసమస్యల పరిష్కారా వెదికే ప్రజావాణి సమస్యలను వెంటనే పరిష్కరించాలి

**- జిల్లా కలెక్టర్ క్రాంతి వల్లూరు**

**సంగారెడ్డి, ఏప్రిల్ 7, ప్రజా జ్యోతి న్యూస్ ప్రతినిధి :-**

ప్రజావాణికి 65 ఫిర్యాదులు ప్రజావాణి కార్యక్రమానికి ప్రాధాన్యతనిస్తూ ఫిర్యాదులను సత్వరమే పరిష్కరించాలని కలెక్టర్ క్రాంతి వల్లూరు అధికారులకు సూచించారు. సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయ సమావేశ మందిరంలో సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమానికి 65 ఫిర్యాదులు అందాయి. జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ఫిర్యాదుదారులు తమ సమస్యలను కలెక్టర్ తో పాటు, అదనపు కలెక్టర్లు విన్నవిస్తూ అర్జీలు సమర్పించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రజా సమస్యల పరిష్కార వెదికే ప్రజావాణి అని అన్నారు. అర్జీలను పెండింగ్ లో పెట్టకుండా ఎప్పటికప్పుడు పరిశీలన జరుపుతూ, సమస్యలను సత్వరమే పరిష్కరించాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. ప్రజా ఫిర్యాదులను పెండింగ్ ఉంచకుండా త్వరితగతిన పరిష్కరించే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు. ఈ రోజు వచ్చిన 65 ప్రజావాణి అర్జీలలో ధరణి కి సంబంధించిన భూ సమస్యలు, ఆసరా పెన్షన్లు, ఇరిగేషన్, భూ సర్వే, గ్రామ పంచాయతి, ఇతర శాఖలకు సంబంధించిన సమస్యల పై దరఖాస్తులు సమర్పించారని తెలిపారు.




మండలాలకు సంబంధించిన పలు గ్రామాల ప్రజలు ఇచ్చిన భూ సమస్యల పై పిర్యాదులను పరిశీలించారు. ఆన్లైన్ రికార్డు చెక్ చేసి, ఫీల్డ్ వెరిఫికేషన్ పూర్తి చేసి రిపోర్ట్ పంపించాలని అధికారులకు ఆదేశించారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ మాధురి, డి ఆర్ ఓ పద్మజ రాణి,జడ్పీ సీఈవో జానకి రెడ్డి జిల్లా వైద్య అధికారిని గాయత్రి వివిధ శాఖల జిల్లా అధికారులు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

# మహిళల శక్తికి టెక్నాలజీ తోడైతే సమాజం అభివృద్ధి చెందుతుంది

**- జిల్లా కలెక్టర్ క్రాంతి వల్లూరు**

**సంగారెడ్డి , ఏప్రిల్ 7, ప్రజా జ్యోతి న్యూస్ ప్రతినిధి :-**

సోమవారం నమో డ్రోన్ దిది కిసాన్ డ్రోన్ ఆపరేటర్ శిక్షన పై హేటిరో,సింక్రో,ఫ్లయింగ్ వెడ్జ్, కంపెనీల అధికారులతో కలెక్టర్ ఛాంబర్ లో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ క్రాంతి వల్లూరు మాట్లాడుతూ మహిళల శక్తికి టెక్నాలజీ తోడైతే ,సమాజం అభివృద్ధి చెందుతుందని మహిళలు టెక్నాలజీ పై అవగాహన కల్గి ఉండడం వల్ల మహిళలకు,మహిళా స్వయం సహాయక సంఘాల సభ్యులకు సాధికారత కల్పించడం ,వ్యవసాయ, ఉద్యాన సేవలు అందించడానికి డ్రోన్ లు అందించడం లక్ష్యం గా పెట్టుకొని మహిళలకు అదనపు ఆదాయాన్ని పొంది ఆర్థిక సాధికారత,స్థిరమైన జీవనోపాధికి దోహదం పడుతుందని కలెక్టర్ తెలిపారు. డ్రోన్ శిక్షణ ట్రైనింగ్ ను రాష్ట్ర స్థాయి లో మొదటి సారిగా మన జిల్లా లో ప్రారంభించామన్నారు. ఈ ట్రైనింగ్ ను క్షేత్రస్థాయిలో అమలుపరచుటకు చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. ఈ ట్రైనింగ్‌ను క్షేత్రస్థాయిలో అమలు పరచుటకు చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. త్వరిత



గతిన మహిళలకు డ్రోన్‌లను బ్యాంక్ నుంచి కానీ శ్రీనిధి ద్వారా రుణాలు అందించాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. ఈ కార్య క్రమంలో డి ఆర్ డి ఓ జ్యోతి, అదనపు డి ఆర్ డి ఓ జంగారెడ్డి వివిధ కంపెనీల ప్రతినిధులు హేటిరో హెడ్ సుధాకర్, సింక్రో సర్వీస్ హెడ్ నరసింహ, ఎరోస్పేస్ హెడ్ విజయ్ కుమార్, పాల్గొన్నారు.

# కెపిహెచ్బి 7వ ఫేస్ లో కనీస మౌలిక సదుపాయాలు కల్పించండి

**- పలుమార్లు ఫిర్యాదు చేసిన అధికారులు పట్టించుకోవడం లేదు**

**- ప్రజావాణి కార్యక్రమంలో జోనల్ కమిషనర్ అపూర్వ చౌహాన్‌కు వినతిపత్రం అందించిన కాలనీవాసులు**

**కూకట్ పల్లి, ఏప్రిల్ 07 (ప్రజా జ్యోతి) :**



కూకట్ పల్లి నియోజకవర్గం కెపిహెచ్బి 7వ ఫేస్‌లో కనీస మౌలిక సదుపాయాలు కల్పించాలని పలుమార్లు సంబంధిత అధికారులకు ఫిర్యాదు చేసిన పట్టించుకోవడం లేదని కాలనీవాసులు వాపోతున్నారు. సోమవారం జిహెచ్ఎంసి కూకట్ పల్లి ప్రజావాణి కార్యక్రమంలో జోనల్ కమీషనర్ అపూర్వ చౌహన్ ఐఏఎస్, జాయింట్ కమీషనర్ శంకరయ్య కు 7వ ఫేస్ కాలనీ సమస్యలపైన విన్నతిపత్రం అందించారు. ఈ ఈ సందర్భంగా కాలనీవాసులు మాట్లాడుతూ ప్రధాన సమస్యలైన వీధి దీపాలు, కుక్కలు బెడద, ఇల్లీగల్ ఫుట్ పాత్, ప్రైవేట్ వ్యక్తులు డబ్బాలు పెట్టి తీవ్రంగా ట్రాఫిక్ సమస్యలకు కారణం అవుతున్నారని కాలనీ వాసులు తెలిపారు. రాత్రి వేళలో ప్రైవేట్ డబ్బాల వెనుక భాగంలో మద్యం సేవించడం, గజాయి తాగి మత్తులో మహిళలపై అసభ్యకరంగా ప్రవర్తిస్తున్నారని, దీని వలన కాలనీ వాసులు తీవ్రంగా ఇబ్బంది పడుతున్నారని అన్నారు. హాస్టల్ నిర్వాకులు వారి సొంత పార్కింగ్ లేకపోవడం వలన రోడ్ల పైన వాహనాలు నిలపడంతో రాకపోకలకు తీవ్ర అంతరాయం కలుగుతుందని, స్థానిక ప్రజలు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారని అన్నారు. ఇట్టి విషయాలు అన్నిటి పైన జోనల్ కమీషనర్ కి, జాయింట్ కమీషనర్ కి వినతి పత్రం అందించామని అన్నారు. వారు ఇట్టి విషయంలపైన సానుకూలంగా స్పందించి ఒక వారం రోజులలో ఈ సమస్యలన్నింటికీ పరిష్కరిస్తామని హామీ ఇచ్చారని తెలిపారు. ఈ కార్యక్రమంలో చిరునామా సత్యనారాయణ, వేణుగోపాల్ బాబు, చెన్నా రెడ్డి, శర్మ,జితేందర్, నరసింహలు,ఆదిలక్ష్మి, పద్మావతి, విజయలక్ష్మి, నరసింహ స్వామి, కాలనీవాసులు అధిక సంఖ్యలో పాల్గొని పాల్గొన్నారు.

# ఇండ్లు లేని పేదలకు డబల్ బెడ్ రూమ్ ఇవ్వాలి

**సిపిఐ మండల కార్యదర్శి రామకృష్ణ**



**శేరిలింగంపల్లి,ఏప్రిల్ 07 (ప్రజాజ్యోతి):**

శేరిలింగంపల్లి నియోజక వర్గంలో ఇండ్లులేని లబ్ధిదారులకు గూడు కల్పించాలని సిపిఐ నేతల ఆందోళన. శేరిలింగంపల్లి మండల కార్యదర్శి రామకృష్ణ డీసీ ప్రశాంతికి వినతి పత్రం అందజేత అర్హులైన లబ్ధిదారులకు డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు ఇవ్వాలని. శేరిలింగంపల్లి ఎమ్మార్వో, డిప్యూటీ కమిషనర్ ప్రశాంతికి శేరి లింగంపల్లి సిపిఐ కార్యదర్శి రామకృష్ణ లతోపాటు కామ్రేడ్స్ వినతి పత్రాన్ని సమర్పించారు, ఈ సందర్భంగా డిసి ప్రశాంతి వెంటనే స్పందించి రంగారెడ్డి జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకు వస్తానని ఎంత మంది పేర్లు ఉన్నాయో వాటి లిస్టు తయారుచేసి నాకు ఇవ్వాల ని డి సి రామకృష్ణను కోరారు, ఈ సందర్భంగా కమ్యూనిస్టు పార్టీ కార్య కర్తలు సంతోషం వ్యక్తం చేస్తూ సిపిఐ కార్యదర్శి రామకృష్ణ, డీసీ ప్రశాంతికి అభినందనలు తెలిపారు.ఈ కార్యక్రమంలో పాపిరెడ్డి కాలనీ సిపిఐ పార్టీ కార్యదర్శి కే.బి రాజు, కొండల్, లలితమ్మ, అనిత, తదితర నాయకులు పాల్గొన్నారు

# సన్నబియ్యం పథకం చాలా గొప్పది

**- కలెక్టర్ సిక్తా పట్నాయక్.**





**నర్వ ఏప్రిల్ 07 ప్రజా జ్యోతి :**

దేశంలో ఏ రాష్ట్రంలో లేని విధంగా తెలంగాణలో ప్రారంభించిన సన్న బియ్యం పథకం చాలా గొప్పదని నారాయణపేట జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్ అన్నారు. సోమవారం నారాయణపేట జిల్లా నర్వ మండల పరిధిలోని లంకాల గ్రామంలో సన్న బియ్యం పథకాన్ని స్థానిక ఎమ్మెల్యే డాక్టర్ వాకిటి శ్రీహరితో కలిసి ప్రారంభించారు. అనంతరం సన్న బియ్యం లబ్ధిదారు రేణుక ఇంట్లో సన్నబియ్యంతో వండిన భోజనం చేశారు. అంతకు ముందు ఏర్పాటు చేసిన కార్యక్రమంలో కలెక్టర్ మాట్లాడుతూ.. సన్న బియ్యం పథకం గొప్పదని, సీఎం రేవంత్ రెడ్డి పేదల ఆరోగ్యాన్ని దృష్టిలో పెట్టుకుని ఈ పథకాన్ని అమలు చేస్తున్నారని ఆమె తెలిపారు. రేషన్ కార్డుదారులందరూ ఈ పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు.

## ఎన్.ఎస్.ఎస్ వాలంటీర్లకు సన్మానం



అడ్డాకుల. ఏప్రిల్ 7 (ప్రజా జ్యోతి)

గత వారం రోజులుగా కందూరు గ్రామంలో సామాజిక, పారిశుద్య కార్యక్రమాలు చేపట్టిన పాలమూరు యూనివర్సిటీ (యూనిట్ 6) ఎన్ఎస్ఎస్ వాలంటీర్లను కందూరురామలింగేశ్వర స్వామి ఆలయం ఆధ్వర్యంలో సోమవారం ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమ ములో ఈ. ఓ రాజేశ్వర శర్మ, ప్రోగ్రాం ఆఫీసర్ చిన్నాదేవి, - దేవా దాయ శాఖ ఇన్స్పెక్టర్ వీణధరి, ఆలయ ప్రసిడెంట్ రవీందర్ శర్మ, నాగిరెడ్డి, రవీందర్ రెడ్డి, నరేందర్, సత్యనారాయణ రెడ్డి, శ్రీహరి, దామోదర్ రెడ్డి, రాములు, బుచ్చన్న, పాల్గొన్నారు.

## కందూరు ఆలయ హుండీ ఐదు లక్షల 13 వేల 368

అడ్డాకుల. ఏప్రిల్ 7 (ప్రజా జ్యోతి)



దక్షిణ కాశీగా పేరుగాంచిన కందూరు రామలింగేశ్వర స్వామి బ్రహ్మోత్సవాలను పురస్కరించు కుని ఆలయ హుండీని దేవాదాయ శాఖ ఇన్స్పెక్టర్ వీనాద్రి ఆధ్వర్యంలో సోమవారం లెక్కించారు. ఆలయ హుండీ మొత్తం కలిపి ఐదు లక్షల 13 వేల 368 రూపాయలు సమకూరినట్లు ఆలయ ఈవో రాజేశ్వర శర్మ తెలిపారు. ఈ కార్య క్రమంలో గ్రామస్తులు నాగిరెడ్డి, రవీందర్ శర్మ, దామోదర్ రెడ్డి, శ్రీహరి,నరేందర్ చారి, రాములు, సత్తిరెడ్డి, కొత్త కృష్ణయ్య, పూజారు లు, పాలమూరు యూనివర్సిటీ ఫార్మసీ విద్యార్థులు పాల్గొన్నారు.

## ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కుల పంపిణీ



అడ్డాకుల. ఏప్రిల్ 7 (ప్రజా జ్యోతి)

అడ్డాకుల మండలంలోని పెద్ద మునగాలచేడు గ్రామానికి చెందిన బాధితులకు సోమవారం ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కులను రాష్ట్ర అగ్రికల్చర్ ఫార్మర్స్ వెల్ఫేర్ కమిషన్ సభ్యురాలు మరికంటి భవాని, కాంగ్రెస్ నాయకులు పంపించేశారు. ఈ కార్యక్రమంలో కిసాన్ సెల్ జిల్లా అధ్యక్షులు కందూరు నాగిరెడ్డి, డిసిసి కార్యదర్శి గంగుల విజయ మోహన్ రెడ్డి, అడ్డాకుల మండల అధ్యక్షులు తోట శ్రీహరి, నాయకులు సంజీవరెడ్డి, వెంకట రాములు, సుదర్శన్ రెడ్డి, గ్రామస్తులు పాల్గొన్నారు.

## ప్రపంచ ఆరోగ్య దినోత్సవం సందర్భంగా రాందేవ్ రావ్ ఆస్పత్రిలో ఉచితంగా హెచ్ పి వి వ్యాక్సిన్

- ప్రతి ఒక్క తల్లి పిల్లలు ఆరోగ్యానికి అధికంగా ప్రాధన్యత ఇవ్వాలి
- డాక్టర్ ఛాయాదేవి

కూకట్ పల్లి, ఏప్రిల్ 07 (ప్రజా జ్యోతి) :



ప్రపంచ ఆరోగ్య దినోత్సవాన్ని పురస్కరించుకొని ప్రపంచ ఆరోగ్య సంస్థ హెల్తీ బేగినింగ్స్, హోప్ ఫుల్ ఫ్యూచర్స్, ఆరోగ్యాకరమైన ప్రారంభాలు, ఆశాజనకమైన భవిష్యత్తులు అనే నినాదం తో ఈ సంవత్సరం ప్రపంచ ఆరోగ్య సంస్థ వారు తల్లి పిల్లల ఆరోగ్యానికి ప్రాధాన్యత ఇస్తున్నారు. ప్రపంచ ఆరోగ్య దినోత్సవాన్ని పురస్కరించుకొని వివేకానంద నగర్ రాందేవ్రావు హాస్పటల్ వారు సోమవారం తల్లి పిల్లల వైద్య శిబిరాన్ని నిర్వహించారు. ఇందులో భాగంగా ఉ 8.30 నుండి మధ్యాహ్నం 3 గంటల వరకు గైనెకలజీ కన్సుల్టేషన్, పెడియట్రిక్ కన్సల్టెషన్, మామోగ్రఫీ ( రొమ్ము క్యాన్సర్ స్క్రీనింగ్), హెచ్ పి వి వ్యాక్సిన్ (మొదటి డోస్), జి ఆర్ బి ఎస్, పాప్ స్మియర్ పరీక్షలను ఉచితంగా నిర్వహించారు. ఈ క్యాంపు లో 60 మంది చిన్న పిల్లలకు 40 మంది పెద్దలకు హెచ్ పి వి వాక్సిన్ ఉచితంగా ఇచ్చారు. ఈ సందర్భంగా డా. ఛాయా దేవి మాట్లాడుతూ మహిళలు ఆరోగ్యం గా ఉంటే సమాజం ఆరోగ్యంగా ఉంటుంది తద్వారా ఆ కుటుంబం, దేశం సుభిక్షం గా ఉంటుందని తెలిపారు. డా.భవాని దివ్య మాట్లాడుతూ నేటి బాలలే రేపటి పౌరులు అనే నినాదం తో పిల్లలు ఆరోగ్యంగా ఉండాలని ఉచిత హెచ్ పి సి వాక్సినేషన్ ఇవ్వడం ద్వారా పిల్లలకు సర్వైకల్, ఇతర క్యాన్సర్ ని నివారించవచ్చు అని తెలిపారు. ఇలాంటి కార్యక్రమాన్ని రాందేవ్రావు హాస్పిటల్ చేయడం ఆనందం గా ఉందని హాస్పిటల్ యాజమాన్యం విక్రందేవ్రావు, మీరా రావ్, ప్రశాంత్ రెడ్డి, అపర్ణ రావ్, హాస్పిటల్ ఎండీ డా. కే కమలాకర్ తెలిపారు. వరల్డ్ హెల్త్ డే రాందేవ్ రావ్ హాస్పిటల్ లో జరగడం ఆనందం గా ఉందని తెలిపారు.

## ప్రజల దాహార్తిని తీర్చేందుకు చలి వేంద్రాలు చేవెళ్ల సిఐ భూపాల్ శ్రీధర్

- నేస్తం ఇన్సూరెన్స్ వారి సౌజన్యంతో చలివేంద్రం ఏర్పాటు


చేవెళ్ల ఏప్రిల్ 07(ప్రజా జ్యోతి):




ప్రజల దాహార్తిని తీర్చేందుకు చలివేంద్రం ఎంతగానో ఉపయోగ పడుతుందని చేవెళ్ల సీఐ భూపాల్ శ్రీధర్ అన్నారు. చేవెళ్ల మండల కేంద్రంలో నేస్తం ఇన్సూరెన్స్ వారి సౌజన్యంతో కిచ్చన్న గారి వెంకట్ రెడ్డి సోమవారం పోలీస్ స్టేషన్ ముందు చలివేంద్రాన్ని ఏర్పాటు చేశారు. సోమవారం చేవెళ్ల సీఐ భూపాల్ శ్రీధర్ చలివేంద్రాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా సీఐ మాట్లాడుతూ వేసవి కాలంలో చలివేంద్రాలు ప్రజల దాహార్తిని తీర్చడానికి ఎంతగానో ఉపయోగపడతాయన్నారు. వాహన దారులకు బాటసారులకు గ్రామీణ ప్రాంతాల నుంచి అనేక పనుల మీద ప్రజలు పట్టణానికి వచ్చినప్పుడు చలివేంద్రాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలన్నారు. ప్రజల దాహార్తిని తీర్చేందుకు చలివేంద్రం ఏర్పాటు చేసిన వెంకట్ రెడ్డిని సిఐ అభినందించారు. ఈ కార్యక్రమంలో చేవెళ్ల పిఎసిఎస్ చైర్మన్ దేవర వెంకట్ రెడ్డి, డిసిసి ఉపాధ్యక్షుడు బండారు ఆగిరెడ్డి, మాజీ సర్పంచులు వెంకటయ్య, లోంక శ్రీనివాస్ గౌడ్, నాయకులు మాణిక్యం, సాయన్న పలువురు గ్రామస్థులు తదితరులు పాల్గొన్నారు.

## మట్టిలో మాణిక్యాలను వెలికి తీసిన "విపంచి" జీవన సాఫల్య, ఉగాది పురస్కారాలు

ఎల్బీనగర్ ప్రజా జ్యోతి ప్రతినిధి



భాషా సంస్కృతిక శాఖ సౌజన్యంతో, విపంచి ఫౌండేషన్ ఆధ్వర్యంలో శ్రీ విశ్వ వాసు నామ ఉగాది పురస్కారాలు -2025, 2022, 23, 24, జీవన సాఫల్య పురస్కారాలను రవీంద్ర భారతి లోని ఆడిటోరియంలో నిర్వహించారు. విపంచి చైర్మన్ అనుముల శ్రీనివాస్ అధ్యక్షతన, ముఖ్య అతిథిగా డాక్టర్ ఏనుగు నరసింహారెడ్డి స్పెషల్ గ్రేడ్ కలెక్టర్, ఇతర ముఖ్య అతిథుల చేతుల మీదుగా అవార్డు లను ప్రధానం చేశారు. వివిధ రంగాలలో పని చేసి గుర్తింపు లేకుండా గ్రామీణ ప్రాంతాలలో సేవలను అందిస్తున్న మట్టిలో మాణిక్యాలను వెలికి తీసి వారికి అవార్డు లను అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సామాజిక, ఆరోగ్యం, విద్య, సాహిత్యం, కళలు వివిధ రంగాలలో బయటి ప్రపంచానికి తెలియని ఎందరినో "విపంచి ఫౌండేషన్" గుర్తించి అవార్డులు ఇవ్వటం ఎంతో గర్వకారణం అని అన్నారు. నేటి సమాజంలో డబ్బులు ఇచ్చి అవార్డులు కొనుక్కునే వారు ఉన్నారని, ఈ అవార్డుల ఎంపికలో వీరి నైపుణ్యాన్ని చూస్తేనే తెలిసిపోతుందని గుర్తు చేశారు. అవార్డు గ్రహీతలు వారి మనోగతలను తెలియజేశారు. ఎక్కడో మారుమూల పల్లెల్లో ఉన్న మా సేవలను గుర్తించి ఈ అవార్డులు అందజేసిన విపంచి ఫౌండేషన్ నిర్వాహకులు అడుగుల శ్రీనివాస్, వారి మిత్ర బృందానికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. జీవన సాఫల్య పురస్కార గ్రహీతలు : ప్రొఫెసర్ ఎన్ లక్ష్మణరావు, హైదరాబాద్ (2022), కూర రఘువీర్, హైదరాబాద్ (2023), గాదె వినోద్ రెడ్డి, నల్గొండ జిల్లా (2024) ఉగాది పురస్కార గ్రహీతలు (2022): పోలోజు రాజు గాయకులు యాదాద్రి భువనగిరి జిల్లా, సామల పణికుమార్, సాహిత్యం నల్లగొండ జిల్లా, ఎండి ఫర్హాత్ సామాజికం (ప్రజారోగ్య కోవిడ్ 19 వారియర్) యాదాద్రి భువనగిరి జిల్లా, గడ్డం సత్యనారాయణ సామాజికం (గ్రామీణ గ్రంథాలయ సేవ) సూర్యాపేట జిల్లా, శ్రీపాద శ్రీనివాస్ సాహిత్యం రంగారెడ్డి జిల్లా (2023): రామోజీ పాండు రంగా చారి జానపద గాయకులు రంగారెడ్డి జిల్లా, డాక్టర్ నర్ర ప్రవీణ్ రెడ్డి సాహిత్యం నల్లగొండ జిల్లా, చిట్టిపోలు వెంకటేశం యక్షగానం, యాదాద్రి భువనగిరి జిల్లా, మంద అనిల్ సామాజికం, గ్రంథాలయ స్థాపన, పెద్దపల్లి జిల్లా, అంతటి సదానందం సాహిత్యం నల్లగొండ జిల్లా, (2024): డాక్టర్ కళ్యాణ చక్రవర్తి సామాజికం, (ప్రజా ఆరోగ్యం) నల్గొండ జిల్లా, సర్దార్ బహదూర్ సింగ్ సాహిత్యం నల్గొండ జిల్లా, కొండపి వెంకట గణేష్ బాబు సామాజికం, విశాఖపట్నం జిల్లా, గంట రామ్మోహన్ రెడ్డి సామాజికం (గ్రామీణ గ్రంథాలయ స్థాపన) కడప జిల్లా, శ్రీయాన్ శ్రీరంగం బాలల కార్టూనిస్ట్ హైదరాబాద్ జిల్లాల వారిని ప్రశంసా పత్రం, మెమొంటో, శాలువాలతో సత్కరించారు. ఈ సందర్భంగా విపంచి చైర్మన్ అనుముల శ్రీనివాసు మాట్లాడుతూ అవార్డుల కార్యక్రమానికి మేము పిలువగానే విచ్చేసిన ముఖ్య అతిథులు, అవార్డు గ్రహీతలు, భాషా సంస్కృతిక సంస్థకు, అభిమానులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సినీ గేయ రచయిత అభినయ శ్రీనివాస్, తెలంగాణ ఉద్యమకారుడు దరువు అంజన్న, సాహిత్య అకాడమీ కార్యదర్శి నామోజు బాలా చారి, వివిధ రంగాల అవార్డు గ్రహీతలు, నిర్వాహకులు విపంచి ఫౌండేషన్ సభ్యులు, అభిమానులు, తదితరులు పాల్గొన్నారు.

# భవన నిర్మాణ కార్మికుల మహాసభలను జయప్రదం చేయండి

– ఏఐటీయూసీ రాష్ట్ర కౌన్సిల్ సభ్యుడు కే రామస్వామి
– చేవెళ్ల మున్సిపాలిటీ కేంద్రంలోని లేబర్ అడ్డ దగ్గర కరపత్రం విడుదల



చేవెళ్ల ఏప్రిల్ 07(ప్రజా జ్యోతి):

తెలంగాణ రాష్ట్ర భవన నిర్మాణ కార్మికుల యూనియన్ 4 వ మహాసభలను జయప్రదం చేయాలని ఏఐటీయూసీ రాష్ట్ర కౌన్సిల్ సభ్యుడు కే రామస్వామి అన్నారు. సోమవారం చేవెళ్ల మున్సిపాల్ కేంద్రంలోని లేబర్ అడ్డా దగ్గర ఏప్రిల్ 21, 22 వ తేదీలలో శంషాబాద్ పట్టణ కేంద్రంలో జరిగే మహాసభల కరపత్రాలను ఏఐటీయూసీ జిల్లా కార్యదర్శి వడ్ల సత్యనారాయణ అధ్యక్షతన ఎఐటియుసి రాష్ట్ర కౌన్సిల్ సభ్యుడు కే రామస్వామి హాజరైకార్మికులతో కలిసి కరపత్రాలను విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భారత దేశంలో నిర్మాణ రంగం చాలా కీలకమైనది అని ఈ రంగంలో దేశవ్యాప్తంగా 10 కోట్లకు పైగా కార్మికులు పనిచేస్తున్నారని భవన నిర్మాణ రంగంలో పనిచేస్తున్న కార్మికులకు సమగ్రమైన సంక్షేమ బోర్డును ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. రాష్ట్రంలో గత ఆరు సంవత్సరాలుగా సంక్షేమ బోర్డుకు పాలక వర్గం లేకుండా కార్మిక శాఖ అధికారులతో చట్టానికి విరుద్ధంగా నడుసు _ందని మండిపడ్డారు. ఈ రంగంలో పని చేసే కార్మికుల్ని సంక్షేమ బోర్డు లో సభ్యులుగా నమోదు చేసి వారికి అన్ని విధాల సహాయ సహకారాలు అందించాలని 60 సంవత్సరాలు దాటిన కార్మికులకు పెన్షన్ తో సహా అడ్డాల దగ్గర ఐదు రూపాయలకే భోజనం మొబైల్ టాయిలెట్స్ షెడ్డులు నిర్మించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈనెల 21వ తేదీన శంషాబాద్ పట్టణ కేంద్రంలో భారీ ప్రదర్శన ,బహిరంగ సభ ఉంటుం దని ఈ బహిరంగ సభకు భవన నిర్మాణ రంగ కార్మికుల అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఏఐకేఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు ఎం ప్రభు లింగం, మండల పార్టీ కార్యదర్శి ఏం సత్తిరెడ్డి, మండల అధ్యక్షుడు శివ, ఏఐటీయూసీ జిల్లా కౌన్సిల్ సభ్యురాలు వడ్ల మంజుల, బి ఓ సి జిల్లా కార్యవర్గ సభ్యులు శ్రీను, రామచందర్ మరియు కార్మికులు పాల్గొన్నారు.

## పేదల అభివృద్ధే కాంగ్రెస్ ధ్యేయం నిరుపేదలు కడుపు నిండా తినాలనే సన్న బియ్యం పంపిణీ



– ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి.



నర్వ ఏప్రిల్ 07 ప్రజా జ్యోతి :

పేదల అభివృద్ధే కాంగ్రెస్ ప్రభుత్వ ధ్యేయమని మక్తల్ ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి అన్నారు.నిరుపేదలు కడుపు నిండా తినాలనే ఉద్దేశంతో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రేషన్ దుకాణాల ద్వారా సన్నబియ్యం అందిం చేందుకు శ్రీకారం చుట్టా రన్నారు.సన్న బియ్యం పంపిణీ కార్యక్రమంలో భాగంగా సోమవారం నర్వ మండల పరిధిలోని లంకాల గ్రామంలో జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్ తో పాటు కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు చెన్నయ్య సాగర్ ఆధ్వర్యంలో లబ్ధిదారులకు పంపిణీ చేశారు.లబ్ధిదారు రేణుక ఇంట్లో సన్నబియ్యంతో వండిన భోజనాన్ని ఎమ్మెల్యే,కలెక్టర్ తో పాటు అధికారులు కలిసి భుజించారు. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ స్థానిక ఎమ్మెల్యే డాక్టర్ వాకిటి శ్రీహరి మాట్లాడుతూ ప్రజా ప్రభుత్వం ఏర్పడి 16 నెలలు అయిందని, అయితే ప్రభుత్వం ఇచ్చిన వాగ్దానాలు మాత్రమే కాకుండా, ఇవ్వని హామీలను సైతం అమలు చేస్తున్నదని, ఉచిత బస్సు, 500 రూపాయల కే ఎల్పీజీ కనెక్షన్, గృహజ్యోతి, రైతు భరోసా,రైతు భీమా, రుణమాఫీ వంటి పథకాలను అమలు చేస్తున్నామని,త్వరలోనే రాజీవ్ యువశక్తి పథకం కింద నిరుద్యోగ ఎస్సీ,ఎస్టీ,బీసీ, మైనార్టీ యువతకు స్వయం ఉపాధి కింద నాలుగు లక్షల రూపాయల వరకు ఆర్థిక సహాయం ఇవ్వనున్నమన్నారు.నిజమైన తెలంగాణ పేదవాడు కలల కన్న తెలంగాణ ఇదేనని ఆయన తెలిపారు.లంకల గ్రామానికి ఇందిరమ్మ ఇండ్ల పథకం కింద 40 నుండి 50 ఇండ్లు మంజూరు చేసి కట్టిస్తానన్నారు.పార్టీలకు అతీతంగా నిజమైన లబ్ధిదారులు ఇండ్లు నిర్మించుకునేందుకు ముందుకు రావాలన్నారు.అంతకు ముందు గ్రామంలో రూ.20 లక్షల నిధులతో చేపట్టే సీసీ రోడ్డు నిర్మాణ పనులను, అంగన్ వాడీ భవన నిర్మాణ పనులను కలెక్టర్, ఎమ్మెల్యే పూజలు నిర్వహించి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో తహసిల్దార్ మల్లారెడ్డి,ఎంపీడీఓ శ్రీనివాస్,నర్వ మండల ప్రత్యేక అధికారి హీర్యా నాయక్ ఇతర శాఖల అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## రాజీవ్ యువ వికాసం, ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ ప్రక్రియ వేగవంతం చేయాలి

– జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్



మెదక్ (ప్రజాజ్యోతి), 07 ఏప్రిల్

రాజీవ్ యువ వికాసం, ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ ప్రక్రియ వేగవంతం చేయాలని కలెక్టర్ రాహుల్ రాజ్ టెలికాన్ కాన్ఫరెన్స్ ద్వారా అధికారులు ఆదేశించారు. సోమవారం సమీకృత కలెక్టరేట్ కార్యాలయం నుండి మున్సిపల్ కమిషనర్లు ఎంపీడీవోలతో ఇందిరమ్మ ఇండ్లు, రాజీవ్ వికాసం పై అదనపు కలెక్టర్ నగేష్ కలిసి టెలి కాన్ఫరెన్స్ నిర్వహించి రాజీవ్ యువ వికాసం, ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ ప్రక్రియ లక్ష్యాలను అడిగి తెలుసుకున్నారు. ప్రభుత్వ అభివృద్ధి సంక్షేమ పథకాలు ప్రజలకు చేరువ చేసే దిశగా ప్రభుత్వం కృషి చేస్తుందని ఈ ప్రక్రియలో భాగంగా అర్హులైన లబ్ధిదారులకు లబ్ధి చేకూర్చడమే లక్ష్యంగా పనిచేయాలని చెప్పారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్, ఎంపీడీవోలు, తదితరులు పాల్గొన్నారు.

## కేతకి నూతన చైర్మన్‌కు ఆశీస్సులు

– దేవాలయ అభివృద్ధికి కృషి చేయండి



జహీరాబాద్, ఏప్రిల్ 07( ప్రజా జ్యోతి న్యూస్ )

సంగారెడ్డి ఝరాసంగం కేతకి సంగమేశ్వర స్వామి దేవాలయానికి నూతన చైర్మన్, ధర్మకర్తలుగా ఎన్నికైన చంద్రశేఖర్‌గా ధర్మకర్తలను మహా మండలేశ్వర పీఠం, బర్దిపూర్ దత్తగిరి మహారాజ్ ఆశ్రమ పీఠాధి పతి శ్రీశ్రీశ్రీ 1008 డాక్టర్, మహంత్ సిద్దేశ్వరానందగిరి మహారాజ్, ధనశ్రీ మఠాధిపతి, వీరేశ్వర శివా చార్య మహా స్వామీజీ నూతనంగా ఎంపికైన వారిని సన్మానించి ఆశీర్వదించారు. దేవాల యాల అభివృద్ధికి కృషి చేయాలని, సనాతన ధర్మం, హిందూ సాంప్రదాయాల పై ధార్మిక కార్యక్రమాలు ఏర్పాటు చేయాలని సూచించారు. అంతకుముందు ఆలయ అర్చకులు వారిని ఆలయ రాజగోపురం వద్ద పూర్ణకుంభంతో మంగళ వాయిద్యాలతో ఘనంగా స్వాగతం వారిని కార్యనిర్వ హణాధికారి శివ రుద్రప్ప అర్చకులు సన్మానించారు.

## పేదోళ్ల కడుపు నింపడమే ప్రభుత్వ లక్ష్యం



కొల్చారం ఏప్రిల్ 04 ( ప్రజాజ్యోతి):

పేదోళ్ల కడుపునింపడమే ప్రభుత్వ లక్ష్యం అని పంచాయతీ కార్యదర్శి పనింద్ర కృష్ణ అన్నారు. సోమవారం నాడు మండల పరిధిలో ని అప్పాజీ పల్లిలో సన్నబియ్యం పథకం నాయకులతో కలిసి ప్రారంభించారు. అనంతరం మాట్లాడారు. ప్రతి ఒక్క లబ్ధి దారులు ఈ సన్న బియ్యాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో నాయకులు గజినీ వెంకట్ గౌడ్, డీలర్ దన్ రాజ్, పహాడ్, నాగరాజు గౌడ్, మల్లేష్, అంజగౌడ్ తదితరులు ఉన్నారు.

## శ్రీరామ్ మందిర్ ఆలయంలో ప్రత్యేక పూజలు

తెలంగాణ రాష్ట్ర సెట్విన్ కార్పొరేషన్ చైర్మన్ యస్.గిరిధర్ రెడ్డి

జహీరాబాద్, ఏప్రిల్ 07( ప్రజా జ్యోతి న్యూస్ )



పట్టణంలో గల వార్డ్ నెంబర్ 16 సోమ వారం శ్రీరామ్ మంది ర్ ఆలయంలో శ్రీ సీతా రాముల స్వామి వారికి తెలంగాణ రాష్ట్ర సెట్విన్ కార్పొరేషన్ చైర్మన్ యస్.గిరిధర్ రెడ్డి ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం ఆలయ అర్చకులు శాలువాతో వారిని సన్మానిం చారు. ఈ కార్యక్రమంలో జహీరాబాద్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు పి.నర్సింహారెడ్డి, సత్వార్ సొసైటి చైర్మన్ చంద్రశేఖర్ రెడ్డి, అసెంబ్లీ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు పి. నాగిరెడ్డి, రాష్ట్ర యూత్ కాంగ్రెస్ కార్యదర్శి హర్షవర్ధన్ రెడ్డి, డా.చంద్రశేఖర్, బి.మల్లికార్జున్, శివాజీ సేన నాయకులు వంశీకృష్ణ గోద్కే, శ్రీనివాస్ అర్చకులు, భక్తులు మరియు తదితరులు పాల్గొన్నారు.

## కొడిపల్లి ఘనంగా బండ్ల ఊరేగింపు



కొడిపల్లి ప్రజా జ్యోతి ఏప్రిల్ 7

మండల కేంద్రమైన కొడిపల్లిలో శ్రీ అభయ రామాలయం బ్రహ్మోత్సవాలు భాగంగా సోమవారం రోజున పూజారి ఫణీంద్ర శర్మ ఆధ్వర్యంలో సత్యనారాయణ స్వామి పూజలు నిర్వహించారు అనంతరం సాయంత్రం అంగరంగ వైభవంగా ముస్తాబ్ చేసిన బండ్లు, ఇతర వాహనాలు పూజా కార్యక్రమం నిర్వహించి ఆలయం చుట్టూ ప్రదక్షిణాలు చేశారు అభయ రామాలయం నుండి గ్రామ ప్రధాన వీధుల గుండా జై శ్రీరామ్ జైశ్రీరామ్ భజన చేస్తూ చావా నిర్వహించారు గ్రామ పెద్దలు యువకులు భజన మండలి ఏర్పాట్లు చేశారు ఈ కార్యక్రమంలో డాక్టర్ పురుషోత్తం శ్రీనివాస్ గుప్తా లక్ష్మణ్ జగన్ చంద్రం ఎల్లం శెట్టయ్య గ్రామ పెద్దలు యువకులు తదితరులు పాల్గొన్నారు.

## సిరిగాయపల్లి గ్రామంలో సన్నబియ్యం కార్యక్రమం ప్రారంభించిన కాంగ్రెస్ నాయకులు

- పరిగి ఎమ్మెల్యే రామ్మోహన్ రెడ్డికి ప్రత్యేక ధన్యవాదాలు



పూడూర్, 07 ( ప్రజా జ్యోతి) :

పూడూరు మండల కేంద్రంలోని సిరిగాయపల్లి గ్రామంలో పరిగి ఎమ్మెల్యే రామ్మోహన్ రెడ్డి ఆదేశాలు మేరకు రేషన్ దుకాణంలో సన్న బియ్యం పంపిణీ కార్యక్రమాన్ని పూడూర్ మండల్ కాంగ్రెస్ పార్టీ నాయకులు ప్రారంభించడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సన్నబియ్యం పంపిణీ కార్యక్రమం పేదలకు వరం లాంటిది అని గతంలో పెద్ద పెద్దోళ్ళు మాత్రమే సన్న బియ్యం తినేవాళ్లు కానీ కాంగ్రెస్ పార్టీ తీసుకొచ్చినటువంటి రేషన్ దుకాణాల్లో మార్పు పేదల జీవితాల్లో పెను మార్పుగా మారింది అని అన్నారు. ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఈ సన్నబియ్యం కార్యక్రమం ప్రతి గ్రామంలో ప్రజలు ఎంతో సంతోషాన్ని వ్యక్తపరుస్తున్నారని అన్నారు. అలాగే కాంగ్రెస్ ప్రభుత్వానికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి ఎమ్మెల్యే రామ్మోహన్ రెడ్డికి ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలియ జేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా, మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు, రేషన్ డీలర్ గ్రామ ప్రజలు పాల్గొనడం జరిగింది.

## శ్రీ కేతకీ సంగమేశ్వర దేవస్థానం చైర్మన్ గా అప్పగారి.శేఖర్ పాటిల్ ప్రమాణ స్వీకారం

- కేతకీ సంగమేశ్వర దేవస్థానం నూతన పాలక మండలి ప్రమాణ స్వీకారోత్సవం
- నూతన చైర్మన్ - పాలక మండలి సభ్యులకు శుభాకాంక్షలు తెలిపిన
- తెలంగాణ రాష్ట్ర సెట్విన్ కార్పొరేషన్ చైర్మన్ యన్.గిరిధర్ రెడ్డి



జహీరాబాద్, ఏప్రిల్ 07( ప్రజా జ్యోతి న్యూస్ )

నియోజకవర్గం ఝరాసంగం గ్రా. మం. శ్రీ కేతకీ సంగమేశ్వర దేవస్థానం ఆలయంలో సోమవారం రోజున శ్రీ సంగమేశ్వర స్వామి వారికి తెలంగాణ రాష్ట్ర సెట్విన్ కార్పొరేషన్ చైర్మన్ యన్.గిరిధర్ రెడ్డి ప్రత్యేక పూజలు నిర్వహించి స్వామి వారికీ పాలభి శేకం నిర్వ హించారు.ముందుగా ఆలయ అర్చకులు పూర్ణకుంభంతో ఘన స్వాగతం పలికారు. అనంతరం శ్రీ కేతకీ సంగమేశ్వర స్వామి దేవస్థానం నూతన పాలక మండలి చైర్మన్.అప్పగారి.శేఖర్ పాటిల్ మరియు కమిటీ సభ్యుల ప్రమాణ స్వీకారోత్సవం సందర్భంగా చైర్మన్ మరియు కమిటీ సభ్యులకు కృతజ్ఞతలు తెలిపి శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపిన తెలంగాణ రాష్ట్ర సెట్విన్ చైర్మన్ యన్.గిరిధర్ రెడ్డి ఈకార్యక్రమంలో ఝరాసంగం మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు హన్మంత్ రావు పాటిల్, జహీరాబాద్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు పి.నర్సింహారెడ్డి,మాజీ మున్సిపల్ చైర్మన్ మంకాల్ సుభాష్ గారు,సత్వార్ సొసైటి చైర్మన్ చంద్రశేఖర్ రెడ్డి, అసెంబ్లీ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు పి.నాగిరెడ్డి, జిల్లా యూత్ మాజీ అధ్యక్షుడు ఉదయ్ శంకర్ పాటిల్, రాష్ట్ర యూత్ కాంగ్రెస్ కార్యదర్శి హర్షవర్ధన్ రెడ్డి, బి.మల్లి కార్జున్, ఝరాసంఘం మండల కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, ఆలయం ఈవో - అర్చకులు మరియు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## బిజెపి మతాల పేరిట పరిపాలిస్తుంది రాజ్యాంగ రక్షణే ఏఐసీసీ లక్ష్యం.!

- జహీరాబాద్ పార్లమెంట్ సభ్యులు సురేష్ కుమార్ షెట్కార్,
- నారాయణఖేడ్ శాసనసభ్యులు డాక్టర్ పట్లోళ్ల సంజీవరెడ్డి.



నారాయణఖేడ్:

బిజెపి పార్టీ మతాలను రెచ్చగొడుతూ పరిపాలిస్తుందని, కాంగ్రెస్ పార్టీ రాజ్యాంగం రక్షణ ధ్యేయంగా పనిచేస్తుందని జహీరాబాద్ పార్లమెంట్ సభ్యులు సురేష్ కుమార్ షెట్కర్, నారాయణఖేడ్ శాసనసభ్యులు సంజీవరెడ్డి అన్నారు. ఏఐసీసీ ఆదేశాల మేరకు అత్యంత ప్రతిష్టాత్మకంగా దేశవ్యాప్తంగా తీసుకున్న జై బాపు జై భీమ్ జై సంవిధాన్ అభియాన్ కార్యక్రమంలో భాగంగా సోమవారం నారాయణఖేడ్ మండల పరిధిలోని పైడిపల్లి గ్రామంలో నిర్వహించిన జై బాబు జై భీమ్ జై సంవిధాన్ కార్యక్రమంలో పాల్గొన్న ముఖ్య అతిథిగా పాల్గొన్న జహీరాబాద్ పార్లమెంట్ సభ్యులు సురేష్ కుమార్ షెట్కర్, నారాయణఖేడ్ శాసన సభ్యులు డాక్టర్ పట్లోళ్ల సంజీవరెడ్డి, ముందుగా డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాలవేసి కార్యక్రమాన్ని మొదలుపెట్టారు. అనంతరం వారు మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ అంటే అన్ని వర్గాలకు అన్ని కులాలకు చెందిన పార్టీ అని అన్ని వర్గాలకు సమన్యాయం చేసే పార్టీ కాంగ్రెస్ పార్టీ అని అన్నారు ఈ కార్యక్రమం ముఖ్య ఉద్దేశం ఏంటంటే భారత రాజ్యాంగ పరిరక్షణకై మరియు స్వతంత్ర సమర యోధులు మహాత్మా గాంధీ లాంటి వారిపై బిజెపి ప్రభుత్వం చేస్తున్న కుట్రలను తిప్పి కొట్టి ఆ మహాత్ముల యొక్క ప్రతిష్టలను దెబ్బతీయాలని చూస్తున్న బిజెపి సర్కార్ కు బుద్ధి చెప్పాలని ఈ కార్యక్రమం ముఖ్య ఉద్దేశం అని అన్నారు. పార్లమెంట్ సాక్షిగా కేంద్ర హోం మంత్రి అయిన అమిత్ షా డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ పై మరియు వారు రచించిన రాజ్యాంగంపై చేసిన ఆరోపణల దృష్ట్యా మనందరం అర్థం చేసుకోవాలి బిజెపి సర్కార్ రాజ్యాంగం పై చేసిన ఆరోపణలను ప్రజలందరూ అర్థం చేసుకోవాలని అన్నారు. పేదవాడి కడుపు నింపాలని ఇప్పుడున్న సమాజంలో ఒక గొప్ప వాడే సన్న బియ్యం తినే పరిస్థితుల్లో ఉంది కానీ మా కాంగ్రెస్ ప్రభుత్వం ఇట్టి విషయాన్ని గమనించి ఒక ఉన్నవాడే కాకుండా ఒక పేదవాడు కూడా ప్రతి ఒక్కరు సన్న బియ్యం తినాలని ఉద్దేశంతో ప్రతి ఒక్కరికి ఆరు కిలోల చొప్పున సన్నబియ్యాన్ని పంపిణీ చేస్తున్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో నారాయణఖేడ్ నియోజిక వర్గం ఎస్సీ సెల్ అధ్యక్షులు సాయిలు,తాహెర్ మండల అధ్యక్షులు,రమేష్ చౌహాన్, జగదీష్, రాజు వినోద్ పాటిల్, పండరి రెడ్డి, లక్ష్మి మాజీ సర్పంచ్, సంగమేష్ ముదిరాజ్ మరియు గ్రామ పెద్దలు గ్రామ యువకులు గ్రామ ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## ఇంటర్మీడియట్ పేపర్ వాల్యూవేషన్ సెంటర్ పరిశీలించిన కలెక్టర్ రాహుల్ రాజ్

మెదక్ (ప్రజాజ్యోతి), 07 ఏప్రిల్




మెదక్ జిల్లా కేంద్రంలో బాలుర జూనియర్ కళాశాలలో ఇంటర్మీడియట్ పరీక్షలకు సంబంధించిన జవాబు పత్రాల మూల్యాంకన ప్రక్రియను సోమవారం జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ పర్యవేక్షించారు. వాల్యూషన్ సెంటర్లో మౌలిక వసతులు గురించి సెంటర్ ఇంచార్జ్ వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ మెదక్ జిల్లా కేంద్రాల్లో బాలుర జూనియర్ కాలేజ్ నందు మార్చి-06 నుండి ప్రారంభమై 07 ఏప్రిల్, 2025 ఇంటర్మీడియట్ పరీక్షలకు సంబంధం చిన జవాబు పత్రాల మూల్యాంకన ప్రక్రియ ముగిసింది అన్నారు. ఈ సెంటర్లో రీకౌంటింగ్ రీవాల్యుయేషన్ ప్రక్రియ నడుస్తుందని తెలిపారు. సుమారు 690 మంది అధ్యాపకులు మూల్యాంకన ప్రక్రియలో పాల్గొని దాదాపు 01 లక్ష 87 వేల జవాబు పత్రాలు మూల్యాంకనం చేశారని ఒక్కో అధ్యాపకుడు రోజుకు 30 జవాబు పత్రాలను మూల్యాంకనం చేశారని వివరించారు. ఆర్థిక శాస్త్రం సంబంధించిన సబ్జెక్టుతో వాల్యు యేషన్ ప్రక్రియ ముగిసిందని రీకౌంటింగ్ రీవాల్యుయేషన్ ప్రక్రియ నడుస్తుందన్నారు. త్వరలో ఫలితాలను విడుదల చేసేందుకు బోర్డు సన్నాహాలు చేస్తోంది. అని వివరించారు. మెదక్ జిల్లాలో ఇంటర్మీడియట్ పేపర్ వాల్యుయేషన్ సెంటర్ తీసుకురావడానికి జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ చేసిన కృషి మరువలేనిదని వారు స్పష్టం చేశారు. ఈ కార్యక్రమం లో జిల్లా ఇంటర్మీడియట్ అధికారి మాధవి, కోడింగ్ ఆఫీసర్ శేషాచారి, అసిస్టెంట్ కోడింగ్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# వైభవంగా జుంటుపల్లి రామస్వామి దేవాలయంలో పెరుగు బసంతోత్సవం

ఎప్రిల్ 07యాలాల ప్రజా జ్యోతి

యాలాల్ మండల జుంటుపల్లి శ్రీసీతారామచంద్రస్వామి దేవాలయంలో శ్రీరామనవమి ఉత్సవాలలో భాగంగా సోమవారం దేవాలయ ఆవరణలో పెరుగు బసంతోత్సవ కార్యక్రమాన్ని అంగరంగ వైభవంగా నిర్వహించారు. దేవాలయ చైర్మన్ శ్యాంసుందర్ రావు,ఫ్యామిలీ ఫౌండర్ సభ్యులు ఆలయ మేనేజర్ రాజేందర్ రెడ్డి ఆధ్వర్యంలో శ్రీరామ చంద్ర మూర్తి ఉస్తావావిగ్రహాలను శేష వాహనంపై ఊరేగింపు నిర్వహించి పెరుగు బసంతోత్సవం కార్యక్రమాన్ని నిర్వహించారు. అదేవిధంగా రాత్రి ఘనంగా రథోత్సవం ఘనంగా నిర్వహించారు. తాండూరు రూరల్ సీఐ నగేష్, యాలాల ఎస్ఐ ఆధ్వర్యంలో బందబస్తు ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. బసంతోత్సవం పెరుగు కుండ కోసం భక్తులు గ్రామ ప్రజలు పాల్గొన్నారు. ఈ కుండలో పెరుగుతో పాటు కుండలో చిన్న చిన్న ముక్కలు చేసి ఆలయ ప్రధాన అర్చకులు



వరదరాజ్ జోషి,భక్తులపై వేయగా వారు అవి దొరికిన వారు అదృష్టంగా భావిస్తారు. ఆ ప్రసాదాన్ని ఇంట్లో పెట్టుకోవడం వల్ల నవధాన్యాలు ఆహార ధాన్యాలు కోదువ ఉండదని ప్రజల నమ్మకం. మరోవైపు దేవాలయ సమీపంలో ఉన్న చెరువులో ఉత్సవ విగ్రహాలకు యధావిధిగా దేవాలయంకు విగ్రహాలను చేర్చారు.

# అక్రమ ఇసుక రవాణాను అధికారులు వెంటనే అరికట్టాలి

బొంరాస్ పేట్ ఏప్రిల్ 7 ప్రజాజ్యోతి:

బొంరాస్ పేట మండలంలో అక్రమ ఇసుక వ్యాపారాన్ని వెంటనే అరికట్టాలని, అక్రమ ఇసుక వ్యాపారాన్నికి సహకరిస్తున్న అధికారులపై కఠిన చర్యలు తీసుకోవాలని సోమవారం రోజు వివిధ ప్రజా సంఘాలు వ్యవసాయ కార్మిక సంఘం –సిఐటియు, అంబేద్కర్ సంఘం, ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీ హక్కుల పోరాట సంఘం – మైనారిటీ హక్కుల పోరాట సమితి. ప్రజాసంఘాల ఆధ్వర్యంలో బొంరాస్ పేట్ తహసీల్దార్ గారికి వినతి పత్రం ఇవ్వడం జరిగింది. ఎం.వెంకటయ్య, వాహబ్, బుస్స చంద్రయ్య, కొత్తూరు చెంద్రయ్య మాట్లాడుతూ.. బొంరాస్ పేట్ మండలంలో గత కొన్ని నెలలుగా అక్రమ ఇసుక మైనింగ్ వ్యాపారము విచ్చలవిడిగా కొనసాగుతుందని సంబంధిత అధికారులు అట్టి ఇసుక అక్రమాలను చూసి చూడనట్లుగా వ్యవహరిస్తున్నారని దురదృష్టకరమన్నారు. ఈ ఇసుక వ్యాపారము పోలీస్, కొంతమంది రెవిన్యూ అధికారుల కనుసన్నుల్లో నడుస్తుందని వారు ఆరోపించారు, కొడంగల్ లో అభివృద్ధి పేరుతో తాసిల్దార్ గారి దగ్గర రెండు ట్రాక్టర్ల లేదా టిప్పర్స్ పర్మిషన్ టోకన్స్ తీసుకొని 100 ట్రాక్టర్ల లేదా టిప్పర్స్ అక్రమంగా అమ్ముకుంటున్నారని అన్నారు. అక్రమ ఇసుక వ్యాపారాన్ని నియంత్రించవలసినటువంటి ఎస్ఐ, మైనింగ్ మరియు కింది స్థాయి రెవెన్యూ అధికారులు అక్రమాలకులతో కుమ్మక్కై చూసి చూడనట్లు వ్యవరించడం దుర్మార్గం అన్నారు. అక్రమ ఇసుక వ్యాపారం వల్ల భూగర్భ జలాలు అంతరించిపోవడం,వరదలు రావడం, సారవంతమైన నేలలు పాడవడం, పర్యావరణ దెబ్బతినడం వంటి అనార్థాలు జరుగుతున్న వాటన్నిటినీ కాపాడవాసిన అధికారులు కాసులకు కక్కుర్తిపడి అక్రమాలకు అండగా నిలుస్తున్నారని విమర్శించారు. ప్రతిరోజు అనేక ట్రాక్టర్లు ట్రిప్పర్లు అక్రమంగా పోలీస్ స్టేషన్, రెవెన్యూ కార్యాలయాల ముందు నుంచి సరఫరా చేస్తుంటే పట్టించుకోవడంలేదని అన్నారు. ఇలా నియంత్రించవలసిన అధికారులే అక్రమార్కులకు కొమ్ము కాస్తే భవిష్యత్తులో పోరాటం తప్పదన్నారు. ఇప్పటికైనా ఈ అక్రమ ఇసుక వ్యాపారంపై జిల్లా కలెక్టర్ జిల్లా ఎస్పీ పూర్తిస్థాయి విచారణ జరిపి బాధ్యులపై చర్యలు తీసుకోవాలని వారు ప్రభుత్వం డిమాండ్ చేశారు. లేనియెడల బొంరాస్పేట్ తాసిల్దార్ కార్యాలయం ముందు ప్రజాసంఘాల ఆధ్వర్యంలో ముట్టడి స్తామని హెచ్చరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో నాయకులు లక్ష్మయ్య, సుభాష్, ముస్తఫా, అనంతయ్య, రత్నం, మల్లప్ప, బలప్ప తులజానాయక్, నరేందర్, వెంకటయ్య, నర్సింహా తదితరులు పాల్గొన్నారు.

# ప్రతి గ్రామంలో జై బాపు, జై భీమ్,జై సంవిధాన్ కార్యక్రమాలు నిర్వహించాలి

**– పూడూర్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సురేందర్**

పూడూర్, ఏప్రిల్ 7 (ప్రజా జ్యోతి) :

పూడూర్ మండల కేంద్రంలోని మండల కాంగ్రెస్ పార్టీ కమిటీ ఆధ్వర్యంలో పరిగి ఎమ్మెల్యే ఆదేశాల అనుసారం సిరికాయ పల్లి, కీరవెల్లి, దేవుని గూడ, సోమన్గుర్తి, గ్రామాలలో జై బాపు, జై భీమ్, జై సంవిధాన్ కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా పూడూరు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మాట్లాడుతూ ప్రతి గ్రామంలో ఇలాంటి కార్యక్రమాలు చేసి ప్రతి ఇంటికి తెలియజేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సురేందర్ ముదిరాజ్, డిసిసి ఉపాధ్యక్షులు కడుమూర్ ఆనందం, జిల్లా కాంగ్రెస్ పార్టీ యువజన అధ్యక్షులు సతీష్ రెడ్డి, డిసిసి కార్యదర్శులు పెంటయ్య, శ్రీనివాస్ ,వర్కింగ్ ప్రెసిడెంట్ భాస్కర్, గ్రామ అధ్యక్షులు జగన్ రెడ్డి, కాటంరాం చందర్ ,నారాయణ, రఘురాం రెడ్డి ,దాసు ,ఇబ్రహీం, విశ్వనాథం



సుభాన్ రెడ్డి, చిన్న నారాయణ ,దశరథ్, రాజు, యువజన సభ్యులు సురేందర్, మోహిన్‌పాషా, సద్దాం, శివ, ఆంజనేయులు, ప్రేమ్, కద్దు, కాంగ్రెస్ కార్యకర్తలు నాయకులు పాల్గొన్నారు.

# కాలం మారిన కూడా వీధి నాటక రీతి నేటికి ఆకట్టుకుంటుంది

బొంరాస్ పేట ఏప్రిల్ 7 ప్రజా జ్యోతి:



బొంరాస్ పెట్ మండల పరిధిలోని మెట్ల కుంట గ్రామంలో శ్రీ పోతులూరి వీరబ్రహ్మేంద్రం వారి వీధి నాటకం గత వారం పది రోజుల నుండి నిర్వహించారు అయితే ఆదివారం రాత్రి ముగింపు పడింది. నేటికీ ఈ ఆధునిక యుగంలో వీధి నాటకాలకు ప్రజలు ఎంతగానో ఆదరించడం జరుగుతుంది. కాలం మారుతున్న సాంకేతిక మార్పులు వస్తున్న అదే పురాతన పద్ధతులను అవలంబిస్తూ అనేక గ్రామాలలో నేటికీ నిర్వహిస్తుంటారు. టెక్నాలజీ ఎంతగానో అభివృద్ధి చెందినప్పటికీ, దానికి అలవాటు పడ్డ నేటితరం కూడా వీధి నాటకాలలో వాడే హార్మోనియం, తబలా,మైక్ సెట్ ,లైటింగ్స్, దుస్తు(కాస్ట్యూమ్స్),ముఖ(ఫేస్ మేకప్)అలంకరణ, దర్శకత్వ ధోరణి (నాటక పంతులు) బృందావని నేటికి అంతగానో ఆకట్టుకుంటున్నాయి. పాత్రధారులు తమ పాత్రలకు న్యాయం చేయడానికి ఎన్నోసార్లు సాధనాలు చేసి ప్రేక్షకుల ముందు పోషిస్తారు. హాయ్ కృషి చాలా గుర్తించదగ్గది. ముగింపులో బ్రహ్మంగారి ప్రవచనాలు ఎంతగానో ఆకట్టుకున్నాయి. ఈ నాటకం యొక్క ముఖ్య ఉద్దేశం సమాజంలో ఎంతో కొంత మార్పు రావాలని, ధర్మం పట్ల,న్యాయం పట్ల వ్యక్తులు జీవన శైలిని జీవించాలని గ్రామాలలో ప్రజలు ఇలా నాటకాలు వేస్తుంటారని నాటక పంతులు నారాయణ తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు యువకులు, మహిళలు తదితరులు పాల్గొన్నారు.

# పీఎం శ్రీ స్కీం కింద విహారయాత్ర



బొంరాస్ పెట్ ఏప్రిల్ 7 ప్రజా జ్యోతి:

మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నుండీ పీఎం శ్రీ స్కీమ్ ద్వారా ప్రతి తరగతిలో నలగురు క్లెవర్ స్టూడెంట్స్ లను సోమవారం రోజు విహారయాత్రకు ఇక ముఖ్య ఉద్దేశం విద్యార్థులకు ప్రజ్ఞానం పెంపొందించడం బడాలని ఉద్దేశంతో ప్రొపెసర్ జయ శంకర్ వ్యవసాయ విశ్వ విద్యాలయం, పాలెం, నగర్ కర్నూల్ వెళ్లి పంటలు పండే విధానం, విత్తనాలు పరిశోదన, శుద్ధి, నిలువ చేసే విధానం, తెగుళ్ల రాకుండా ఎలాంటి జాగ్రత్త తీసుకోవాలి అనేక అంశాలపై శాస్త్రవేత్త ల ద్వారా తెలుసుకోవడం జరిగింది తర్వాత సోమశిలా ప్రాజెక్టు విద్యార్థులకు చూపించడం జరిగింది. ప్రధానోపాధ్యాయులు హరిలాల్, సైన్స్ మరియు సోషల్ టీచర్స్ ప్రశాంత్ కుమార్, కాశాయ్య,లక్ష్మణ్, హరికంత్, భవాని, చంద్రశేఖర్, రమేష్, విద్యార్థులు పాల్గొన్నారు.

# బసవేశ్వర విగ్రహావిష్కరణకు స్థలం కేటాయించాలని తహశీల్దార్ కి వినతి పత్రం అందించిన వీరశైవ లింగాయత్ సంఘం



బషీరాబాద్ ఏప్రిల్ 07 ప్రజా జ్యోతి

బషీరాబాద్ మండల కేంద్రంలో శ్రీ జగద్గురు బసవేశ్వర విగ్రహా విష్కారనకు స్థలంకు సర్వేనెంబర్61రైతు వేదిక పక్కన కేటాయించాలని బషీరాబాద్ మండలం వీరశైవ లింగాయత్ సంఘం వారు తహసిల్దార్ వై వెంకటేష్‌కు సోమవారం రోజు వినతి పత్రం అందించడం జరిగింది, ఇటి విషయం పై తహసిల్దార్ సాను కూలంగా స్పందించి వెంటనే సర్వే చేయాలని సర్వేర్ కు సూచించారు. ఈ కార్యక్రమంలో శ్రావణ్ కుమార్, రాజశేఖర్, జగదీష్ రమేష్, జగదీష్, మల్లికార్జున్, నాగేంద్రయ్య, స్వామి, శరణప్ప, జగ్గయ్య, గురు లింగయ్య, సంగయ్య, శామప్ప, రాజశేఖర్, జగదీష్, అమర్నాథ్ ,వివిధ గ్రామాల నుంచి వచ్చిన వీరశైల లింగం యత్ సంఘం సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# మనసున్న మహానేత ఎస్ఐ పి శంకర్


బషీరాబాద్ ఏప్రిల్ 7 ప్రజా జ్యోతి




వికారాబాద్ జిల్లా బషీరాబాద్ మండలం మల్కన్ గిరి గ్రామంలో డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ విగ్రహావిష్కరణ కోసం మనసున్న మహానేత బషీరాబాద్ ఎస్ఐ పి శంకర్ 5000 రూపాయలు ఆర్థిక సాయం మల్కన్ గిరి బాలకృష్ణకు అందజేయడం చేయడం జరిగింది అడిగిన వెంటనే అంబేద్కర్ విగ్రహావిష్కరణకు ఆర్థిక సాయం అందజేసినందుకు మల్కనగిరి గ్రామస్తులు, అంబేద్కర్ యువజన సంఘం నాయకులు, యువ నాయకుడు, బాలకృష్ణ ఎస్ఐ శంకర్ కు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు.

## రాజీవ్ యువ వికాసం పథకం దరఖాస్తులను స్వీకరించిన

**- ఎంపీడీఓ విజయ్ కుమార్**



బషీరాబాద్ ఏప్రిల్ 7 ప్రజా జ్యోతి

బషీరాబాద్ మండలం కేంద్రంలో ఎంపీడీవో కార్యాలయంలో సోమవారం రోజు రాజీవ్ యువ వికాసం పథకం కింద ఆన్లైన్లో అప్లికేషన్ చేసుకున్న లబ్ధిదారులు వారి దరఖాస్తులు ఎంపీడీవో విజయ్ కుమార్‌కు అందజేయడం జరిగింది. ఆన్లైన్లో అప్లికేషన్ చేసుకున్న వారు ఉంటే అట్టి డాక్యుమెంట్స్‌ను ఎంపీడీవో కార్యాలయంలో అందజేయాలని ఎంపీడీవో తెలిపారు. ఈ కార్యక్రమంలో సూపరింటెండెంట్ విజయ కుమారి, ఎంపీఓ జయకర్, సీనియర్ అసిస్టెంట్ షేరాన్,చెన్నయ్య,లబ్ధిదారులు వీరేశం, బసప్ప, యాదప్ప, తదితరులు పాల్గొన్నారు.

## బైకు బైకు ఢీకొని ఒకరు మృతి,

**- వివరాలు వెల్లడించిన ఎస్ఐ బి,అనిత,**



ధారూర్ ఏప్రిల్ 07( ప్రజా జ్యోతి)

బైకు బైకు ఢీకొని ఒకరు మృతి చెందినట్లు ఎస్ఐ బి,అనిత తెలిపారు. సంఘటనకు సంబంధం చిన వివరాలు ఇలా ఉన్నాయి. ఆదివారం సాయంత్రం అందాజ 6:00 గంటల సమయంలో మండల పరిధిలోని రుద్రారం గ్రామానికి చెందిన కంది శ్రీనివాస్ అను వ్యక్తి వికారాబాద్ లో పని నిమిత్తం ఎబ్బనూరు మీదుగా వికారాబాద్ వెళ్తుండగా మార్గమధ్యలో ఎబ్బనూరు చెరువు వద్దకి రాగానే ఎదురుగా వస్తున్న మండలం గట్టెపల్లి గ్రామానికి చెందిన చింతకుంట నరసింహులు అనువ్యకి తన స్ప్లెండర్ టీఎస్ 34.93 92 బైక్ పై అతివేగంగా అజాగ్రత్తగా వచ్చి కంది శ్రీనివాస్ పల్సర్ టీఎస్ 34.1494 బైక్ ను ఢీకొట్టగా కంది శ్రీనివాస్ కింద పడి తల వెనక భాగంలో తీవ్ర రక్త గాయం అయిందని వెంటనే చికిత్స నిమిత్తం అంబులెన్స్ లో వికారాబాద్ ప్రభుత్వ ఆసుపత్రికి తీసుకొని వెళ్లగా డాక్టర్ సలహా మేరకు మెరుగైన వైద్యం నిమిత్తం హైదరాబాద్ లోని ఉస్మానియా ఆసుపత్రికి తీసుకొని వెళ్తుండగా రాత్రి అంజాద 10:00 గంటల సమయంలో మరణించడం జరిగిందని ఇట్టి విషయమై కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ బి,అనిత తెలిపారు.

## అల్లుడి చేతిలో మామ హతం గొడవ పడి పట్టింటికి వెళ్లిన భార్య

**- తిరిగి తనతో పంపక పోవడంతో పగతో దారుణానికి పాల్పడ్డ అల్లుడు**

పరిగి, ఏప్రిల్ 07 (ప్రజా జ్యోతి)

గొడ్డలితో నరికి ఓ వ్యక్తిని దారుణంగా హత్య చేసిన ఘటన వికారాబాద్ జిల్లా దోమ మండలం ఖమ్మం నాచారం గ్రామ సమీపంలో జరిగింది. గ్రామానికి చెందిన బోయిని మొగులయ్య (60) అనే వ్యక్తి శనివారం రాత్రి తన పొలం దగ్గర నిద్రిస్తున్న సమయంలో అతని అల్లుడు విచక్షణ రహితంగా నరికడంతో తీవ్ర రక్త స్రావమై అక్కడికక్కడే మృతి చెందాడు. మృతుడి భార్య బోయిని పద్మమ్మ దోమ పోలీస్ స్టేషన్ లో ఆదివారం ఇచ్చిన ఫిర్యాదు మేరకు పరిగి సిఐ శ్రీనివాస్ రెడ్డి ఆధ్వర్యంలో పోలీసులు విచారణ జరపగా తెలిసిన వివరాలు ప్రకారం నేరస్థుడు ఎడ్ల మల్లేష్ కు మృతుడి కూతురితో వివాహం అయ్యి వారు ఇద్దరు సంతానము తో మోత్కూర్ గ్రామంలో మేస్త్రీ పని చేస్తూ జీవనం సాగించేవారు. నేరస్థుడు అతని భార్య తరచు గొడవలు పడేవారని ఈ క్రమంలో ఒక రోజు గొడవపడి తన భార్య ఖమ్మం నాచారం గ్రామంలో ని పుట్టినింటి కి వెళ్ళింది. నేరస్థుడు ఎడ్ల మల్లేష్ భార్య ను తిరిగి తీసికొని రావడానికి తన అత్తగారంటి కి వెళ్లగా వారు తమ కూతురికి మందలించి అతని వెంట పంపారు. మరలా కొన్ని రోజుల తర్వాత ఇతని భార్య గొడవ పడి తన పుట్టింటికి వెళ్లగా ఎడ్ల మల్లేష్ మామ అయిన




బోయిని మొగులయ్య తిరిగి అతని వెంట పంపక పోవడంతో మూడు నెలలుగా ఒక్కడే తన గ్రామంలో వుండేవాడు. ఈ క్రమంలో ఎడ్ల మల్లేష్ తన మామ పై కక్ష పెంచుకొని ఎలాగైనా తన మామను అడ్డు తొలగిస్తే తన భార్యను తన దగ్గర తిరిగి రప్పించ్చు కోవచ్చు అనే ఉద్దేశ్యంతో శనివారం రాత్రి అందాజ 9 గంటల సమయంలో పొలంలోని గుడిసెలో వున్న గొడ్డలిని తీసుకుని షెడ్ లో పడుకుని వున్న బోయిని మొగులయ్య తల పై గొడ్డలితో కొట్టడంతో అతడు సంఘటన స్థలంలోనే మృతి చెందాడు. అనంతరం నేరస్థుడు ఎడ్ల మల్లేష్ గొడ్డలిని తీసుకుని పారిపో తూ పొదలలో విసిరి వేసాడని విచారణలో తెలిసిందని పోలీసులు తెలిపారు. దర్యాప్తు లో భాగంగా గొడ్డలిని స్వాదినపరుచుకొని నేరస్థుడిని అరెస్టు చేసి రిమాండ్ పంపించినట్లు కేసుకు సంబంధించిన ఇన్వెస్టిగేషన్ ఆఫీసర్ పరిగి సిఐ శ్రీనివాస్ రెడ్డి తెలిపారు.

## కుల వివక్ష పై ప్రత్యక్ష ప్రతిఘటనకు సిద్ధం కండి

**- పూలే,అంబేద్కర్ జనజాతర కరపత్రాల ఆవిష్కరణ**

**- కెవిపిఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఉప్పలి మల్లయ్య**

బషీరాబాద్ ఏప్రిల్ 7 ప్రజాజ్యోతి

బషీరాబాద్ మండల కేంద్రంలో అంబేద్కర్ విగ్రహం ముందు కేవీపీస్, సామాజిక ప్రజాసంఘాల నాయకులతో కలిసి కరపత్రం విడుదల చేయడం జరిగింది. ఈ సందర్భంగా కేవీపీస్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఉప్పలి మల్లయ్య మాట్లాడుతూ నేటి ఆధునిక యుగంలో కూడా కొనసాగుతున్న దేశానికి పట్టిన చీడ కుల వివక్ష అంటరానితనాన్ని నిర్మూలించడానికి యువతరం సమైక్యంగా సన్నద్ధం కావాలని కెవిపిఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఉప్పలి మల్లయ్య పిలుపునిచ్చారు కుల వివక్ష పై ప్రతిఘటన పోరాటాలు అనే కరపత్రాన్ని వివిధ సామాజిక ప్రజాసంఘాల నాయకులతో కలిసి ఆయనఆవిష్కరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ 1955 పౌర హక్కుల పరిరక్షణ చట్టం ప్రకారం ప్రతి నెలలో చివరి రోజు ప్రజలను చైతన్య పరచాల్సిన బాధ్యత గల ప్రభుత్వం దానిని విస్మరిస్తుందన్నారు. జస్టిస్ పున్నయ్య కమిషన్ సిఫారసులలో ప్రధానమైన భాగం ప్రతి వారంలో ఒకరోజు కుల వివక్ష నిర్మూలన కోసం ప్రభుత్వ అధికార యంత్రాంగం ప్రజాప్రతినిధులు కృషి చేయాలన్నారు. దానిని సైతం గాలికొదిలేశారని విమర్శించారు. నేటికి రాష్ట్రంలో దేవాలయ ప్రవేశాలు లేని గ్రామాలు బతుకమ్మ ఆడనీయకపోవడం, క్షవరం చేయకపోవడం రచ్చబండల మీద కూర్చొనియకపోవడం వాటర్



ట్యాంకుల దగ్గర నీళ్లు పట్టుకొనియ్యకపోవడం పట్టణాలలో దళితులకు ఇల్లు అద్దెకి ఇవ్వకపోవడం వంటి కుల వివక్ష రూపాలు కొనసాగుతున్నాయని చెప్పారు. వీటిని నిర్మూలించడానికి అనేక చట్టాలు ఉన్నప్పటికీ దళితులను కేవలం ఓటు బ్యాంకు లాగా వాడుకొని వివక్షపై ప్రభుత్వాలు వారి బాధ్యతను విస్మరిస్తున్నారని విమర్శించారు కెవిపిఎస్ ఆధ్వర్యంలో గ్రామ గ్రామాన క్షేత్రస్థాయిలో కుల వివక్ష పై అధ్యయనం నిర్వహించి పూలే అంబేద్కర్ జయంతులను పురస్కరించుకొని ప్రత్యక్ష ప్రతిఘటన పోరాటాలకు సిద్ధమవుతున్నామని చెప్పారు. ఈ కార్యక్రమంలో సురేష్ సంజీవ్ కుమార్, కమలకుమార్, షామప్ప, తిప్పన్న తదితరులు పాల్గొన్నార

## రాయపోల్ మండల కేంద్రంలోని ఘనంగా సీతారాముల కళ్యాణం

**- 110 మంది దంపతులతో కమనీయంగా సీతారాముల కళ్యాణం**

రాయపోల్ ఏప్రిల్ 07 ప్రజా జ్యోతి.

రాయపోల్ మండల కేంద్రంలోని హనుమాన్ దేవాలయ ఆవరణలో శ్రీరామనవమి సందర్భంగా శ్రీ సీతారాముల కళ్యాణ మహోత్సవాన్ని ఆదివారం రాత్రి పురోహితులు. భక్తుల జయ జయ ధ్వనుల మధ్య అంగరంగ వైభవంగా నిర్వహించారు. రాత్రి 8 గంటలకు స్వామివారి ఎదుర్కొల్లు. అనంతరం ఆలయ ప్రాంగణంలో ఏర్పాటు చేసిన పెళ్లి పందిరిలో సీతారాముల కళ్యాణం ఎంతో వైభవంగా నిర్వహించారు. ప్రతి సంవత్సరం శ్రీరామనవమి సందర్భంగా ఇక్కడ 110 మంది దంపతుల తో కళ్యాణం నిర్వహించడం ఆనవాయితీగా గత 20 సంవత్సరాల నుంచి కొనసాగుతూ వస్తుంది. రాయపోల్ మండల కేంద్ర ప్రజలతో పాటు పరిసర గ్రామాల ప్రజలు. హైదరాబాదులో నివాసం ఉండే వాసులు ఆదివారం సాయంత్రానికి గ్రామానికి చేరుకొని కళ్యాణ మహోత్సవంలో పాల్గొని స్వామివారి కళ్యాణం తిలకించారు. గడ్డి భాస్కర్ రెడ్డి దంపతులు కళ్యాణ నిర్వహించగా. మరో 110 మంది



కళ్యాణ మహోత్సవంలో దంపతులు పాల్గొన్నారు. అంతకు ముందు ఉదయం నుంచి రాత్రి వరకు గ్రామస్తులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. గతంలో ఎప్పుడు లేని విధంగా ఈ సంవత్సరం కొత్తగా స్వామివారికి విమాన రథోత్సవాన్ని దాతల సహకారంతో ఏర్పాటు చేశారు. గ్రామ ప్రజలు. యువకులు. కళ్యాణ మహోత్సవంలో ఉత్సాహంతో పాల్గొన్నారు. ప్రజలంతా సుఖ సంతోషాలతో జీవించాలని స్వామి వారికి మొక్కులు చెల్లించుకున్నారు. కార్యక్రమంలో పురోహితులు వెంకటేశ్వర శర్మ. జంగం మాణిక్య ప్రభు భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# గుర్జకుంట గ్రామాన్ని సందర్శించిన చేర్యాల ఎస్ఐ నిరేష్

**చేర్యాల ప్రజాజ్యోతి :**

గుర్జకుంట గ్రామాన్ని సోమవారం సందర్శించారు చేర్యాల ఎస్ఐ నిరేష్ ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ గ్రామంలో ఎలాంటి శాంతి భద్రతల సమస్యలు లేకుండా కుల మత వర్గ విభేదాలు లేకుండా అందరూ కలిసి మెలిసి ఉండాలని సూచించారు. పాత కక్షలు పగలు మనసులో పెట్టుకొని ఎవ్వరు కూడా ఏమీ సాధించలేరని తెలిపారు. ఏమైనా సమస్యలు ఉంటే నేరుగా పోలీస్ స్టేషన్ కు వస్తే ఇరు వర్గాలను పిలిపించి కౌన్సిలింగ్ నిర్వహిస్తామని తెలిపారు. ఎవరు కూడా చట్టాన్ని చేతిలోకి తీసుకోవద్దని తెలిపారు ఆవేశంగా నిర్ణయాలు తీసుకుని జీవితా లు పాడు చేసుకోవద్దని తెలిపారు. కేసులు నమోదైతే యువకుల కైతే ప్రైవేటు ప్రభుత్వ ఉద్యోగాలు వచ్చుడు చాలా కష్టమవుతుందని తెలిపారు. ప్రతి ఉద్యోగానికి పోలీస్ వెరిఫికేషన్ సర్టిఫికెట్ చాలా ముఖ్యమని తెలిపారు. చిన్న చిన్న విషయాలకు కేసులలో ఇరికి బంగారు భవిష్యతు ను చెడగొట్టుకోవద్దని తెలిపారు. ప్రతి సమస్యకు కచ్చితంగా పరిష్కారము ఉంటుందని తెలిపారు. ప్రజల రక్షణ మరియు సెన్సాఫ్ సెక్యూరిటీ గురించి సీసీ కెమెరాలు చాలా ముఖ్యం, సైబర్ నేరాలపై అప్రమత్తంగా ఉండాలి, గంజాయి డ్రగ్స్ ఇతర మత్తు పదార్థాల జోలికి వెళ్ళవద్దు,



ఆన్లైన్ మోసాల బారిన ఎవరు కూడా పడవద్దని తెలిపారు. ఎవరైనా సైబర్ నేరాల బారిన పడితే వెంటనే 1930 సైబర్ సెల్ జాతీయ ఫైన్ నెంబర్కు ఫోన్ చేసి ఫిర్యాదు నమోదు చేయాలని సూచించారు. గ్రామం లో ఎవరు కూడా బెల్ట్ షాప్ నడపవద్దని సూచించారు.గ్రామంలో ఎవరైనా చట్ట వ్యతిరేకమైన కార్యక్రమాలు నిర్వహించినట్లయితే మరియు ఎవరన్నా అనుమానాస్పదం గా కనిపించిన వెంటనే డయల్ 100కు కాల్ చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ప్రొబిషనరీ ఎస్ఐ సమత, పోలీస్ సిబ్బంది గ్రామ ప్రజలు ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ప్రపంచ ఆరోగ్య దినోత్సవం

**– ముఖ్యఅతిథిగా పాల్గొన్న ప్రభుత్వ ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ ఏ చంద్రప్రియ**

**కొడంగల్ ఏప్రిల్ 07 ప్రజా జ్యోతి న్యూస్ :**

కొడంగల్ నియోజకవర్గ కేంద్రంలో గల ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో సోమవారం ప్రపంచ ఆరోగ్య దినోత్సవాన్ని ప్రిన్సిపాల్ డా. బి, శ్రీనివాస్ రెడ్డి అధ్యక్షతన కళాశాల జంతు శాస్త్ర విభాగం ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఆ కార్యక్రమానికి కొడంగల్ సామాజిక ఆరోగ్యకేంద్రం సూపరింటెండెంట్ డా.ఎ.చంద్రప్రియ ముఖ్య అతిథిగా హాజరై ప్రసంగిం చారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ కొడంగల్ లాంటి గ్రామీణ ప్రాంతాలలో గల స్త్రీలలో ముఖ్యంగా కౌమారదశలో హీమోగ్లోబిన్ స్థాయి చాలా తక్కువగా ఉందని, దీనివల్ల వారికి ఆయాసం, అలసట, శక్తిహీ నత, కళ్లు తిరగడం లాంటి లక్షణాలు ఎనీమియా. సర్వ సాధా రణంగా కన్పిస్తుందని తెలియ జేశారు. ఆరోగ్యంగా ఉండాలంటే ప్రతి ఒక్కరూ తమ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని, సమతుల ఆహారం తీసుకోవాలని, వ్యక్తిగత పరిశుభ్రతను పాటిస్తూ, శారీరక వ్యాయామం, యోగా, ధ్యానం లాంటి ప్రక్రియల ద్వారా ఆరోగ్యంగా ఉండవచ్చని పేర్కొన్నారు. అంతే కాకుండా విద్యార్థులు ప్రస్తుతం జరుగుతున్న వాతా వరణ మార్పులు, పర్యావరణ కాలుష్యం పట్ల అవగాహన పెంచుకొని, చెట్లను విరివిగా నాటడం వల్లన మనకు ఆక్సిజన్ లభించి జీవన ప్రమా ణాలు మెరుగు పడతాయని తెలియజేశారు. ప్రిన్సిపాల్ డా.బి. శ్రీనివాస్



రెడ్డి మాట్లాడుతూ ఆహారంలో పీచుపదార్థం స్థాయి పెంచు కోవడం వలన ఊబకాయం, ఆధికరక్తపోటు, మధుమేహం లాంటి రుగ్మతలను నియంత్రించుకోవచ్చని, పండ్లు, కూరగాయలు వంటి వాటిని ఆహారంలో చేర్చుకోవడం వల్ల ఆరోగ్యంగా ఉండే అవకాశం ఉందని తెలిపారు. ఈ కార్యక్రమంలో భాగంగా కళాశాల లోని విద్యార్థినులకు వివిధ రక్త పరీక్షలను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జంతుశాస్త్ర విభాగాధిపతి రమేష్, ఐ. క్యూ. ఏ. సి సమన్వయ కర్త టి.రాంబాబు అధ్యాపకులు ఆర్. శ్రీనివాస్ యం. హరిప్రియ అధ్యాపకులు, ల్యాబ్ టెక్నీషియన్ రామ్ సింగ్ మరియు విద్యార్థిని విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# 'సంగం' కార్డు ఆవిష్కరించిన కేర్ హాస్పిటల్స్

**-వరల్డ్ హెల్త్ డే సందర్భంగా వ్యక్తిగత వైద్యసేవల కోసం ముందడుగు**

**హైదరాబాద్, ఏప్రిల్ 07 (ప్రజా జ్యోతి) :**

వరల్డ్ హెల్త్ డే సందర్భంగా, కేర్ హాస్పిటల్స్ సరికొత్త 'సంగం' అనే ప్రత్యేక మెంబర్షిప్ కార్డును బంజారాహిల్స్ ఆసుపత్రిలో ప్రారంభించి నట్లు క్వాలిటీ కేర్ ఇండియా లిమిటెడ్ గ్రూప్ మేనేజింగ్ డైరెక్టర్ వరుణ్ ఖన్నా తెలిపారు. 'సంగం' కార్డ్ ద్వారా రోగులకు ప్రాధాన్యత కలిగిన సేవలు, అత్యవసర సేవలు, వైద్య చికిత్సలపై ప్రత్యేక డిస్కౌంట్లు లభించనున్నాయని తెలిపారు. ఆయన మాట్లాడుతూ హైదరాబాద్లోని అన్ని



కేర్ హాస్పిటల్స్లో ఈ కార్యక్రమాన్ని ఒకేసారి ప్రారంభించా మన్నారు. ఇతర ఆసుపత్రులలో గ్రూప్ సిఎఫ్ఓ విశాల్ మహేశ్వరి, గ్రూప్ సిఇఒ జస్‌దీప్ సింగ్, గ్రూప్ చీఫ్ సెల్స్, మార్కెటింగ్ ఆఫీసర్ శలభ్ డాంగ్, మెడికల్ సర్వీసెస్ చీఫ్ డాక్టర్ నిఖిల్ మాథుర్, సిహెచ్ ఆర్ఓ డాక్టర్ అమిత్ సింగ్, తెలంగాణ మాజీ డీజీపీ డాక్టర్ ఆర్.ఎస్. వి.బద్రినాథ్, వంటి ప్రముఖులతో పాటు ఆసుపత్రుల అధిపతులు, వైద్య బృందాలు పాల్గొన్నారు.ఈ కార్డ్ హైదరాబాద్లోని హైటెక్ సిటీ, బంజారా హిల్స్, నాంపల్లి, ముషీరాబాద్, మలక్‌పేట్ కేర్ హాస్పిటల్స్ లో అందు బాటులో ఉంటుందన్నారు. అత్యవసర పరిస్థితుల్లో, సభ్యులు 5 కిలో మీటర్ల పరిధిలో ఉచిత యాంబులెన్స్ పికప్ సదుపాయం ఉందన్నారు. 040-68106541 నంబర్కు కాల్ చేసి 24 గంటలు సహాయం పొందవచ్చన్నారు. 'సంగం' సభ్యత్వం గురించి మరింత సమాచారం కోసం దగ్గరలోని కేర్ హాస్పిటల్ లేదా www.carehospitals.com ను సందర్శించాలన్నారు.

## డ్రంకెన్ డ్రైవ్ నిర్వహించిన ఎస్సై వెంకట్ రెడ్డి

**– మద్యం సేవించి వాహనం నడిపిన, బహిరంగ ప్రదేశాలలో మద్యం సేవించినా కఠిన చర్యలు**

**సిర్గాపూర్ ఏప్రిల్ 07(ప్రజాజ్యోతి):**



సంగారెడ్డి జిల్లా సిర్గాపూర్ మండల కేంద్రంలోని శివాజీ కూడలిలో వాహనాల తనిఖీ నిర్వహించారు. తనిఖీలో మద్యం సేవించి వాహనాలు నడిపి పట్టుబడ్డ ఇద్దరిపై డ్రంకెన్ డ్రైవ్ కేసులు నమోదు చేయడం జరిగింది. అదేవిధంగా సిర్గాపూర్ పెట్రోల్ బంక్ వద్ద రోడ్ పక్కన కూర్చొని బహిరంగ ప్రదేశంలో మద్యం తాగుతున్న ముగ్గురి పై కేసు నమోదు చేయడం జరిగింది. ఈ సందర్భంగా ఎస్సై వెంకట్ రెడ్డి మాట్లాడుతూ ఎవరైనా మద్యం సేవించి వాహనాలు నడిపిన, బహిరంగ పబ్లిక్ ప్రదేశాల్లో మద్యం సేవించినా కేసు నమోదు చేసి జైలుకు పంపించడం జరుగుతుంది తస్మాత్ జాగ్రత్త అన్నారు.

## సిర్గాపూర్ తహసీల్దార్ గా బాధ్యతలు చేపట్టిన అబ్దుల్ నజీమ్ ఖాన్



**సిర్గాపూర్ ఏప్రిల్ 07(ప్రజాజ్యోతి):**

సంగారెడ్డి జిల్లా సిర్గాపూర్ మండల తహశీల్దార్గా అబ్దుల్ నజీమ్ ఖాన్ సోమవారం నాడు పదవి బాధ్యతలను స్వీకరించారు. ఇక్కడ పని చేసిన తహశీల్దార్ ఉమాశంకర్ అందోల్ మండలానికి బదిలీ అయ్యారు. కంగ్టిలో పని చేస్తున్న అబ్దుల్ నజీమ్ ఖాన్ సిర్గాపూర్ కు బదిలీపై వచ్చారు. ఈ సందర్భంగా ఆయనకు స్థానిక అధికార సిబ్బంది స్వాగతించారు.అనంతరం తహసీల్దార్ మాట్లాడు తూ మండలంలోని రెవెన్యూసమస్యలు సకాలంలో పరిష్కారానికి చర్యలు తీసుకుంటానని తెలిపారు.

## కిష్టాపూర్ గ్రామంలో చలివేంద్ర ప్రారంభం





**చిన్నకోడూర్, ఏప్రిల్7 (ప్రజాజ్యోతి):**

మండల పరిధి కిష్టాపూర్ గ్రామంలో మేడిశెట్టి వెంకయ్య, లక్ష్మి జ్ఞాపకార్థం ఆధ్వర్యంలో చలివేంద్ర కేంద్రం నిర్వహించారు. ఈ సందర్భంగా మాజీ ఎంపిటిసి లక్ష్మయ్య మాట్లాడుతూ అన్ని దానం లో కన్నా అన్ని దానంలకన్నా నీళ్ల దానం చాలా విలువైనది. వచ్చే పోయే ప్రజలకు ఎంతగానో ఉపయోగకరంగా చల్లని నీరు ఉంటుం దని అన్నారు. కావున ప్రజలందరూ సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.ఈ కార్యక్రమంలో జన వికాస కోఆర్డినేటర్లు అన్నవేరి, సుజాత ,లక్ష్మి, కుటుంబ సభ్యులు పద్మ పాల్గొన్నారు.

## నెంబర్ ప్లేట్లు లేకపోతే చర్యలు తప్పవు ఎస్ఐ పి శంకర్



బషీరాబాద్ ఏప్రిల్ 7 ప్రజా జ్యోతి

నెంబర్ ప్లేట్లు లేని వాహనాలు నడిపితే చర్యలు తప్పవని ఎస్ఐ పి శంకర్ అన్నారు. బషీరాబాద్ మండల నవల్గా గేట్ దగ్గర సోమవారం రోజు వాహనాలను తనిఖీ చేస్తుండగా నెంబర్ ప్లేట్ లేని ద్విచక్ర వాహనాలు పట్టుపడ్డాయి, వాటికి పెనాల్టీ వేశారు. ఈ సందర్భంలో వాహనదారులతో మాట్లాడుతూ ప్రతి వెహికల్ కు వెనుక ముందు నెంబర్ ప్లేట్ తప్పనిసరి ఉండాలని, ఇకముందు నెంబర్ ప్లేట్ లేని వాహనాలు నడపబడితే వారిపై కేసు నమోదు చేయబడుతుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పోలీసు సిబ్బంది నర్సమ్మ, స్వప్న, మమత.

## రెండు బైకులు ఢీ..వ్యక్తికి తీవ్ర గాయాలు

నాగర్ కర్నూల్, ఏప్రిల్ 07 ప్రజా జ్యోతి



రెండు బైకులు ఢీకొన్న ఘటనలో ఓ వ్యక్తికి తీవ్ర గాయాలైన సంఘటన జాజాల గ్రామ సమీపంలో సోమవారం రాత్రి జరిగింది. ఈ ప్రమాదంలో తీవ్రంగా గాయపడిన జాజాల గ్రామానికి చెందిన బాల స్వామి గౌడ్‌ను చికిత్స నిమిత్తం అంబులెన్స్ లో కల్వకుర్తి ప్రభుత్వాసుపత్రికి తరలించినట్లు స్థానికులు తెలిపారు.ప్రమాద ఘటనపై పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.

## ఏపీఆర్ విలేజ్ టోర్నమెంట్ విజేత చేవెళ్ల స్ట్రైకర్స్ జట్టు

**- 50 వేలు ప్రైజ్ మనీ అందుకున్న చేవెళ్ల స్ట్రైకర్స్ జట్టు**




చేవెళ్ల ఏప్రిల్ 07 (ప్రజా జ్యోతి):

చేవెళ్ల నియోజకవర్గం మొయినాబాద్ మండల పరిధిలోని శ్రీరామ్ నగర్ ఏపీఆర్ గార్డెన్ లో గత రెండు నెలల క్రితం పురుషోత్తం రెడ్డి శివారెడ్డి నిర్వహిస్తున్న విలేజ్ క్రికెట్ టోర్నమెంట్ సోమవారం ముగిసింది. టోర్నమెంట్లో మొత్తం 28 జట్లు పాల్గొనగా ఇందులో 8 జట్లు క్వార్టర్ ఫైనల్ చేరుకున్నాయి. 8లో నాలుగు జట్లు సెమీఫైనల్ ఆడగా ఫైనల్ కు చేరిన చేవెళ్ల - ఎర్రోని గూడ రెండు జట్లు సోమవారం హోరా హోరీగ తలపడగ చేవెళ్ల స్ట్రైకర్స్ జట్టు విజేతగా నిలిచింది. మొయినాబాద్ మండలం ఎర్రని గూడ టీం కు సెకండ్ ప్రైజ్ దక్కింది. మొదటి ప్రైజ్ పొంది ప్లాటినం కప్పుతో పాటు చేవెళ్ల టీం రూ.50 వేల ప్రైస్ మని అందుకుంది. సెకండ్ స్థానంలో నిలిచిన ఎర్రని గూడ టీం రూ.25 వేల ప్రైస్ మనీ అందుకుంది. ఫస్ట్ ప్రైజ్ కైవసం చేసుకున్న చేవెళ్ల టీం సంతోషం వ్యక్తం చేశారు. గ్రామీణ ప్రాంతాలలో క్రీడాకారుల ప్రతిభను గుర్తించేందుకు టోర్నమెంట్ నిర్వహిస్తున్నామని నిర్వాహకులు తెలిపారు.

# కుత్బుల్లాపూర్‌లో జై బాపు జై భీమ్ జై సమ్మిదాన్ కార్యక్రమం ప్రారంభం

**- మహిళా కాంగ్రెస్ నేత అంజలి యాదవ్ ముఖ్య అతిథిగా పాల్గొనడం జరిగింది.**




కుత్బుల్లాపూర్ ఏప్రిల్ 7(ప్రజా జ్యోతి)

కుత్బుల్లాపూర్ నియోజకవర్గం 125 డివిజన్ గాజులరామారంలో పరిధిలోని కుత్బుల్లాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి కోలన్ హన్మంత్ రెడ్డి ఆదేశాల మేరకు శ్రీనివాస్ నగర్ లాస్ట్ బస్ స్టాప్ అంబేద్కర్ విగ్రహం నుండి జై బాపు జై భీమ్ జై సమ్మిదాన్ కార్యక్రమం మొదలవడం జరిగింది. రెండవ రోజు ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా తెలంగాణ మహిళ కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షురాలు అంజలి యాదవ్ మరియు టిపిసిసి ప్రధాన కార్యదర్శి సొంటి రెడ్డి పున్నారెడ్డి ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు సిద్దనోళ్ల సంజీవ రెడ్డి, వెంకటేష్, 125 డివిజన్ అధ్యక్షులు ఎండి లయాక్,షేక్ అహ్మద్, షఫీ, అఫ్జల్, లాల్, మొహమ్మద్, గఫ్ఫార్, అజయ్. రహీమ్ ఖాన్, రెహన బేగమ్, మోయిన్, కామేష్, రవి చారి, అమర్ అలీ, పవన్, మరి లింగ, అన్వర్, శ్యామ్, శ్రీనివాస్ గుప్తా పాల్గొన్నారు.

# సైబర్ నేరాల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

**- చేవెళ్ల సిఐ భూపాల్ శ్రీధర్**

**- జాజుగుట్టలో పోలీసుల ఆధ్వర్యంలో పలు అంశాలపై అవగాహన కార్యక్రమం**



చేవెళ్ల ఏప్రిల్ 07(ప్రజా జ్యోతి):

సైబర్ నేరాల పట్ల గ్రామాలలో ఉండే ప్రజలు అప్రమత్తంగా ఉండాలని చేవెళ్ల సీఐ భూపాల్ శ్రీధర్ అన్నారు. సోమవారం చేవెళ్ల మున్సిపల్ పరిధిలోని ఇబ్రహీంపల్లి అనుబంధ వార్డు జాజిగుట్టలో పోలీసులు పలు అంశాలపై ప్రజలకు అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి చేవెళ్ల సిఐ భూపాల్ శ్రీధర్ పాల్గొని మాట్లాడుతూ గ్రామాలలో సైబర్ నేరాల పట్ల ప్రజలంతా అప్రమత్తంగా ఉండాలన్నారు. వాహనదారులు కచ్చితంగా హెల్మెట్ ధరించాలని డ్రైవింగ్ లైసెన్స్ లేకుండా వాహనాన్ని నడప వద్దన్నారు. మద్యం సేవించి వాహనాలు నడిపితే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. అలాగే గ్రామంలో సిసి కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలని నేర నియంత్రణలో కీలకపాత్ర పోషిస్తాయన్నారు. యువత మత్తుకు బానిస కాకుండా భవిష్యత్తుపై దృష్టి పెట్టాలన్నారు. అత్యవసర పరిస్థితులలో ప్రజలు 100 సేవలను వినియోగించుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పిఏసిఎస్ డైరెక్టర్ పైండ్ల మధుసూదన్ రెడ్డి, మహమ్మద్ కాజా మియా, మహమ్మద్ యూసుఫ్, ఖలీద్, అహ్మద్, మహమ్మద్ చాన్ పాషా, ఉస్మాన్, బషీర్, చంటి, గౌస్ సమియోద్దీన్, వహీద్, జాహెద్ తదితరులు పాల్గొన్నారు.

# భూముల చుట్టూ ఫెన్సింగ్ పనులు చట్ట వ్యతిరేకం

**- ఫార్మాసిటీ వ్యతిరేక పోరాట కమిటీ నాయకులు**

**- నాలుగు గ్రామాల ఫార్మా బాధిత రైతులతో సమావేశం**

**- ప్రభుత్వాలు మారితే చట్టాలు మారుతాయా.**

**- కోర్టు ఆర్డర్ ను ధిక్కరించిన అధికార యంత్రాంగం**

**- నాడు కాంగ్రెస్ నేతల వాగ్దానాలు నేడు ఏమయ్యాయి.**



యాచారం, ఏప్రిల్ 07 (ప్రజాజ్యోతి):

ఫార్మాసిటీని రద్దు చేయించి రైతులు, రైతుల భూములకు అండగా నిలుస్తామని ఘంటాపదంగ నాడు కాంగ్రెస్ నేతలు ఇచ్చిన వాగ్దానాలు నేడు ఏమయ్యాయని ఫార్మాసిటీ వ్యతిరేక పోరాట కమిటీ నాయకులు, రైతులు రైతు కూలీలు అన్నారు. మేడిపల్లిలో సోమవారం ఫార్మాసిటీ వ్యతిరేక పోరాట కమిటీ ఆధ్వర్యంలో నాలుగు గ్రామాల ఫార్మ భూ బాధిత రైతులు, రైతు కూలీలు సమావేశం నిర్వహించి భవిష్యత్ కార్యాచరణను రూపొందిం చుకున్నారు. పలువురు వ్యతిరేక పోరాట కమిటీ నాయకులు రైతులు మాట్లాడారు. గత ప్రభుత్వంలో రైతుల భూముల్లో ఫార్మసిటీ పనులు నిలిపి వేయాలని కోర్టు స్టే ఆర్డర్ ను అధికారులకు సమర్పిస్తే పనులు నిలిపివేశారని ప్రభుత్వాలు మారితే చట్టాలు మారుతాయా.? అని మండిపడ్డారు. రైతుల భూములకు ఫెన్సింగ్ వేయడం చట్ట వ్యతిరేకమని దీనిని పూర్తిగా వ్యతిరేకిస్తున్నామన్నారు. గత ఫిబ్రవరి 11న మహేశ్వరం జోన్ డిసిపి సునీతారెడ్డి ఏసీపి కార్యాలయం వద్ద రైతులతో సమావేశం నిర్వహించి ఆన్లైన్ ద్వారా భూముల్ని నమోదు చేసి నిషేధిత జాబితా నుంచి తొలగించేందుకు అధికారుల ద్వారా కృషి చేస్తామని హామీ ఇచ్చారని హామీని నెరవేర్చకపోగా డిసిపి ఆధ్వర్యంలో రైతుల భూములకి ఫెన్సింగ్ పనులు చేయిస్తున్నారని రైతులకు ఇచ్చిన హామీ ఏమైందని ప్రశ్నించారు. కోర్టు స్టే ఆర్డర్ ను ధిక్కరిస్తూ ఆర్డిఓ, ఎమ్మార్వో.. పోలీసు బలగాలను మోహరింపజేసి రైతుల భూముల చుట్టూ ఫెన్సింగ్ పనులు చేపట్టడం చట్ట వ్యతిరేకమని ఈ విషయమై జిల్లా కలెక్టర్ నుంచి సిఐ వరకు స్టే ఆర్డర్ కాపీలను ఇవ్వడంతో పాటు పనులు నిలిపివేయాలని వినతి పత్రాలు అందజేశామన్నారు. రైతుల్ని ఇబ్బందులు పాలుచేసిన ప్రభుత్వాలు ఎక్కడ కూడా మనుగడ కొనసాగించ చలేదని అన్నారు. సమావేశంలో ప్రముఖ పర్యావరణ వేత్త కవుల సరస్వతి, ఫార్మాసిటీ వ్యతిరేక పోరాట కమిటీ నాయకులు కానమోని గణేష్, సామ నిరంజన్, మహిపాల్ రెడ్డి, రైతులు పాపిరెడ్డి, కొండల్ రెడ్డి తదితరులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# మృతుని కుటుంబానికి పరిహారమిచ్చి ఆదుకోవాలి

- క్రీడా కాంట్రాక్టు కార్మికుల యూనియన్ గౌరవ అధ్యక్షులు నర్సిరెడ్డి
- సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు పి బ్రహ్మయ్య
- విధి నిర్వహణలో క్రీడా కార్మికుడు జహంగీర్ మృతి
- గున్గల్ క్రీడా వద్ద  ప్ల కార్డుల ప్రదర్శనతో నిరసన ధర్నా




యాచారం, ఏప్రిల్ 07 (ప్రజాజ్యోతి):

విధి నిర్వహణలో మృతి చెందిన కార్మికుని కుటుంబాన్ని అన్ని విధాల ఆదుకోవాలని క్రీడా కాంట్రాక్ట్ కార్మికుల యూనియన్, సిఐటియు ఆధ్వర్యంలో గుణగల్ క్రీడా వద్ద ప్లకార్డుల ప్రదర్శనతో నాయకులు ధర్నాకు దిగారు. గుణగల్ కు చెందిన మహమ్మద్ జహంగీర్ క్రీడలో విధులు నిర్వర్తిస్తున్నారని ఈ క్రమంలో సోమవారం జహంగీర్ కింద పడిపోయాడని వెంటనే క్రీడా అధికారి క్రీడా వాహనంలో యాచారం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించగా అక్కడ వైద్యులు ఇబ్రహీంపట్నం ప్రభుత్వ ఆసుపత్రికి తీసుకెళ్లాలని సూచించడంతో మార్గ మధ్యలో జహంగీర్ మృతి చెందారని నాయకులు పేర్కొన్నారు. మృతి చెందిన జహంగీర్ కుటుంబాన్ని అన్ని విధాలుగా ఆదుకోవాలని కుటుంబానికి రూ. ఐదు లక్షల పరిహారం ఇచ్చి ఒకరికి ఉద్యోగం ఇవ్వాలని డిమాండ్ చేస్తూ క్రీడా అధికారికి వినతి అందజేశారు. కార్మికులందరికి ప్రమాద భీమా, పీఎఫ్, ఈఎస్ఐ, గ్రూప్  ఇన్సూరెన్స్ సౌకర్యం కల్పించాలని కోరారు. ధర్నాలో  క్రిడా కాంట్రాక్టు కార్మికుల యూనియన్  గౌరవ అధ్యక్షులు కీసరి నర్సిరెడ్డి,జిల్లా సహాయ కార్యదర్శి పెండ్యాల బ్రహ్మయ్య, మండల కన్వీనర్ చందునాయక్, క్రీడా యూనియన్ ఉపాధ్యక్షులు రాములు తదితరులు ఉన్నారు.

# పేదల సంక్షేమానికి ప్రభుత్వం పెద్దపీట చేవెళ్ల నియోజకవర్గ ఇన్చార్జి భీమ్ భరత్

- సీఎం సహాయ నిధి చెక్కులు పంపిణీ చేసిన భీమ్ భరత్



చేవెళ్ల ఏప్రిల్ 07(ప్రజా జ్యోతి):

పేదల సంక్షేమానికి ప్రభుత్వం పెద్దపీట వేస్తుందని చేవెళ్ల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి భీమ్ భరత్ అన్నారు. సోమవారం చెవెళ్ల నియోజకవర్గానికి సంబంధించిన సీఎం సహాయ నిధి చెక్కులను అయన నివాసంలో లబ్ధిదారులకు పంపిణీ చేశారు. వివిధ మండలాలకు చెందిన 16 మంది లబ్ధిదారులకు 11 లక్షల 25 వేల రూపాయల విలువగల చెక్కులను అందజేశారు. ఈ సందర్భంగా భీమ్ భరత్ మాట్లాడుతూ... ఆపదలో ఉన్న వారికి సీఎం సహాయనిది అండగా నిలుస్తుంది అన్నారు. పేద ప్రజల ఆరోగ్యానికి భరోసా సీఎం సహాయ నిధి అని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం పేదల పక్షపాతిగా అనేక సంక్షేమ కార్యక్రమాలకు పెద్దపీట వేస్తుందన్నారు. ప్రభుత్వం దశలవారీగా ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేస్తుందని అన్నారు.ఈ కార్యక్రమంలో మొయినా బాద్ మండల అధ్యక్షుడు మానయ్య, దామర్ల పల్లి మాజీ సర్పంచ్ యాదయ్య, బిక్షపతి, శంకర్పల్లి మండల వైస్ ప్రెసిడెంట్ నసిరుద్దీన్, యూత్ కాంగ్రెస్ రాష్ట్ర నాయకులు ప్రసాద్, నవపేట్ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు శేఖర్, కిసాన్ సెల్ అధ్యక్షులు శ్రీనివాస్ రెడ్డి, రాములు శరత్ రెడ్డి ఇంద్రసేనారెడ్డి ప్రశాంత్ రెడ్డి శశికాంత్, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ కృష్ణారెడ్డి, షాబాద్ మండల వర్కింగ్ ప్రెసిడెంట్ చెన్నయ్య తీర్మాలాపూర్ బందయ్య, సర్దార్ గ్రామ అధ్యక్షుడు నవీన్, కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# మధ్యాహ్న భోజనానికి వంట సామాగ్రి అందజేత

- వస్తువుల్ని అందజేసిన నక్క శ్రీనివాస్ యాదవ్.
- వస్తువుల్ని సమకూర్చడం అభినందనీయం
- ఎంఈఓ పాండురంగారెడ్డి



యాచారం, ఏప్రిల్ 07 (ప్రజాజ్యోతి):

మొండిగౌరెల్లి యూపిఎస్ పాఠశాలలో హయత్ నగర్ కు చెందిన ఎడ్యుకేషన్,  స్పోర్ట్స్ ఫౌండర్ సేవ రత్న నక్క శ్రీనివాస్ యాదవ్ విద్యార్థుల సౌకర్యార్థం మధ్యాహ్న భోజనానికి వంట సామాగ్రి, క్రీడా వస్తువులు, తరగతి గదుల్లో ట్యూబ్ లైట్లు, ఫ్యాన్లు, కుర్చీలు అందజేశారు. ఎం ఈ ఓ పాండు రంగారెడ్డి మాట్లాడారు. హెచ్ఎమ్ చాంద్ సుల్తానా వచ్చాకా పాఠశాల పూర్తిగా మారిపోవడంతో పాటు విద్యార్థులు క్రమ శిక్షణలోనూ, విద్యాభ్యాసంలోను మెరుగుపడుతున్నారని టీచర్ల బృందాన్ని ప్రశంసించారు. ప్రతి ఒక్కరు ఇలాగే పని చేస్తే ప్రయివేట్ పాఠశాలలు మూత పడుతాయన్నారు. అనంతరం నక్క శ్రీనివాస్ మాట్లాడారు. హెచ్ఎం ఆలోచన మేరకే పాఠశాలకు వస్తువుల్ని సమకూర్చమని పేర్కొన్నారు. ప్రభుత్వ బడుల అభివృద్ధికి తన వంతుగా సహకారం అందిస్తామన్నారు. పాఠశాల టీచర్లు వారిని సన్మానించారు.  కార్యక్రమం లో స్కూల్ చైర్మన్ గుర్రం అమృతమ్మ బీజేపీ రాష్ట్ర అధ్యక్షులు మర్రిపల్లి అంజయ్య యాదవ్, బీజేపీ మండల అధ్యక్షులు తాండ్ర రవీందర్, గ్రామ సెక్రటరీ సత్యనారాయణ, గ్రామ మాజీ ఉప సర్పంచ్ మేకల యాదగిరి రెడ్డి  టీచర్లు తదితరులు పాల్గొన్నారు.

# వికారాబాద్ జిల్లా చైర్ పర్సన్ ను కలిసిన జ్యోతి భీమ్ భరత్

చేవెళ్ల ఏప్రిల్ 07(ప్రజా జ్యోతి):

వికారాబాద్ జిల్లా చైర్ పర్సన్ పట్నం సునీత మహేందర్ రెడ్డిని సోమవారం రంగారెడ్డి జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు జ్యోతి భీమ్ భరత్ వారి నివాసంలో మర్యాదపూర్వకంగా కలిశారు. అనంతరం పట్నం సునీత మహేందర్ రెడ్డిని శాలువతో సన్మానించారు. రంగారెడ్డి జిల్లాలో  మహిళా కాంగ్రెస్ బలోపేతానికి కృషి చేయాలని పట్నం సునీత మహేందర్ రెడ్డి సూచించారు. అనంతరం జ్యోతి భీమ్ భరత్ ను జిల్లా చైర్ పర్సన్ శాలువాతో సన్మానించారు.



# సన్న బియ్యం పంపిణీ పథకాన్ని ప్రారంభించిన.


- శాసనసభ్యులు  డాక్టర్ పట్లోళ్ల సంజీవరెడ్డి గారు



కల్హే ర్. 7.ఏప్రిల్. ప్రజా జ్యోతి

సంగారెడ్డి జిల్లాలోనినారాయణఖేడ్ నియోజకవర్గంకల్హేర్ మండలం కేంద్రంలో చౌక ధరల దుకాణంలో తెలంగాణ ప్రభుత్వం ఎన్నికల ఇచ్చిన హామీలో భాగంగా ప్రతి ఒక్క పేదవానికి ఒక్కికరికి 6 కిలోల చొప్పున సన్న బియ్యం అందిస్తామని ఇచ్చిన ప్రభుత్వ మాట ప్రకారం సన్న బియ్యాన్ని పౌరసరఫరాల శాఖ ద్వారా సన్న బియ్యం పంపిణీ పథకాన్ని ప్రారంభించిన నారాయణఖేడ్ శాసనసభ్యులు డాక్టర్ పట్లోళ్ల సంజీవరెడ్డి. సన్న బియ్యం పథకన్నీ ప్రారంభిచారు ఈ కార్యక్రమంలో మండల సీనియర్ నాయకులు.మాసాన్ పల్లి. భాస్కర్ సెట్. మల్దొడ్డి తుకారాం. ముద్యల వీరిశెట్టి. కల్హే ర్ మండల పార్టీ అధ్యక్షులు బూరుగుల పోచయ్య .కల్హేర్. మాజీ కాంగ్రెస్ యువ నాయకుడు శ్రీరామ్ పెద్ద సంగయ్య.. మరియు సీనియర్ కాంగ్రెస్ నాయకులు తడుగూరి  సంగప్ప. లబ్ధిదారులు గ్రామస్తులు . కాంగ్రెస్ కార్యకర్తలు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

# బెల్లి కృష్ణన్నకు ప్రజాపార్టీ అధ్యక్షులు దాసరి అజయ్ కుమార్ యాదవ్ సన్మానం



హైదరాబాద్, ఏప్రిల్ 07 (ప్రజా జ్యోతి) :

తెలంగాణ మలిదశ ఉద్యమ నాయకులు బెల్లి కృష్ణన్నని ప్రజాపార్టీ అధ్యక్షులు దాసరి అజయ్ కుమార్ యాదవ్ కలిశారు. ఈ సందర్భంగా తెలంగాణ ఉద్యమ సమయంలో తెలంగాణ రాష్ట్ర సాధన కోసం పోరాటం చేసిన ఉద్యమకారులను గత ప్రభుత్వాలు గుర్తించ లేదన్నారు. ఈ ప్రభుత్వం ఉద్యమకారులను గుర్తించి అక్కున చేర్చుకోవాలని అన్నారు. తెలంగాణ గానకోకిల బెల్లి లలిత విగ్రహాన్ని ట్యాంక్ బండ్ పై నిర్మించాలన్నారు. తెలంగాణ ఉద్యమ అమరవీరుల చరిత్రను పాఠ్య పుస్తకాలలో చేర్చాలి అని ఈ సందర్భంగా ప్రభుత్వానికి సూచించారు. అనారోగ్యంతో బాధ పడుతున్న తెలంగాణ మలిదశ ఉద్యమ నేత బెల్లి కృష్ణన్నను ఈ రాష్ట్ర ప్రభుత్వం ఆదుకుని ఆ కుటుంబాన్ని అక్కున చేర్చుకోవాలని అన్నారు. బెల్లి కృష్ణన్నని పరామర్శించిన వారిలో కడారి కాశీం యాదవ్, మల్లేష్, యాదవ్, కుటుంబ సభ్యులు ఉన్నారు.

# ఆరోగ్య పరిరక్షణకు సీఎంఆర్ఎఫ్ కొండంత భరోసా

**– ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కు అందజేత**



**యాచారం, ఏప్రిల్ 07 (ప్రజాజ్యోతి):**
యాచారం గ్రామానికి చెందిన జోగు చంద్రయ్య అనారోగ్యంతో ఉంటూ వైద్య ఖర్చుల నిమిత్తమై సీఎంఆర్ఎఫ్‌కు దరఖాస్తు చేసుకున్నారు. మాజీ ఎమ్మెల్సీ అలుగుబెల్లి నర్సిరెడ్డి సహకారంతో ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా రూ. 15 వేల చెక్కు మంజూరు అయ్యింది. మంజూరైన చెక్కును సోమవారం సిపిఎం పార్టీ మండల కార్యవర్గ సభ్యులు పెండ్యాల బ్రహ్మయ్య, అలంపల్లి జంగయ్య, గ్రామ కార్యదర్శి యాదగిరి లబ్ధిదారుని కుటుంబీకులకు అందజేశారు. పేద ప్రజల ఆరోగ్య పరిరక్షణలో సీఎంఆర్ఎఫ్ కొండంత భరోసానిస్తుందని సీఎంఆర్ఎఫ్‌ను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.

# పేదలకు సన్న బియ్యం పంపిణీ హర్షనీయం

**లబ్ధిదారులకు సన్న బియ్యం పంపిణీ చేసిన రాష్ట్ర పోలీస్ హౌసింగ్ కార్పొరేషన్ చైర్మన్ ఆర్ గుర్నాథ్ రెడ్డి :**



**కోడంగల్ ఏప్రిల్ 07 ప్రజా జ్యోతి న్యూస్ :**
ప్రభుత్వం రేషన్ దుకాణాల ద్వారా పేద ప్రజలకు సన్నబియ్యం పంపిణీ చేయడం హర్షనీయమని తెలంగాణ రాష్ట్ర పోలీస్ హౌసింగ్ కార్పొరేషన్ చైర్మన్ ఆర్ గుర్నాథ్ రెడ్డి అన్నారు. సోమవారం కోడంగల్ మండలంలోని కస్తూరి పల్లి , ఇందనూర్, రావులపల్లి తదితర గ్రామాలలోని రేషన్ షాపులను మండల తాసిల్దార్ బి విజయ కుమార్, తాజా మాజీ మున్సిపల్ చైర్మన్ ఆర్ జగదీశ్వర్ రెడ్డిలతో కలిసి సందర్ సందర్శించారు . ఆయా గ్రామాలలోని రేషన్ డీలర్లు పూలమాల శాలువాతో ఘనంగా సత్కరించారు. అనంతరం ఆయా గ్రామాల పరిధిలో గల లబ్ధిదారులకు సన్న బియ్యం పంపిణీ చేశారు. కార్యక్రమంలో రాళ్లపల్లి సర్పంచ్ రమేష్ రెడ్డి, మాజీ సర్పంచ్ బాల్రెడ్డి , మురారి వశిష్ట మరియు మండలంలోని రేషన్ షాప్ ల డీలర్లు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులకు మెరుగైన వసతుల్ని కల్పించాలి

**– ఎస్ఎఫ్ఐ జిల్లా సహాయ కార్యదర్శి శ్రీకాంత్**
**– మండల అధ్యక్షులు విప్లవ్ కుమార్**
**– ఎస్ఎఫ్ఐ స్కూల్ నూతన కమిటీ ఎన్నిక**




**యాచారం, ఏప్రిల్ 07 (ప్రజాజ్యోతి):**
ప్రభుత్వ బడుల్లో విద్యార్థులకు మెరుగైన వరుసతులు కల్పించాలని ఎస్ఎఫ్ఐ జిల్లా సహాయ కార్యదర్శి శ్రీకాంత్, మండల అధ్యక్షులు విప్లవ్ కుమార్ అన్నారు. సోమవారం కురుమిద్ద జడ్పీ హైస్కూల్ ను ఎస్ఎఫ్ఐ నాయకులు సందర్శించి విద్యార్థుల సమస్యలు అడిగి తెలుసుకున్నారు. పాఠశాలలో విద్యార్థుల కోసం వండుతున్న భోజనాన్ని పరిశీలించారు. శ్రీకాంత్ విప్లవ్ మాట్లాడారు. నిర్దేశించిన మెనూ ప్రకారం విద్యార్థులకు నాణ్యమైన పౌష్టికాహారం అందించాలని పేర్కొన్నారు. అనంతరం పాఠశాల సమస్యల పరిష్కారం కోసం 16 మందితో కూడిన ఎస్ఎఫ్ఐ నూతన స్కూల్ కమిటీని ఎన్నుకున్నారు. విద్యార్థుల సమస్యల పరిష్కారంలో ఎస్ఎఫ్ఐ ఎప్పుడు ముందుంటుందని అన్నారు. సమస్యలను పాఠశాల, ఎస్ఎఫ్ఐ దృష్టికి తేవాలని సూచించారు. కార్యక్రమంలో పలువురు ఎస్ఎఫ్ఐ నాయకులు విద్యార్థులు పాల్గొన్నారు.

# అభివృద్ధి పనులకు శంకుస్థాపన మంత్రి శ్రీధర్ బాబు





**– టి పి సి సి చైర్మన్ మధుయాష్కి గౌడ్**

**ఎల్బీనగర్ ప్రజా జ్యోతి ప్రతినిధి**
ఎల్బీనగర్ నియోజకవర్గంలో రూ.110 కోట్ల వ్యయంతో చేపట్టనున్న అభివృద్ధి పనుల శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలకు జిల్లా ఇన్చార్జి మంత్రివర్యులు దుద్దిల్ల శ్రీధర్ బాబు హాజరైన నేపథ్యంలో కలిసి టీపీసీసీ ప్రచార కమిటీ చైర్మన్, మాజీ ఎంపీ మధుయాష్కీ గౌడ్ హాజరయ్యారు వారు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో పేదవారికి అండగా ఉండేది ఏదైనా ఉన్నదంటే అది కాంగ్రెస్ పార్టీ మాత్రమే ఇచ్చిన హామీలు అమలు చేస్తూ ప్రజల మన్నలను పొందుతున్న పార్టీ కాంగ్రెస్ పార్టీ అని మంత్రి అన్నారు. అనంతరం హస్తినాపురం భీమా నగర్ చౌరస్తాలో ఏర్పాటు చేసిన సభలో పాల్గొని ప్రసంగించడం జరిగింది. శాసనమండలి విప్, ఎమ్మెల్సీ పట్నం మహేందర్ రెడ్డి, ఎమ్మెల్సీ బొగ్గారపు దయానంద్ రోడ్డు డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ మల్రెడ్డి రాంరెడ్డి డిసిసి అధ్యక్షులు, అర్బన్ డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ చల్లా నర్సింహారెడ్డి కార్పొరేటర్లు ధర్పల్లి రాజశేఖర్ రెడ్డి రాగుల వెంకటేశ్వర్ రెడ్డి బానోతు సుజాత నాయక్ నియోజకవర్గ కాంగ్రెస్ నేతలు, మహిళా కాంగ్రెస్, సేవాదళ్ యూత్ కాంగ్రెస్,ఎన్ఎస్‌యుఐ, ఎస్సీ ఎస్టీ బీసీ మైనారిటీ విభాగాల ప్రతినిధులు, కాలనీ సంక్షేమ సంఘాల ప్రతినిధులు తదితరులు హాజరయ్యారు.

# దర్గాను సందర్శించిన మాజీ మున్సిపల్ చైర్మన్ ఆర్ జగదీశ్వర్ రెడ్డి

**కొడంగల్ ఏప్రిల్ 07 ప్రజా జ్యోతి న్యూస్ :**
కొడంగల్ మండలంలోని చిట్లపల్లి గ్రామంలో అబ్దుల్ షా సాహెబ్ దర్గా ఉర్సు ఉత్సవాలు మూడు రోజులపాటు జరగనున్న నేపథ్యంలో మూడవ రోజు సోమవారం సందర్శించి ఉర్సు ఉత్సవంలో మున్సిపల్ కోఆప్షన్ సభ్యుడు మునీర్, మిఠాయి రాజేందర్ , అచ్చు గట్ల శ్రీకాంత్ తదితరులతో కలిసి ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. అనంతరం వారు మాట్లాడుతూ భారతదేశం భిన్నత్వంలో ఏకత్వమని భారతదేశంలోని ప్రజలందరూ తమ తమ మతాలలోని పండుగలను దేశంలోని ప్రజలందరూ జరుపుకొని మతసామరస్యాన్ని చాటుతుండడం గమనార్హమని తెలిపారు.



కార్యక్రమంలో పలువురు నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు .

# పలు భౌతికకాయలకు నివాళులర్పించిన బాస్ హనుమంత నాయుడు

**గద్వాల (ప్రజా జ్యోతి) ఏప్రిల్ 07:**
జోగులాంబ గద్వాల జిల్లా గద్వాల నియోజకవర్గంలో గట్టు మండలం బల్గేరా గ్రామంలో చెడుకు భీమయ్య,గద్వాల కేంద్రంలో రామ్ నగర్ కు చెందిన మణెమ్మ, పూడూరు గ్రామంలో బోయ కృష్ణ,వీరంతా చనిపోయిన విషయం తెలుసుకున్న గద్వాల జిల్లా బిఆర్ఎస్ పార్టీ నాయకుడు బాస్ హనుమంతు నాయుడు వెంటనే వారి యొక్క గ్రామాలకు వెళ్లి భౌతికాయాలకు పూలమాలవేసి నివాళులర్పించడం జరిగింది. అనంతరం కుటుంబ సభ్యులను పరామర్శించడం జరిగింది. బాసు హనుమంతు నాయుడు వెంట బిఆర్ఎస్ పార్టీ నాయకులు ఇతరులు తదితరులు ఉన్నారు.

